నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

శనివారం 05 ఆగస్టు 2023 | 1



65 వైన్స్ షాప్స్‌కు

గెజిట్ నోటిఫికేషన్ విడుదల : ఎక్సైజ్ సూపరింటెండెంట్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ అర్బన్, కాజీపేట, ఖిలావరంగల్, హన్మకొండ ఎక్సైజ్ స్టేషన్‌ల పరిధిలో 65 వైన్స్ షాపులకు గెజిట్ నోటిఫికేషన్‌ను వరంగల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ విడుదల చేశారు. శుక్రవారం హన్మకొండ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ పాలసీ 2023-25కు నూతన పాలసీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారుడికి రూ.2 లక్షలు డిపాజిట్ చేయాల్సి వుంటుందన్నారు. ఎస్సీలకు 10, ఎస్టీలకు 1, బీసీ గౌడలకు 15 షాపులు కేటాయించినట్లు చెప్పారు. బీసీ గౌడలకు సంబంధించి కుల ధృవీకరణ పత్రాన్ని విధిగా జతచేయాలన్నారు. జనరల్ కేటగిరీలో 39 షాపులను కేటాయించామన్నారు. దరఖాస్తులు ఈనెల 4వ తేదీ నుండి 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈనెల 18వ తేదీన సాయంత్రం 6.00 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువుందన్నారు. ఈనెల 21న హన్మకొండ అంబేద్కర్ భవన్ వేదికగా షాపులకు సంబంధించి లక్కీ డ్రాలో షాపులను కేటాయించడం జరుగుతుందన్నారు.



వరంగల్ ఎంజీఎం, ఆటోనగర్‌లో సీపీ పర్యటన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ నగరంలో ఎంజిఎం ఆస్పత్రి, ఆటోనగర్‌ను వరంగల్ పోలిస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ సందర్శించారు. శుక్రవారం సాయంత్రం ఎంజిఎం ఆసుపత్రిలో ద్విచక్ర వాహనాల పార్కింగ్‌ను పరిశీలించారు. అనంతరం ఆటోనగర్‌ను చేరుకున్నారు. గతంలో ఎంజీఎంలో అధికంగా ద్విచక్ర వాహనాలు చోరీ జరిగిన విషయం విధితమే. ఈ క్రమంలో త్రినగరాల్లో ద్విచక్ర వాహనాల చోరీ కట్టడిలో భాగంగా పోలీసు కమిషనర్ ఎంజిఎం ఆసుపత్రి వాహనాల పార్కింగ్‌ను స్వయంగా పరిశీలించారు. ఆస్పత్రి పరిసరాలలో సిసి కెమెరాల పనితీరుతోపాటు సెక్యూరిటీ విభాగం పనితీరును ఎంజీఎం ఆర్ఎంఓను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలిసు కమిషనర్ ఆటోనగర్‌కు చేరుకొని తుక్కు వాహనాల కొనుగోలు వ్యాపారస్తులతో మాట్లాడారు. పాత వాహనాలను కొనుగోలు చేసే ముందు తీసుకుంటున్న జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసీపీ బోనాల కిషన్, ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు, మట్టెవాడ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





ముంపు బాధితులకు పురావాసం కల్పిస్తాం

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-మంగపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలకు మండల కేంద్రంలోని గౌరారంవాగు పొంగిపొర్లడంతో ముంపుకు గురైన వడ్డెర కాలనీ, ముస్లింవాడ, పొద్మూరు బాదితులకు ఇల్ల స్థలాలు ఇచ్చి పునరావాసం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి భాదితులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం గౌరారంవాగు కొత్త బ్రిడ్జి ప్రాంతంలో పర్యటించి ముంపు బాదితులైన మిర్చీ నారుమల్ల రైతులు, ఇల్లు మునిగిన బాదిత కుటుంబాల వివరాలను డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వరరావు, ఆర్ఐ కుమారస్వామిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలో పరిసరాలను పరిశీలించి వైద్యుడు నరేష్ తో మాట్లడారు. వర్షాకాలం సీజన్ ముగిసే వరకు ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా మెయింటెన్ చేయాలని వైద్యుడు నరేష్ ను ఆదేశించారు. అదే విధంగా ఆస్పత్రి పరిధి గ్రామాల్లో జ్వరాల నియంత్రణకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండి ఇంటింటి సర్వే చేపట్టి జ్వర పీడితుల నివేదిక తయారు చేసి వైద్యాధికారులకు అందజసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్టాకు రిజిష్టర్ పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రిలో డెంగ్యూ టెస్టు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్, డిప్యూటి తహసీల్దార్ మల్లేశ్వరరావు, ఆర్ఐ కుమారస్వామి, ఎంపీఓ పి.శ్రీనివాస్, వైద్యుడు నరేష్ రెవిన్యూ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భూపాలపల్లి ఎస్సైగా శ్రావణ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి పోలీసు స్టేషన్ అడ్మిన్ ఎస్ఐగా సిహెచ్ శ్రవణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వర్తించిన బండి రామకష్ణ ములుగు జిల్లాకు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలను స్వీకరించిన శ్రావణ్ కుమార్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పుల్లా కరుణాకర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలని,అంకిత భావంతో విధులు నిర్వర్తించాలన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్, పలిమెల మండలంలో పోలింగ్ కేంద్రాలను శుక్రవారం మంథని ఆర్డిఓ హనుమాన్‌నాయక్ పరిశీలించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ పోలింగ్ కేంద్రాలను సందర్శించినట్టు ఆయన తెలి పారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందికి ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట డి డిపిఓ రవీందర్, పలిమెల తాసిల్దార్ స్రవంతి, మహదేవపూర్ డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, ఆర్ఐ ఎండీ అంకుస్, సీనియర్ అసిస్టెంట్ రఘు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు

వెట్టిచాకిరి చేసినోల్లం... అరెస్టులకు భయపడం

ఎమర్జెన్సీ సర్వీసులు బంద్ పెడతాం...
మంత్రులు, ఎమ్మెల్యేలను తిరగనివ్వం
ముక్తకంఠంతో నినదించిన జీపీ కార్మికులు

నవతెలంగాణ- స్టేషన్‌ఘన్‌పూర్



తెల్లవారక ముందే ప్రజా ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి, అరకొర వేతనాలు లెక్కచేయకుండా ముక్కు మూసుకొని, కాలాన్ని ఎదుర్కొని వెట్టిని లెక్కచేయకుండా కష్టపడినోల్లం... మంత్రి దయాకర్‌రావు తీరుతో అరెస్టులు చేసింత మాత్రానా భయపడేది లేదని, ప్రభుత్వం దిగొచ్చి తమ కష్టానికి తగిన న్యాయం చేయాలని, లేదంటే ప్రజలను కూడగట్టుకుని ఎమర్జెన్సీ సర్వీసులను బంద్ చేయడమే కాకుండా, ఎమ్మెల్యేలను, మంత్రులను ఊర్లల్లో తిరుగనివ్వబోమని పంచాయితీ కార్మికులు ముక్తకంఠంతో నినదించారు. పంచాయితీ కార్మికుల జేఏసీ పిలుపులో భాగంగా గురువారం స్థానిక జిల్లా మంత్రి, గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ఇంటి ముట్టడిలో పాలకుర్తి వెళ్ళే క్రమంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. నియోజక వర్గ పరిధిలో సముద్రాల స్టేజీ వద్ద పికెటింగ్ ఏర్పాటు చేసి, భూపాలపల్లి జిల్లా కార్మికులు వెళ్తున్న వాహనాన్ని అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొడేపాక యాకయ్య మాట్లాడుతూ కేసీఆర్ పాలన రాచరికపు పాలనయాది చేస్తోందని అన్నారు. పంచాయతీ కార్మికులు డిమాండ్లను పరిష్కరించాలని సమ్మెకు ముందస్తుగానే 40 రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత మంత్రికి సమ్మె చేపడుతున్నామని చెప్పి 30 రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. గ్రామాల అభివద్ధిలో ఉత్తమ పంచాయతీల ఏర్పాటులో జాతీయ స్థాయిలో అవార్డులు పొందుతున్నారని, తెలంగాణ రాష్ట్రం ఉత్తమంగా నడుస్తున్నదంటే అందుకు నిదర్శనం గ్రామపంచాయతీ కార్మికులేనని, పలుమార్లు చెప్పుకున్నది వాస్తవం కాదా అని అన్నారు. ఇలాంటి ఉత్తమ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులు, పచ్చదనం, పరిశుభ్రత లేకుండా, గ్రామపంచాయతీ కార్మికుల సేవలు లేనిదే ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు వచ్చాయాని దుయ్యబట్టారు. కార్మికులవి నెరవేర్చలేని కోరికలు కావని జీవో నెంబర్ 60 ప్రకారం రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తూ జీవో నెంబర్ 51 సవరించాలని, వెట్టి చాకిరి చేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కోరితే ప్రభుత్వం సుముఖతకు చూపకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు బాధ్యతగా జోక్యం చేసుకుని కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు కందాలోజు రాజు, ప్రధాన కార్యదర్శి రావుల జగన్నాథం, బండ బాల నర్సు, ఇస్లావత్ రాజశేఖర్, గుర్రం లాజర్, కుమార్, వెంకన్న నాగరాజు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరు : వ్యాకాసా

దేవరుప్పుల గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెను పాలకుర్తి మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల హక్కుల సాధన కోసం సమ్మె చేయకూడదని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సీఐటీయూ, పలు కార్మిక సంఘాల నిర్ణయం మేరకు చలో పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు ఎక్కడికక్కడ ఆపి అరెస్టులు చేశారు. పోరాటాలను అరెస్టులతో ఆపలేరాని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసుల అదుపులో ఉన్న కార్మికులతో ఆయన మాట్లాడారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కార్మికులను జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఉంచారని తెలిపారు. కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం నిల్వలేదని ఎద్దేవా చేశారు.





అరెస్ట్ అప్రజాస్వామికం : సీఐటీయూ

వెంకటాపురం : గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తుంటే కార్మికులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ఎద్దేవా చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఉద్యోగుల రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యక్రమం చేపట్టారు. పాలకుర్తి బయలు దేరిన కార్మికులను పోలీసులు అరెస్ట్ చేయడం బాధాకరం అన్నారు. ములుగు జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేంద్ర , మండల కార్యదర్శి కట్ల నర్సింహ చారి, వై రంజిత్ కుమార్, జే శ్రీనివాస్, కే కిరణ్ కుమార్, సిహెచ్ బుచ్చిబాబు, ఎల్ సుందర్రావు, ఏ మోహన్ రావు, ఎస్ అంజిబాబు, ఆర్ సంతోష్, టి శ్రీనివాస్, వై ప్రవీణ్, ఎం సుభద్ర, టి సావిత్రిని అరెస్ట్ చేశారు.

ఫిర్యాదుదారులపై రియల్టర్‌ల దాడి !

అధికార పార్టీ ముసుగులో ఆగడాలు..
పోలీసులను ఆశ్రయించిన బాధితులు

నవతెలంగాణ -నర్సంపేట





నిబంధనలకు విరుద్ధమైన వెంచర్ కు అనుమతి ఇవ్వొద్దని అధికారులకు ఫిర్యాదు చేసిన వ్యక్తి ఇంటిపై రియాల్టర్ లు దాడికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది.బాధిత షేర్ల వీరాస్వామి కథనం ప్రకారం.. షేర్ల యుగంధర్ అనే యువకుడు శుక్రవారం ఉదయం నెక్కొండ రోడ్డు లో వాకింగ్ వెళుతుండగా కొందరు రియాల్టర్ లు వెంబడించి తమ వెంచర్ పై ఫిర్యాదు చేస్తావా అంటూ రాళ్ళు,ఇటుకలతో దాడికి ప్రయత్నించారు. అక్కడ నుంచి యుగంధర్ భయంతో సమీపంలోని తన ఇంటికి పరుగెత్తి కుటుంబ సభ్యులకు చెప్పాడు.ఆ కొద్దిసేపట్లోనే రియాల్టర్ లు బత్తిని శ్రీనివాస్ నేతత్వంలో పది మంది చేరుకొని కుటుంబ సభ్యులను బెదిరించారు. యుగంధర్, అతని తండ్రి వీరాస్వామిపై దాడికి పాల్పడ్డాడు.తమ వెంచర్ పై ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని లేకపోతే చంపేస్తామంటూ భయాభ్రాంతులకు గురిచేశారు. ఈ సంఘటనను బాధిత కుటుంబ సభ్యులు 100 డయల్ చేశారు.పోలీసులు చేరుకొని రియాల్టర్ లను అక్కడి నుంచి వెళ్లగొట్టారు.బాధితులు పోలీసు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని నెక్కొండ రోడ్డులో 33 అడుగుల రోడ్డు ను వెంచర్ అనుమతి కోసం 60 అడుగుల చిత్రీకరించి డీటీపీసీ కి, మున్సిపల్ అధికారులకు రియాల్టర్ లు దరఖాస్తు చేశారు. దీనిని అభ్యంతరం చెబుతూ ఇంతకు ముందు ఉన్న వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన కొంతమంది అధికారులకు ఫిర్యాదు చేశారు. కొత్తగా చేసే వెంచర్ చేసే రియాల్టర్ లు తాము కొనుగోలు చేసిన వెంచర్ రోడ్డుకు ఉండబడిన 33 అడుగుల రోడ్డును 60 అడుగుల రోడ్డుగా చిత్రీకరించి తప్పుడు పద్ధతిలో అనుమతి కోరుతున్నారని, దీని వల్ల తమకు అన్యాయం జరిగిందని అధికారులకు ఏకరువు పెట్టారు. దీని ఆధారంగా అనుమతి ఇచ్చినట్లయితే భవిష్యత్తులో మాస్టర్ ప్లాన్ ప్రకారం తమ ప్లాట్ల నుంచి 60 అడుగుల రోడ్డు తీసే అవకాశం ఉందని, ఒక్కో ప్లాట్ నుంచి 15అడుగులు తగ్గుతుంది తెలిపారు. 12 క్రితం ఇదే రియాల్టర్ లు తమకు 33 అడుగుల రోడ్డును చూపించి ప్లాట్ లను విక్రంచారని చెప్పారు. తాము ఇండ్లు నిర్మించుకోవడానికి అనుమతికై దరఖాస్తు చేసినట్లయితే మున్సిపల్ అధికారులు 60 అడుగులు సెట్ బ్యాక్ అయితేనే అనుమతి ఇస్తామని అధికారులు నిబంధనలు జారీ చేస్తారని అన్నారు. ఈ వెంచర్ కు అనుమతి ఇవ్వొద్దని వారు కోరారు.కాగా ఈ ఫిర్యాదు మేరకు అధికారులు ఈ వెంచర్ కు అనుమతి ఇవ్వడం కుదరదని చెప్పారు. దీనిపై కక్షపెట్టకొని రియాల్టర్ లు తామ దాడికి పాల్పడ్డారని వీరి ద్వారా ప్రాణ ముప్పు ఉందని బాధితులు వాపోతున్నారు.

మంత్రి ఎర్రబెల్లి రాజీనామా చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



30 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు సమ్మె చేస్తుంటే పట్టించుకోకుండా కనీసం వారితో మాట్లాడకుండా వినతిపత్రం తీసుకోకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా, నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. నిరసన తెలుపుతున్న జీపీ సిబ్బందిపై ఉక్కు పాదం మోపి ఇబ్బందుల గురి చేయడం సరైనది కాదన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, తదితర డిమాండ్ల కోసం సమ్మె కొనసాగుతోందన్నారు. ఈ క్రమంలో చలో పాలకుర్తికి పిలుపునివ్వగా జీపీ కార్మికులు, సీఐటీయూ సీపీఐ(ఎం) సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం అప్రజాస్వామ్యమని అన్నారు. ఈ సందర్భంగా పోలీసులు నాయకుల ఫోన్లు తీసుకొని దగ్గర పెట్టుకోవడం, మంచినీరు, భోజన సౌకర్యం కల్పించకపోవడం వల్ల కార్మికులు ఇబ్బంది పడ్డారన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన జీపీ కార్మికులు, నాయకులను వెంటనే విడుదల చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం పెద్ద ఎత్తున ఎగిసిపడుతుందని హెచ్చరించారు.

ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం ప్రగతిభవన్ లో సమావేశ మందిరంలో సెక్టోరల్, జోనల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ భూపాల పల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న 317 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల విధులు పర్యవేక్షణకు 38 రూట్లలో 21 సెక్టార్ అధికారులను నియమించామని, వీరికి అదనంగా మరో 2 సెక్టార్ అధికారులను రిజర్వ్ కింద ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని, వీటిలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ నిర్వహణకు ముందు సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పన పరిశీలించాలని, నూతన పోలింగ్ కేంద్రాలపై విస్తత ప్రచారం కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు రెండు వందల మీటర్ల పరిధిలో పార్టీ ఆఫీసులో పరిశీలించాలని, అనుమతి లేని ప్రచార వాహనాలు, ప్రభుత్వ భవనాలు ఉద్యోగుల వాహనాల వినియోగం, ఎంసిసి నిబంధన ఉల్లంఘన పై నిఘా ఉంచాలని, ఫారం 12డీ పంపి నేను సూపర్ చేయాలని, వ్యక్తిగతంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించకుండా రూట్ మ్యాప్ ఫైనల్ చేయవద్దని అన్నారు. రిపోర్ట్ చేయడం మర్చిపోవద్దని కలెక్టర్ తెలిపారు.

పోలింగ్‌కు ముందు నిర్వహించే ఓటరు సవరణ షెడ్యూల్ పై ప్రస్తుత ప్రచారం నిర్వహించాలని అన్నారు. అధికారి వద్ద ఉన్న ఓటర్ జాబి తాలో పేర్లు చూసుకునే విధంగా ఓటర్లకు సమాచారం అం దించాలని, ఈవీఎం వినియోగంపై విస్తత ప్రచారం కల్పిం చాలని అన్నారు. పోలింగ్‌కు ఐదు రోజుల ముందు ఓటరు స్లిప్పుల పంపిణీ జరిగేలా బూత్ స్థాయి అధికారులను పర్య వేక్షించాలని అన్నారు. పోలింగ్ నాడు రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, ఎక్స్ట్రా పవర్ బ్యాక్‌లు సేకరించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన భద్రత ఉండేలా చూసుకోవాలని అన్నారు. పోలింగ్ బూత్ వద్ద ఓటరు సహాయ కేంద్రాల ఏర్పాటు పరిశీలించాలని కంట్రోల్ రూమ్ పంపాలని తెలిపారు. సెక్టార్ అధికారులు ప్రైవేట్ కలలో ఉండవద్దని ప్రైవేట్ వాహనాలు వినియోగించవద్దని, అదనపు ఈవీఎం యంత్రాలను స్టిక్కర్లు లేకుండా పెట్టుకోవద్దని అన్నారు. మీడియాతో అభ్యర్థులతో రాజకీయ పార్టీలతో సంప్రదించవద్దని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు ప్రకారం ఎన్నికలను పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, సెక్టోరియల్, జోనల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేయాలి

ఎండీ ఈఆర్ఓ, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాష

నవతెలంగాణ-వరంగల్



ఎన్నికల నిర్వహణ ప్రణాళిక (ఎలక్షన్ మేనేజ్ మెంట్ ప్లాన్)సిద్ధం చేయాలని ఈఆర్ఓ, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈఆర్ఓ అధికారులకు ఆయన మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని మండ లాల వారీగా మొత్తం ఓటర్ల సంఖ్యతోపాటు వేరువేరుగా స్త్రీ, పురుషుల ఓటర్ల జాబితాను సిద్ధం చేసిపెట్టుకోవాలని, నియోజకవర్గ పరిధిలో 44 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో పోలీసు అధికారులతో సంప్ర దించి నిర్ధారణ జరిపి జాబితా సిద్దం చేసి పెట్టు కోవాలని అనాఇరు. ఎన్నికల సెక్టోరల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు శిక్షణ ఇవ్వాలని, ఎన్ని కల కమిషన్ ఆదేశాల ప్రకారం 1350 ఓట్ల కంటే ఎక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి, అదనపు పోలింగ్ కేంద్రాలను గుర్తించి మౌలిక సదుపాయాలు కల్పించి సిద్ధం చేసుకోవాలని ఏఆర్ఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో సెక్రటరీ విజయ లక్ష్మి తహశీల్దార్ నాగేశ్వర రావు,ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ రవి తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాం

రోడ్ల మరమ్మతులకు రూ.100 కోట్లు కేటాయించాలి : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



మోరంచ వరద బాధితులకు అండగా నిలిచామని, సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టి ప్రజలను పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించామని,జిఎంఆర్ఎం ట్రస్టు ద్వారా కూడా చేయూతనిచ్చామని, వరద కారణంగా రోడ్లు తెగిపోయాయని కావున మరమ్మతులకు 100 కోట్లు కేటాయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ అసెంబ్లీ సమావేశంలో అకాల వర్షాలతో జరిగిన నష్టంపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసి ఆయన మాట్లాడారు. వర్షా ప్రభావం ఉందని ముందు రోజు రాత్రే జిల్లా కలెక్టర్, అధికారులతో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండలాని సూచించామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కి వరద ఉధృతి ఉంటుందనే నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలిచ్చామన్నారు. ములుగు జిల్లా వెంకటపూర్ మండలం అత్యధికంగా 65సేం.మీ వర్షపాతం నమోదైందని, బూర్గుపేట చెరువు, ఘణపురం మండలం ధర్మరావు పేట చెరువు రెండు కూడా మత్తడి తెగి నేరుగా మోరాంచ వాగు పరివాహక ప్రాంతం మోరంచపల్లి గ్రామంపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. దీంతో జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి సంఘట స్థలానికి వెళ్లే ప్రయత్నం చేశామన్నారు. వెంటనే ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి సహాయకరాలు అందించారని వివరించారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధి చుట్టూ మోరంచవాగు, మానేరు, చాలివాగు ఉన్నాయని తెల్పిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధిక వర్షపాతం నమోదు అవడంతో నియోజకవర్గంలో చాలా ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. వరద ప్రవాహంలో చిక్కుకున్న వారిని పోలీస్ శాఖ, పార్టీ యువ నాయకుల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. మోరంచపల్లి గ్రామానికి చెందిన 5 గురు వాగులో గల్లంతు కావడంతో ఎన్‌డిఆర్ఎఫ్ సహాయంతో హెలికాప్టర్ లు తెప్పించి గాలింపు చర్యలు తీసుకున్నామన్నారు. 5గురు ఆచూకీ తెలియజేపోవడంతో, మోరాంచ వాగు పరివాహక ప్రాంతం నైన్ పాక గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం కోసం వచ్చి చిక్కుకున్న 6గురు కూలీలాలు సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్టు వివరించారు. నియోజకవర్గంలో దాదాపు 132 చెరువులు పూర్తి దెబ్బతిన్నాయని, కాకతీయుల నాటి ఎన్నో గొలుసు కట్టు చెరువులు మొత్తం కూడా మత్తడి పడి తెగిపోయాయన్నారు. చెరువుల వరద దాటికి నియోజకవర్గ పరిధి చాలా వరకు రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. విపత్తు జరిగినప్పటికీ కేవలం 24గంటల వ్యవధిలోనే కేవలం మూడు గ్రామాలకు తప్ప మొత్తం విద్యుత్తు సరఫరా అందించినట్టు చెప్పారు. మిషన్ భగీరథ శాఖకు కూడా వరద ప్రభావంతో పాక్షికంగా దెబ్బతిన్నప్పటికి యుద్ధ ప్రాతిపదికన మంచి నీటిని అందించామన్నారు. నీట మునిగిన గ్రామాలకు పక్క గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించి భోజనం,దుస్తువులు, మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి సహాయక కార్యక్రమాలు చేశామన్నారు. వరదల్లో కొట్టుకుపోయిన వారికి కోసం డ్రోన్ ల సహాయంతో వెతికామన్నారు. గండ్ర మోహన్ రెడ్డి మెమోరియా ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.4000 చొప్పున నగదును, ప్రతి ఇంటికి 25కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేసినట్టు చెప్పారు. తన సోదరులతో కలిసి నీట మునిగిన ప్రతి ఇంటికి ఉచితంగా వంట గ్యాస్‌ను అందిచడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తక్షణ సహాయం కింద ప్రతి ఇంటికి రూ.10000 ఆర్థిక సహాయం అందించామన్నారు. నియోజకవర్గంలో పురాతమైన దాదాపు 2000 ఎకరాల సాగుకు చేయుతనిచ్చే రేగొండ మండలం చిన్నకోడేపాక చెరువు, భూపాలపల్లి మండలం శ్యామ్ నగర్ దొమ్మనపల్లి చెరువులు పూర్తి మత్తడి పడి కొట్టుకుపోయిందన్నారు. ఇరిగేషన్ శాఖకు అకాల వర్షాలతో దెబ్బతిన్న చెరువుల పునరుద్ధరణకు రూ.100 కోట్లు కావాలని, రహదారులు మరమ్మత్తులకు శాశ్వత పరిష్కారానికి దాదాపు రూ.100 కోట్లు కావాలని ఎమ్మెల్యే కోరారు.

పరిహారం ఇవ్వాలి

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహదేవపూర్/మల్హర్‌రావు



తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడారు. రాష్ట్రంలో భారీ వర్షాలు వరద వల్ల దాదాపుగా 40 వేల కుటుంబాలకు, 15 లక్షల ఎకరాలకు పంట నష్టంకు జరిగిందని, పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. మంథని పట్టణంలో వార్డ్స్, షాప్స్, ఇతర గ్రామాల్లో ఇండ్లకు గత సంవత్సరంలో వరద నీరు చేరిన ప్రతి ఇంటికి రూ.10వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం శాస్త్రీయంగా చేయకపోవడం వల్ల వరదలకు గండి పడిన చెరువులకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో నష్టపోతున్న రైతుల భూములను సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. బొక్కల వాగు వరద నీరు 1500 ఇండ్లకు చేరి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. సుమారు రూ.20కోట్ల ఆర్థికంగా నష్టం వాటిల్లిందన్నారు. మారుమూల పలిమెల, కాటరం, మహదేవ్ పూర్,మహా ముత్తారం మండలంలో కొన్ని గ్రామాలకు కొద్ది మందికి మాత్రమే రూ.10 వేల నష్టపరిహారం ఇచ్చారన్నారు. కలెక్టర్ నివేదిక ప్రకారం ప్రతి ఒక్కరికి రూ.10 వేలు ఇవ్వాలన్నారు. భారీ వర్షాలు వరదల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 40 వేల కుటుంబాలు నష్టపోయినట్లు తెలిసిందన్నారు. దాదాపు 15 లక్షల ఎకరాల్లో పూర్తిస్థాయిలో పంటలు దెబ్బతిన్నాయన్నారు. భూపాలపల్లి జిల్లాలో మొరంచపల్లి, కొండాయి గ్రామాలకు సంబంధించి ముంపునకు గురయ్యాయన్నారు. మంథని నియోజకవర్గంలో 5200 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని పరిహారం ఇవ్వాలని కోరారు. ముంపు ప్రాంతాలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

నవతెలంగాణ

ములుగు, భూపాలపల్లి

శనివారం 05 ఆగస్టు 2023



సద్వినియోగం చేసుకోవాలి

డీహెచ్ఈడబ్ల్యూ జనరల్ స్పెషలిస్ట్ అనూష

నవతెలంగాణ-గణపురం

బేటీ బచావో బేటీ పడావో పథకాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని డిహెచ్ఈడబ్ల్యు జనరల్ స్పెషలిస్ట్ అనూష తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో అనూష మాట్లాడారు. బాలికల లింగ నిష్పత్తిలో క్షీణతనం నిరోధించడం మహిళా సాధికారతను బాలికల సంక్షేమం కోసం ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. బాలల హక్కుల కోసం ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు బాల్య వివాహం వల్ల జరిగే నష్టాలు, ఆపద సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ పై వివరించారు. మహిళలకు ఆపదొస్తే 145671098181 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ స్పెషలిస్ట్ మమత, అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి, కేజీబీవీ ఎస్ఓ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు సూచించారు. మండలంలోని ఎడ్లపల్లి గ్రామపరిదిలో అటవీ ప్రాంతంలో చిన్నతరహా ప్రాజెక్టు బొగ్గులవాగు ప్రాజెక్టు నీటిని రైతుల ఖరీఫ్ పంటల సాగు కోసం శుక్రవారం ఎంపిపి, సర్పంచ్ జనగామ స్వరూప బాపు, వైస్ ఎంపీపీ బడితేల స్వరూపరాజయ్య విడుదల చేశారు. రైతులు నీటిని విచ్చలవిడిగా కాకుండా ఒడిసి పడుతూ పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈ ప్రాజెక్టు నీరు డి1,డి2 కాల్వల ద్వారా ఎడ్లపల్లి, కొయ్యూర్, రుద్రారం, శభాష్ నగర్ గ్రామాల్లోని సుమారుగా 5 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్, ఇరిగేషన్ అధికారులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

వాగులో పడి జెర్సీ ఆవు మృత్యువాత

నవతెలంగాణ-గణపురం



మండలంలోని బుర్రకా యలగూడెం గ్రామానికి చెందిన కాలియా పెద్ద కృష్ణయ్యకు చెందిన జెర్సీ ఆవు లబ్ధి బండ వాగులో పడి శుక్రవారం మృత్యు వాత పడింది. బాధితుడు కృష్ణయ్య కథనం ప్రకారం... ఉదయం మేతకు వెళ్లిన ఆవు రాకపోవడంతో అటువైపు చూడగా వాగులో పడి మృతిచెందినట్లు బాధితుడు తెలిపారు. ఆవు విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందని తెలిపారు.

ఆపదలో ఆదుకోవడం గొప్ప కార్యం : జెడ్పీటీసీ

నవతెలంగాణ-చిట్యాల



ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం గొప్ప కార్యమని అలాంటి వారిని ప్రత్యేకంగా అభినందించాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. శుక్రవారం మండ లంలో ఇటీవల కురిసిన వర్షాలకు నైన్‌పాక గ్రామంలో మోరంచవాగు ఉధతి వల్ల నష్టపోయిన 16 కుటుంబాలకు జబర్దస్త్ వెంకీ ఆ గ్రామంలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయుడు సదయ్య పూర్వ విద్యార్థులు కలిసి రూ.35,000 విలువైన బియ్యం, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఏదైనా ప్రకృతి వైపరీత్యం జరిగినప్పుడు మానవతా దక్పథంతో బాధితులకు చేయూత అందించాలని కోరారు. అనంతరం దాతలను ప్రత్యేకంగా అభి నందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణికుంట్ల స్వరూపసదానందం, గ్రామ కార్యదర్శి పవన్, పొన్నాల చిరంజీవి, , బొజ్జపల్లి కిరణ్, రేణికుంట్ల రమేష్, పవన్, హరీష్ రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల పట్ల జాగ్రత్తగా ఉండాలి

షీ-టీమ్ ఎస్ఐ శ్రీలత

నవతెలంగాణ-గణపురం



సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న సంఘ వ్యతిరేక శక్తుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని షీ టీం ఎస్ఐ ఎస్సై శ్రీలత పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హైస్కూల్‌లో షీ టీం బృందం విద్యార్థులకు అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ సమా జంలో మంచి చెడుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యా ర్థులు ఎవరి వల్లనైనా వేధింపులకు గురైతే తల్లిదండ్రులకు గానీ, ఉపాధ్యా యులకు గానీ తెలియజేయాలన్నారు. అపరిచిత వ్యక్తుల బస్టాండ్‌లో లిఫ్ట్ ఇస్తే తిరస్కరించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూ చించారు. ఎస్సై శ్రీలత మాట్లాడుతూ... అపరిచితుల ఫోన్ కాల్స్ వివిధ రకాల యాప్ డౌన్లోడ్ మెసేజ్‌లు, ఓటీపీ నెంబర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్ సి దేవేంద్ర, హెచ్ సి సాజిల్ అలీ, పీసీ నరేష్, కరస్పాండెంట్ శివశంకర్, డైరెక్టర్లు యాదగిరి, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.

కండ్ల కలక పట్ల అవగాహన

నవతెలంగాణ-వాజేడు



కళ్ళ కలకలకలు వచ్చిన వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సబ్బు, టవల్ ఒకరివి ఒకరు వాడకూడదని, కళ్ళకలక వ్యాధి పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తం ఉండాలని గ్రామాలలో వైద్య సమస్యలు వస్తే తక్షణమే వైద్య శాలకు పంపాలని వాజేడు ప్రభుత్వ వైద్యాధికారి కొమరం మహేందర్ అన్నారు. శుక్రవారం వాజేడు మండల కేంద్రం లోని ఇంటర్ మీడియట్ కళాశాల, కస్తూర్బా, మినీ గురుకుల పాఠశాలలో కండ్ల కలకపై అవగాహన కల్పించారు. కండ్ల కలకలతో ఉన్న వారికీ ఐడ్రాప్స్, పారాసిటమల్ టాబ్లెట్ అందజేశారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత ఆల్బెండజోల్ వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కోటి రెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు టీఎన్జీవో చేయూత

జిల్లా కలెక్టర్ కు చెక్కు అందజేత

నవతెలంగాణ-భూపాలపల్లి



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన మొరంచపల్లి గ్రామ వరద బాధితులకు టీఎన్జీవోస్ చేయూతనిచ్చారు. 4 లక్షల 3696 రూపాయల విలువ గల చెక్కును శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బవేష్ మిశ్రాకు అందజేశారు. భూపాలపల్లి మండలం మొరంచపల్లి గ్రామానికి చేయూతనివ్వాలని సంకల్పంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉద్యోగుల నుండి విరాళాలు సేకరించగా వచ్చిన రూ.403696 చెక్కును జిల్లా అధ్యక్షుడు బూర్గు రవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఉద్యోగులు అందించిన ఈ సహకారాన్ని మొరంచపల్లి గ్రామంలో సర్వం ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు అందించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఆర్థిక సహకారం అందించిన ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి మాట్లాడుతూ హనుమకొండ, వరంగల్, కరీంనగర్, జనగామ, మహబూబాబాద్, ములుగు, పెద్దపల్లి, మెదక్, మంచిర్యాల, హైదరాబాద్ తదితర జిల్లాల నుండి ఆర్థిక సహకారం అందించిన టీఎన్జీఓ బలగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామకిషన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు శామ్యూల్, ములుగు జిల్లా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ సింగ్, భూపాలపల్లి జిల్లా కోశాధికారి దశరథ రామారావు, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు వంశీకృష్ణ, అలివేలు, అన్వర్, శ్రీదేవి, రమణ కుమార్, మనోజ్ వర్ధన్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కోశాధికారి సదానందం, టీఎన్జీవో కేంద్ర సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఇటీవలే కురిసిన అతి భారీ వర్షాల వల్ల ములుగు జిల్లా కొండాయి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామ వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ములుగు, భూపాలపల్లి జిల్లాల వరద బాధితులను రాష్ట్ర పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వరద బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా సర్వం కోల్పోయి దీన పరిస్థితిలో ఉన్న వారిని చూసి ఆయన చలించిపోయాడు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాంబశివరావు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు వరద బాధితుల సహాయం కింద పదికోట్ల పండును కేటాయించి వారికి శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. మోరంచపల్లిలో మూడు చెరువులు ఒకేసారి తెగి మొరాంచపల్లి వాగులో కలిసి నలుగురు చనిపోయారని, వేల ఎకరాల పంట నష్టం జరిగిందని తెలిపారు. అట్లాగే ఊరించ వరదలు చనిపోయిన మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. పంట భూముల్లో మేటలు వేసినందుకు ఎకరానికి రూ.25 వేలు అందజేయాలన్నారు. ఇల్లు కూలిపోయిన వారికి ఇంటి నిర్మాణంకు తక్షణ సహాయం కింద రూ.25 వేలు ఇవ్వాలన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకొని వారికి పునరావాసం కల్పించాలని కోరారు.

ఆర్థిక సహాయం నిత్యవసరుకులు పంపిణీ

మోరంచపల్లె వరదల్లో సర్వం కోల్పోయి నిస్సహాయక స్థితిలో ఉన్న గ్రామ నిర్వాసితులకు సీపీఐ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులు దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం తక్షణ సహాయం కింద రూ.లక్ష అందజేసి కూలిన ఇండ్లను నిర్మాణం చేపట్టి రోడ్లు మంచినీటి సౌకర్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సీపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జయశంకర్ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిమి సుగుణ, కుడుదుల వెంకటేష్, క్యాతరాజు సతీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్, హనుమకొండ జిల్లా కార్యదర్శి బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, మహిళ రాష్ట్ర కార్యదర్శి నేదునూరి జ్యోతి, నాయకులు గోనెల తిరుపతి, ఎండి షబీర్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత ప్రణాళికలు చేపట్టాలి

ఏటూర్‌నాగారం ఐటీడీఏ : లోతట్టు ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కార మార్గానికి ప్రణాళికలు రూపొందించి వరద ముంపు భయం లేకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు, నేదునూరి జ్యోతి, ఆదూరి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాయి మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేలు, పునరావాసం కేంద్రాల్లో ఉన్న బాధితులకు బియ్యం. దుప్పట్లు, చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఏటూరునాగారం, ఏఎస్పీ సంకీర్త్ తో మాట్లాడి ముంపు ప్రాంత పరిస్థితులు స్థితిగతులు తెలుసుకున్నారు. జంపన్నవాగుపై కొండాయి వద్ద బ్రిడ్జి నాణ్యత లేకుండా నిర్మించడం వల్లే ఎనిమిదేళ్లకు కూలిపోయిందని సాంబశివరావు మండిపడ్డారు. అడవీ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా పోయిందన్నారు. నాయకులు నేదునూరి జ్యోతి, తోట మల్లికార్జునరావు, జంపాల రవీందర్, కొరిమి రాజ్ కుమార్, కర్రి బిక్షపతి, పంజాల, రమేష్, కొరిమి సుగుణ, బండి నరసయ్య, అచంట ప్రసాద్, కష్ణ, తోట బిక్షపతి, మల్యాల రాజు, వడ్డీ సారయ్య, ఆదూరి శ్రీనివాస్, ఎండి రజిమిన్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు దుర్గం రాజ్ కుమార్, రాజు వర్ధన్, కిరణ్ పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి : టీపీయూఎస్

నవతెలంగాణ- ములుగు



అర్పిసి కమిటీ వేసి వెంటనే మధ్యంతర భతిని ప్రకటించాలని టీపీయూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్ అన్నారు. సంఘం ములుగు జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జెడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాలలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్ హాజరై ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమాల కార్యాచరణ చేశారు. జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా చల్లగొండ పద్మాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సురేష్ మాట్లాడుతూ త్వరలో ఉద్యమ జాగరణ చేపట్టనున్నట్లు తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జీవో 317 ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు అవకాశం కల్పించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ నెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్‌ల ముందు ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 19వ తేదీన ఇందిరాపార్క్ ముందు రాష్ట్రస్థాయి ధర్నా కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం హనుమకొండ జిల్లా, భూపాలపల్లి జిల్లా నాయకులు మాచర్ల బిక్షపతి, దాత మహర్షి, సంగం శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, మహేందర్ లతోపాటు ములుగు జిల్లా సీనియర్ నాయకులు సైకం శ్రీనివాసరెడ్డి, బాణాల సుధాకర్, ఎడ్ల సంపత్, గోనె రవీందర్, సదయ్య, కొత్తపల్లి పోషన్న, ఉప్పునూతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సార్వత్రిక విద్య ఎంతో సులభమైనది

జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని, ములుగు జిల్లా విద్యాశాఖధికారి జి పాణిని అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా శుక్రవారం జిల్లా విద్యాశాఖధికారి కార్యాలయంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్,బ్రోచర్, ప్రాస్పెక్టస్‌ను ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖధికారి మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వృత్తి పనుల వారు వారికి ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు. ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ శంకర్ రావు మాట్లాడుతూ ఓపెన్ టెన్త్,ఇంటర్లలో ప్రవేశాలు పొందాలనుకునే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి ఆన్లైన్లో రుసుం చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. ప్రవేశాలకు చివరి తేదీ ఆగస్టు 31 అని తెలిపారు. ఓపెన్ టెన్త్ కోసం అడ్మిషన్ ఫీజ్ జనరల్ వారికి రూ.1550,ఇంటర్మీడియట్‌కు రూ.1800, టెన్త్ రిజర్వుడ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు రూ.1150 అన్నారు., ఇంటర్మీడియట్ వారికి రూ.1500లతోపాటు ఆన్లైన్ రుసుము అదనంగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి అప్పాని జయదేవ్,సెక్టోరియల్ అధికారులు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, సాంబయ్య, డిసిఈబి కార్యదర్శి విజయమ్మ,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తవుటం రమేష్, బాలుర ఉన్నత పాఠశాల అసిస్టెంట్ కో ఆర్డినేటర్ శిరుప సతీష్ కుమార్, యాకుబ్‌రెడ్డి, మధుసూదన్, రమేష్, శ్రీరంగం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల బాధ తీర్చలేనిది

నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్బారావు

నవతెలంగాణ- ములుగు



వరద బాధితులను ఎంత ఆదుకున్నా వారి బాధ తీర్చలేమని నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్బారావు అన్నారు. వరద బాధితులకు సహాయం కోసం కూనిశెట్టి సుశీలదేవి - సుబ్బారావు నిట్ రిటైడ్ ప్రొఫెసర్ , బ్రమ్మకుమారీస్ సుబేదారి హన్మకొండ, ములుగు శాఖల ఆర్థిక సహకారంతో శుక్రవారం 40 వేల విలువచేసే 200 చద్దర్లు, 5 క్వింటాళ్ల బియ్యం,10 బస్తాల పాత దుస్తులు తదితర వస్తువులను ఏటూరునాగారం మండలంలోని కొండాయి, మాల్యాల, రోయ్యూరు తదితర గ్రామాల్లో వరద బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి సంకీర్త్, ఎస్సై కష్ణప్రసాద్, సిస్టర్ బికే వసంత,బికే అనిల్ కులకర్ణి, శ్రీమాన్, తిరుపతి, రవీందర్, కోమరమ్మ, శ్రీలత, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులు ఆందోళన చెందొద్దు : తెలంగాణ రెడ్కో చైర్మన్ వై సతీష్‌రెడ్డి

నవతెలంగాణ- ములుగు





వరద బాధితుల ఇళ్లను చూస్తే గుండె తరుక్కు పోతోందని, ఎవరూ ఆందోళన చెందొద్దని తెలంగాణ రెడ్కో చైర్మన్ వై సతీష్‌రెడ్డి అన్నారు. ఇటీవల కురిసన భారీ వర్షాలకు అతలాకుతలమైన ములుగుజిల్లాలోని గ్రామాల్లో రెండో రోజు శుక్రవారం ఆయన పర్యటిం చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వర్షాపాతం నమో దైన వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామానికి వెళ్లి గ్రామం మొత్తం పర్యటించారు. చాలా ఇళ్ల గోడలు కూలిపోయి, పైకప్పు మాత్రమే మిలిగి ఉండటం చూసి ఆవేదన చెందారు. ఒక్కో ఇంటికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వరదల్లో సర్వం కోల్పోయామని, కట్టుబట్టలే మిగిలాయని చాలా మంది స్థానిక మహిళలు కూలిన ఇళ్లను చూపిస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. వంట చేసుకోవడానికి వంట పాత్రలు కూడా లేకుండాపోయాయన్నారు. స్పందించిన సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ఇళ్లు కూలిపోయిన వారందరికి కొత్త ఇల్లు కట్టి ఇస్తామని భరోసా ఇచ్చారు. బూర్గుపేట వాసుల బాధలను జిల్లాకు చెందిన మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మరో మార్గంలేక వరదధాటికి శిథిలమైన ఇళ్లలోనే ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదకు మట్టిగోడలు నానిపోయి కూలే ప్రమాదం ఉందని, వీలైతే కొద్ది రోజుల పాటు బంధువుల ఇళ్లలో గానీ, ప్రభుత్వ పునరావాస కేంద్రంలో గానీ ఉండాలని సలహా ఇచ్చారు. బాధితులందరిని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. అనంతరం వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుస్తులు, చిన్నారులకు పోషకాహర విలువలున్న పదార్థాలను పంపిణీ చేశారు. అనంతరం వెంగలాపూర్, కాల్వపల్లి, ఎలుబాక, మేడారం గ్రామాల్లో వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ పంపించిన సరుకులను ఆయన తరపున నిజాంపేట్ 9వ డివిజన్ కార్పోరేటర్ రజిత రవికాంత్ అందించారు. నాలుగు గ్రామాల్లో ఒక్కో గ్రామానికి 100 మందికి సరుకులు, దుస్తులు అంద జేశారు. వరద బాధిత గ్రామాలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవిందనాయక్, ఎస్ఐ తాజోద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పభుత్వం అండగా ఉంటుంది : ఏరువా సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి



ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలకు జంపన్న వాగు ఉధృతికి తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెంగళపూర్, ఎలుబాక, పడిగాపూర్ కాల్వపెల్లి వరద బాధితులకు గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండవుల మల్లయ్య, స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్, పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులతో కలిసి వెంగలాపూర్‌లో 80 కుటుంబాలకు, ఎలుబాక-పడిగాపూర్ గ్రామాలలో వంద కుటుంబాలకు, కాల్వపల్లిలో 50 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని ముఖ్యమంత్రి కెసిఆర్ వరద బాధిత ప్రాంతాల్లో వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారన్నారు. సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షురాలు గద్దం అరుణ, మాజీ మండల అధ్యక్షులు బండారు చంద్రయ్య, నాయకులు గజ్జల సమ్మయ్య, సిద్దబోయిన వసంతరావు, చల్ల రజనీకర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కాలువల గండ్లు పూడ్చాలి

తాసిల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

నవతెలంగాణ-గోవిందరావుపేట

లక్నవరం చెరువు ప్రధాన కాలువల గండ్లను పూడ్చాలని శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రైతులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జూలై 26న కాలువలకు గండ్లు బడి పది రోజులు గడుస్తున్నా అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారుజ గతంలో ఎప్పుడు గండ్లు బడిన నామినేటెడ్ పద్ధతిలో పనులు చేసేవారని, ఈసారి టెండర్ పద్ధతిలో చేస్తామని అనుకుంటూ ప్రక్రియ మొదలు పెట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చెరువులో నిండా నీళ్లు ఉండి రైతులు నాట్లు వేసుకోకుండా ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికే నార్లు పోసి నెల రోజులు పూర్తయిందని అన్నారు. ఎండ ఈ విధంగానే ఉంటే నార్లు వేసిన నాట్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే గండ్లు పూడ్చే కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు . ఈ రెండు రోజుల్లో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోతే ఆగస్టు 6న భారీ ఆందోళనకు రైతులు సిద్ధమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండు రామస్వామి, వల్లపు నరసయ్య, బొబ్బ సత్తిరెడ్డి, అంబాల మురళి, కూన ఎంకన్న రెండేళ్ల మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ధార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాణి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మొగుళ్ళ పల్లి మండల తహసీల్దార్‌గా పి రాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పని చేసిన సరిగొమ్ముల సమ్మయ్య కరీంనగర్ జిల్లా శంకరపట్నంకు బదిలీపై వెళ్లగా కమలాపురం మండలం తహశీల్దార్‌గా పని చేసిన రాణిని ఇక్కడికి బదిలీ చేశారు. గతంలో 2018 నుండి2020 వరకు మొ గుళ్ళపల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన రాణి మండలంలోని అధికారుల, ప్రజాప్రతినిధులు, ప్రజల మన్ననలు పొందారు బదిలీపై కమలాపురం మండ లానికి వెళ్ళి తిరిగి మొగుళ్ళ పల్లికి రావడంతో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ రాణి మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు సేవలు అందించేందుకు ముందుం టానన్నారు. ప్రజల అవసరాలకనుగుణంగా రెవెన్యూ సమస్యల పరిష్కా రానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు.

నూతన తహసీల్ధార్‌గా శ్రీనివాస్

నవతెలంగాణ- వాజేడు



వాజేడు మండల నూతన తహసీల్దార్ గా ఎస్ శ్రీనివాస్ శుక్రవారం బాధ్య తలు చేపట్టారు.జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ నుండి బదిలీపై వచ్చారు. వాజేడులో విధులు నిర్వహించిన సయ్యద్ సర్వర్ పాషా జనరల్ అసెంబ్లీ ఎన్నికల బదిలీల్లో భాగంగా కన్నాయిగూడెం మండలానికి బదిలీపై వెళ్లారు. నూతన, బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌లను రెవెన్యూ సిబ్బంది సన్మానించారు. డిప్యూటీ తహసీల్దార్ రాహుల్ చంద్ర వర్మ, ఆర్ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తాడ్వాయి నూతన తహసిల్ధార్‌గా తోట రవీందర్

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా, సమ్మక్క-సారక్క తాడ్వాయి మండల నూతన తహసిల్దార్ గా తోట రవీందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలంలో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్ మాట్లాడుతూ తాడ్వాయి మండలంలో ని ప్రజలకు సేవలు అందించేందుకు ముందుంటానని అన్నారు. ప్రజల సమస్యలు అవసరాలకనుగుణంగా పనిచేస్తానన్నారు. తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు రవీందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

కాటారం తహసీల్ధార్‌గా నాగరాజు

నవతెలంగాణ - కాటారం

కాటారం నూతన తహసీల్దార్ గా ఏ నాగరాజు శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. ములుగు జిల్లా వెంకటాపూర్ తహసిల్దార్‌గా పనిచే స్తున్న నాగరాజు కాటారం తహసి ల్దార్‌గా బదిలీపై వచ్చారు. కాటా రం తహసీల్దారుగా పనిచేస్తున్న జివాకర్ రెడ్డి ఆర్డీవోగా పదోన్నతి పొంది ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌కు బదిలీ పై వెళ్లారు.

పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు

నవతెలంగాణ-చిట్యాల



ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదతాకిటికి రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. మండలంలోని జడలపేట నుండి కొత్తపేట ద్వారా భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లే దారి పూర్తిగా దెబ్బతింది. రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని స్థానిక ఎస్సై జె రమేష్ ఆదేశాల మేరకు శుక్రవారం కానిస్టేబుల్ లాలొసింగ్ జెసిబి సహాయంతో రోడ్డు మరమ్మత్తులు చేయించి రాకపోకలను సుగమనం చేశారు. దీంతో ప్రయాణికులు గ్రామస్తులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులను పరిశీలన

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి



మండలంలో ఎంజి ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్‌డిఓ పురుషోత్తం శుక్రవారం పరిశీలించారు. మండలకేంద్రంలోని ఎంజెపి పాఠశాలలో 9వ విడత హరిత హారం నిధులతో జరుగుతున్న మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలో గుడిపహాడ్ , బంగ్లాపల్లి, వేములపల్లి, ఎల్లారెడ్డిపల్లి, గ్రామాలలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్‌తో జరుగుతున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పని లను తనిఖీ చేశారు. మొట్లపల్లి గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ కింద జరుగుతున్న ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్‌తో సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీడీవో కష్ణవేణి, ఎంపీవో వినోద్ కుమార్, ఏపీవో రాము, స్వచ్ఛ్ భారత్ జిల్లా కో ఆర్డినేటర్ మంద వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

బకాయిలను విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-నెక్కొండ

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోత్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాశాల విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రియబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.5100కోట్లుబకాయిలు పెండింగ్‌లో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భూక్య సంతోష్, సందీప్, భూక్య శ్రీకాంత్, అజయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-వర్ధన్నపేట

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శుక్రవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంలో ఇటీవల కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయని మంత్రికి వివరించారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాలు, అనేక కాలనీల్లో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరద నీటితో రోడ్లు, డ్రైన్లు దెబ్బతిన్నాయని వాటిమరమ్మతులకు నిధులు కేటాయించాలని మంత్రి కేటీఆర్‌ని కోరారు. అలాగే నూతనంగా ఏర్పడిన వర్దన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దీనిపై మంత్రి కేటీఆర్ త్వరలోనే అవసరమైన నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి



నవతెలంగాణ-మట్టెవాడ


రాష్ట్రంలో అమలుచేస్తున్న నూతన విద్యావిధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్. మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ అధ్యక్షతన ఉర్సుగుట్టలోని కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో ఎలాంటి చర్చ జరపకుండా పార్లమెంటులో బిల్లు పెట్టి చర్చ లేకుండా ఆమోదింప చేసిన నూతన జాతీయ విద్యావిధానం-2020 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యారంగాన్ని మొత్తం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పే ప్రయత్నం చేస్తుందని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం దీనిని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా విద్యార్థులను మూఢత్వం వైపు తీసుకుపోయే చర్యలు ఈ ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం బీద వర్గాలకు సామాజిక వర్గాలకు విద్యను దూరం చేయాలనే ప్రయత్నం కేంద్రప్రభుత్వం మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యా వ్యవస్థను కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించడం కోసం ఈ కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల విషయంలో మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలోఅధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తరహాగా వ్యవహరిస్తూ విద్యారంగాన్ని ముఖ్యంగాప్రైవేట్ యూనివర్సిటీలను తీసుకువచ్చి పేదలకు విద్యను దూరం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం చాలా దురదష్టకరమని అన్నారు టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వల్ల చాలామంది విద్యార్థులు వారి ఆశలు నిరాశలుగా మారినటువంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశంలో రాష్ట్రంలో విద్యార్థులు యువకులు తీవ్ర అన్యాయం జరిగిందని జరుగుతుందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనుటకై నేటి విద్యార్థి యువకులు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణకై విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 8నుండి 11 వరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజులపాటు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సైకిల్‌యాత్ర నిర్వహించడం జరుగుతోంది ఈ సైకిల్ యాత్రలను విద్యార్థులు యజమాన్యాలు మేధావులు ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. అట్లాగే ఇటీవల కాలంలో నర్సంపేటకు మెడికల్ కాలేజీ ప్రకటించడం చాలా సంతోషకరం అని అన్నారు. ప్రకటించిన మెడికల్ కళాశాలను తొందరగా ప్రారంభించాలని అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, ప్రశాంత్, అక్షిత, శతి, జ్యోతి, కళ్యాణ్, వినోద్, సమీర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

విజృంభిస్తున్న కంజెక్టివ్ వైరస్

కళ్ల కలకలతో ఆందోళన చెందుతున్న ప్రజలు
అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యాధికారులు



నవతెలంగాణ-వరంగల్

ఇటీవల కంజెక్టివ్ వైరస్ చాలా మంది కి సోకడంతో కళ్ళు ఎర్రబడి, దురదరావడంతో ప్రజలు తీవ్రఅస్వస్థతకు గురతున్నారు. కండ్ల కలక అనే వైరస్ ప్రతి ఇంట్లో ఒక్కరికి సోకితే ఇంట్లో వాళ్లందరికీ కండ్లకలక వ్యాప్తి చెందుతున్నది. సుమారుగా వ్యాధి యొక్క ప్రభావం సుమారు ఐదు రోజుల వరకు ఉంటుంది.కండ్ల కలక అనే వైరస్ రెండురకాలుగా ఉంటుంది.అందులో ఒకటి బాక్టీరియా ద్వారా మరొకటి వైరస్ వలన వ్యాప్తి చెందుతుంది. బ్యాక్టీరియా వల్ల వ్యాప్తి చెందితే ఐ డ్రాప్స్ వాడాలి, వైరస్ వలన వ్యాప్తి చెందితే మాత్రం ఎలాంటి ఐ డ్రాప్స్ వాడనవసరం లేదని డాక్టర్లు చెప్తున్నప్పటికీ వ్యాధిసోకిన వారు ఉపశమనం కోసం ఐడ్రాప్స్ వాడుతున్నారు. కళ్లకలక సోకిన వారికి కళ్ళు ఎర్రబడడం, కళ్ళలో నుండి నీరుకారడం కళ్ల మంటలు, కళ్లలో దురద, కనురెప్పలు వాలడం, కొంతమందిలో అయితే ముఖము వాపురావడం, జ్వరం, దగ్గు, జలుబు వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. కండ్ల కలక వైరస్ సోకడం వలన బయటికి వెళ్లకుండా ఇండ్లకే పరిమి తమవుతున్నారు. ఒక్కరికి వస్తే ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికి ఈవైరస్ వ్యాప్తిచెందడంతో తీవ్రబాధలు పడుతున్నామని పలువురు అనుకుంటున్నారు.

కండ్ల కలకతో భరించలేక పోయాం : రిషిత్, పైడిపల్లి



వరంగల్ జిల్లా పైడిపల్లికి చెందిన వాడిని కంజెక్టివ్ వైరస్ సోకడంతో కండ్ల్లో దురద పెట్టడం,కళ్ళు ఎర్రబడి తీవ్రంగా వేధించింది. సుమారుగా మూడు రోజుల పాటు చాలా ఇబ్బంది పెట్టింది. పూర్తిగా ఐదు రోజులవరకు పూర్తిగా తగ్గింది. ఉపశమనం కోసం ఐడ్రాప్స్ వాడినా కొంత ఉపశమనం కలుగుతుంది. పాఠశాలకు వెళ్ళలేదు.ఇంట్లో ఉండి నివారణ చర్యలు పాటించాను. ఇప్పుడు కండ్ల కలక తగ్గింది.

కుటుంబంలో అందరం బాధితులమే : గుగులోతు శంకర్



వరంగల్ జిల్లా పైడిపల్లి కి చెందిన వాడిని ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నా, కండ్లకలక మొదటగా పిల్లలకుసోకింది. ఆ తరువాత ఇంట్లో ఉన్న వాళ్లందరికీ వచ్చింది. వారంరోజులు బయటికి వెళ్లకుండా ఇంట్లోనే అందరం ఉన్నాం. విపరీతమైన దురద తీవ్రంగా వేధించింది. నల్లని కళ్లద్దాలు కొంత ఉపశమనం కోసం కళ్లకు చల్లదనాన్ని ఇచ్చింది.

నివారణచర్యలుపాటిస్తేచాలు : డాక్టర్ దిలీప్‌కుమార్, ఆర్ఎంఓ ఎంజీఎం



బ్యాక్టీరియా కండెన్సిటీ వైరస్ యాంటీ బయాటిక్ డ్రాప్స్ వాడనవసరం లేదు ఏ కళ్లకలకైనా మన శరీరంలోని వ్యాధి నిరోధక శక్తి ద్వారా అది పనిచేస్తుంది ఒక వారంలోపు దానికదే తగ్గిపోతుంది.

తీసుకోవలసిన జాగ్రత్తలు ....

కళ్లకలక వచ్చిన వ్యక్తి చేతుల ద్వారా కనులను తాకడం, నలపడం, కళ్ళలో నుండి వచ్చిన నలకను చేతులతో తీయడం, అవే చేతులతో వేరే వస్తువులను తాకడం ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. కళ్లకు నల్ల కళ్ల అద్దాలు పెట్టుకోవడం ద్వారా కంటి మంట రాకుండా ఉండడం కోసం కంటికి చల్లదనం కోసం అద్దాలు పెట్టుకుంటారు. ఐ డ్రాప్స్, ఆంటీబయాటిక్, వాడడం అనవసరం. రెండు వారాల్లోపు ఈ వ్యాధి తగుముఖం పట్టడానికి శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తయారీ ఈ వ్యాధిని నిర్మూలిస్తుంది.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఈస్ట్ జోన్ డీసీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్‌ను శుక్రవారం ఈస్ట్ జోన్ డీసీపీ జి.రవీందర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను, రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారక్, టెక్నికల్‌రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీసుసిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించాలని తెలిపారు. మూఢనమ్మకాలపై ప్రజలకు తెలియజేస్తూ ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల వ్యాప్తంగా సీసీ కెమెరాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. సిఐ రవిరాజు ఆధ్వర్యంలో స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. స్టేషన్ ఆవరణ, ఫ్రీడమ్ పార్కులో పూల మొక్కలు,పలు రకాల మొక్కలు ఉండడం పై సంతప్తి వ్యక్తం చేసి సీఐ రవి రాజు అభినందించారు. డీసీపీ వెంట పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, స్థానిక సీఐ డి.రవి రాజు,ఎస్సైలు ప్రసాద్,రాజేష్ రెడ్డి,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నాలాల పూడికతీత ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయండి

కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

నాలాల పూడికతీత ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా పరిధి 39 డివిజన్ లోని సాకరాశి కుంటలో కొనసాగుతున్న డీ-సిల్టింగ్ పనులను, కీర్తిబార్ వద్ద నిర్మాణంలో ఉన్న నాలా పనుల పురోగతినికమీషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాలాల్లో మురుగు, బురద, చెత్త, చెదారం చేరింద ని, అట్టివ్యర్థాలను తొలగించడానికి అదనపు సిబ్బంది, తో పాటు అదనంగా జేసీబీలను అద్దె ప్రతిపాదికగా ఏర్పాటు చేసుకోని తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఎం హెచ్ఓ డాక్టర్ రాజేష్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏఈ ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ఎంఎస్‌పీ జిల్లా ఇంచార్జీ మాడిపల్లి శ్యామ్



నవతెలంగాణ-ధర్మసాగర్

ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటు సమావేశాలలో చట్టబద్ధతను కల్పించాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జనగామ ఇన్చార్జి మాడిపల్లి శ్యామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్‌పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ బొడ్డు శాంతిసాగర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఎస్‌పీ జనగామ ఇంచార్జ్ మాడిపల్లి శ్యామ్, జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు సమాయత్తం కావాలనీ పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల మాదిగ,మాదిగ ఉపకులాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో న్యాయబద్ధంగా రావాల్సిన వాటాదక్కక తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందనిఆరోపించారు.ఈనెల 6న స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం లోని శివునిపల్లి కేఆర్‌గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ అనుబంధ సంఘాలు నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈసభకు ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ వ్యవస్థాపకులు మంద కష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న వివిధ మండలాల గ్రామాలలో ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు కార్యకర్తలు , ప్రజలు ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ సమావేశంలో మండలం ఇన్చార్జి పొడిశెట్టి ప్రతాప్, నాయకులు పుట్ట ప్రణయ్, చిలక రాజు, మట్యడ బాల స్వామి, మాచర్ల బాబు, సోంపల్లి అన్వేష్, జనగాని చిరంజీవి, బొందుగుల దయా కర్, భూపాక హరీష్, మునిగాల శ్రీను, చింతతిలక్, గంగారపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగవ తరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

జెడ్పీటీసీ మార్గం బిక్షపతికి వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-వర్ధన్నపేట

పంచాయతీరాజ్ వ్యవస్థలో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ శుక్రవారం నాలుగో తరగతి ఉద్యోగులు జెడ్పీటీసీమార్గం బిక్షపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగులు జడ్పిటిసి కి తమ సమస్యలను ఏకరువుపెట్టారు. గత 20 ఏళ్లుగా నాలుగో తరగతి ఎంప్లాయిగా ఉద్యోగంలో చేరిన వాటి నుండి అటెండర్ స్థాయిలోనే పనిచేస్తున్నామని అన్నారు. విద్యా అర్హతలు ఉన్నప్పటికీ ఎలాంటి పదోన్నతులు లేకుండా ఉద్యోగ విరమణ చేసిన వారు ఎంతో మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర శాఖల్లో నాలుగో తరగతి ఉద్యోగులుగా ఎంపిక చేయబడిన ప్రభుత్వ ఉద్యోగి తమ విద్యా అర్హతలను బట్టి వివిధ స్థాయిలలో ప్రభుత్వం పదోన్నతులు కల్పిస్తుందన్నారు. పంచాయతీరాజ్ శాఖలో మాత్రం నాలుగో తరగతి ఉద్యోగఎంపిక చేయబడిన ఉద్యోగులు నాలుగో తరగతి ఉద్యోగి గానే ఉద్యోగ విరమణ చెందడం ఎంతో బాధాకరమని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇతర శాఖలలో నాలుగో తరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన మాదిరిగానే పంచాయతీరాజ్ శాఖలో సైతం విద్యారతలను బట్టి పదోన్నతులు కల్పించాలని వారు కోరారు. నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలపై స్పందించిన జడ్పిటిసి మార్గం బిక్షపతి సమస్యల పరిష్కారం కోసమై కషి చేస్తానని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ, సుమన్, రాహుల్, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య



నవతెలంగాణ-మట్టెవాడ

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరంగల్ నగరంలో పెద్ద ఎత్తున ప్రజలు నష్టపోయిన పరిస్థితి ఉందని సుమారు 200 కాలనీలు నీట మునిగి ప్రజలు తీవ్రంగా నష్టపోయారని వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. ఉర్సు గుట్ట ఆర్ఎస్ భవన్ సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్‌లో వచ్చిన వరదల కారణంగా ఇంట్లో ఉన్న సామాన్లు, నిత్యావసర వస్తువులన్నీ వరదల్లో కొట్టుకపోయి ప్రజలందరూ నిరాశ్రయులయ్యారన్నారు. వీరికి ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని, తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు నెలరోజులు నిత్యాసవర సరుకులు అందించే విధంగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లకు రూ.3లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని అదేవిధంగా ఇల్లు కూలిపోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని, చనిపోయిన కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రధానంగా వరంగల్ నగరంలో ఆక్రమణకు గురైన నాళాలన్నిటిని వెలికితీసి వాటిని తక్షణమే పునరుద్ధరణ చేసి వరద ముప్పు నుండి ప్రజల్ని రక్షించాలని అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బొందివాగు, సాకరాశికుంట, రంగసాయిపేట, ప్రాంతం డీకే.నగర్ ప్రాంతలలో ఉన్నటువంటి నాళాలన్నీ తక్షణమే వెలికి తీసి సరిచేయాలన్నారు. అధికారులు ప్రభుత్వం వీటిపై శ్రద్ధ పెట్టాలని నష్టపోయిన కాలనీలో తక్షణమే హెల్త్ క్యాంపులు పెట్టి ప్రజల ఆరోగ్యం మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. గత వరదల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు ప్రధానంగా ఖిలా వరంగల్ తహశీల్దార్ ఫణికుమార్ ప్రజల్ని అవహేళన చేసేవిధంగా మాట్లాడిన పరిస్థితి ఉందని కాబట్టి ఇలాంటి వాటిని కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని ప్రజలని ఆదుకోవాలని అన్నారు.

తక్షణమే నష్టపోయిన ప్రాంతాల్లో సందర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తూ ఉన్నామని లేని పక్షంలో ప్రజలందరిని సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, నలిగంటి రత్నమాల, సింగారపు బాబు, జిల్లా కమిటీ సభ్యులు మాలోత్ సాగర్, అక్కనపల్లి యాదగిరి, ఆరూర్ కుమార్, బషీర్, యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల అక్రమ అరెస్టు సరికాదు : జంగా

నవతెలంగాణ-కాజీపేట

ఏఎన్ఎంలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండించడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేటకు చెందిన ఏఎన్ఎంలను అక్రమంగా అరెస్టు చేసి కాజీపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించగా మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి వారి అరెస్టుకు గల కారణాలను అడిగి తెలుసుకుని అక్రమ అరెస్టు ని ఖండించారు. అదేవిధంగా పోలీసులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఎవరికైనా వారి హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపే అధికారం ఉందని, కాదనడానికి ఎవరికి అర్హత లేదన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ రాచరిక పాలన సాగిస్తుందని, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను, కాంట్రాక్టు ఉద్యోగస్తులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన టిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు తెలంగాణను అప్పుల తెలంగాణగాచేసి ప్రతి సామాన్యుని నెత్తిమీద పది లక్షల అప్పు మోపిందన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఏఎన్ఎం లను అరెస్టు చేయడం సరికాదని వారి సమస్యలను పరిష్కరించి, ఉద్యోగులను రెగ్యులర్ రైజ్ చేసి జీతాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలు అధైర్యపడవద్దని, బడుగులకు బలహీనులకు అందరికీ న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ అని ఏఎన్ఎంలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరాజాలి, సందెల విజయ్‌కుమార్, నాయకులు చంద్రయ్య, రావుల విద్యాసాగర్,మధ్యల శోభారాణి,పెద్దపెల్లి విజయ్,ఆనంద్‌రెడ్డి, యాసీన్, మహేష్, అరవింద్, టోనీ, రేవంత్, అశోక్, శీను, హరి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ బాటిల్ క్రషింగ్ మిషన్ ప్రారంభించిన

డీఆర్డీఓ పీడీ ఆకవరం శ్రీనివాస్‌కుమార్



నవతెలంగాణ-కమలాపూర్

ప్లాస్టిక్ బాటిల్స్ ను, బాటిల్ క్రషింగ్ మిషన్ లో, వేసి పర్యావరణాన్ని పరిరక్షించుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిఆర్ డిఓ పీడీ ఆకవరం శ్రీనివాస్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కన్నూరులో సర్పంచ్ రామచంద్రరావు, మరియు గ్రామ పాలక వర్గం ఆధ్వర్యంలో బాటిల్ క్రషింగ్ మిషన్ ను గ్రామంలో ప్లాస్టిక్ బాటిల్ క్రషింగ్ మిషన్‌ను డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిపిఓ జగదీశ్వర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ రహిత గ్రామముగా ఏర్పరచుకుందామని ఉద్దేశంతో కన్నూరు గ్రామంలో బాటిల్ క్రషింగ్ మిషన్ ఒక లక్ష 18 వేల రూపాయల, ఖర్చుతో ఏర్పాటు చేశారని తెలిపారు. మిషన్ ను 208 గ్రామాలలో, ఏర్పాటు చేసే విధంగా ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామాలలో ప్లాస్టిక్ బాటిల్స్ వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం కనుక వాటిని క్రషింగ్ మిషన్‌లో వేయడం ద్వారా గ్రామాలలో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖాళీ బాటిల్స్‌ను తీసుకువచ్చి కషింగ్ మిషన్లో వేసి, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్, పాలకవర్గాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పల్లవి, ఎంపీఓ విమల, ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, జెడ్పీటీసీ కళ్యాణి లక్ష్మణ్‌రావు, ఏపీవో రమేష్, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలి

కేవీపీఎస్ వ్యవస్థాపక జిల్లా కార్యదర్శి టి.ఉప్పలయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కులవిక్షకు వ్యతిరేకంగా ప్రతీ ఒక్కరు నిరంతరం పోరాటం సాగించాలని కేవీపీఎస్ వ్యవస్థాపక జిల్లా కార్యదర్శి టి.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. సంఘం హనుమకొండ జిల్లా కమిటీ స్టడీ సర్కిల్ శుక్రవారం కేవీపీఎస్ కార్యాలయంలో నిర్వహించగా కులం అనే అంశంపై ఉప్పలయ్య బోధిస్తూ కేవీపీఎస్ నాయకులు , కార్యకర్తలు కుల వివక్షతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలుచేసి సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో నేటికీ దళితులు అభివృద్ధికి ఆమడదూరంలోఉన్నారని వివక్షత వివిధరూపాల్లో అనేక ప్రాంతాల్లో కొనసాగుతు న్నాయని కులదురంకార హత్యలు కనీస సౌకర్యాలు లేని దళితవాడలు దర్శన మిస్తున్నాయన్నారు. భూ మిలేని దళితులు కనీసం కూలి కూడా దొరకకుండా తినడానికి తిండి ఉండడానికి ఇల్లు లేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశ పెట్టి దళితులకు వస్తున్న రిజర్వేషన్లను కూడా తొలగించి వారిని మళ్లీ బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తుంది అందులో భాగంగానే మణిపూర్ ఘర్షణలు అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాబోవు కాలంలో రాజ్యాంగ పరిరక్షణకుఅర్హులందరికీ దళితబంధు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని, జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఇల్లు లేని దళితులందరికీ ఇళ్ల స్థలాలు, స్మశాన వాటికస్థలాలు, రోడ్లు డ్రైనేజీ మంచినీటి సౌకర్యాల కోసం కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలి : మంద సంపత్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా దళితుల పట్ల కపటప్రేమ చూపిస్తుందని దళితులకు కనీసం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ లను నేటికీ నియమించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు హైకోర్టు అక్షింతలు వేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదు అని వెంటనే ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ లను నియమించాలని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది అని లేనిచో కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉ పాధ్యక్షులు దూడపాక రాజేందర్, సహా కార్యదర్శి దా నబోయిన రాంబాబు, నాయకులు హర్షంరాంకీ, బోట్లకుమార్, శనిగరపు భాస్కర్, రేణుకుంట్ల చందర్, అద్దంకి స్వాతి, చందర్, తిప్పారపు నాగరాజు, తిప్పారపు పవన్, బొచ్చు ప్రభాకర్, దూడపాక మొగిలి, గద్దల బద్రి, బొట్టు రాజేష్, బోట్ల సారంగం, జన్ను బాబు, ఉసిల్ల యుగేందర్, కులాంతర వివాహాల వేదిక జిల్లా నాయకులు ఇస్లావత్ రవీందర్ పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయండి

టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు సాధారణ భవిష్యత్ నిధిపై ఉన్న ఆర్థిక ఆంక్షలు తొలగించాలని, ఇది వరకే మంజూరు చేయబడి పెండింగ్లో ఉన్న జీపిఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్స్ మరియు ఫైనల్ పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ జరుపతలపెట్టిన నిరసన ప్రదర్శనలో హనుమకొండ,వరంగల్ జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో సకాలములో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి, ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణలు కోరారు.

రాహుల్‌గాంధీ వైపు న్యాయం నిలిచింది



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సుప్రీం కోర్ట్ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టి ఆఫీస్ వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్న అనంతరం జిల్లా ఎస్సీ డిపార్మెంట్ చైర్మన్ డాక్టర్ రామకష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారిని అన్యాయంగా ఎంపీ పదవి తొలగించి మరియు ఇంటిని కూడా కాళీ చేపించారు. కానీ న్యాయస్థానంలో ఈ రోజు న్యాయం గెలిచింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులతో దేశం కోసం మళ్ళీ పార్లమెంట్ కు రాబోతున్నారు. రాహుల్ గాంధీ గారికి వస్తున్న ప్రజధారణ ఓర్వలేక ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేదిలేదని దేశం అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకన్న, బంక సరళ సంపత్, అజీజ్, సతీష్, జకీర్,అసగర్, మనో హర్, నాగరాజు, రాకేష్, ప్రణీత్ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి తన్నీరు హరీష్ రావును ఎమ్మెల్యే రాజయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి రాజయ్య తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజక వర్గ కేంద్రంలోని సామాజిక వైద్య, ఆరోగ్య కేంద్రంలోని 30 పడకల సౌకర్యం అందుబాటులో ఉండగా, అదనంగా 100పడకల ఏర్పాటుకు సహకరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్య నిమిత్తం అధునాతమైన మరిన్నిసేవలు అందేవిధంగా చొరవ చూపాలని కోరినట్లు పేర్కొన్నారు.

మద్దినేని వీరన్న కుటుంబానికి ఎంపీ కవిత పరామర్శ



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు మద్దినేని వీరన్న ఇటీవల స్వర్గస్థులవగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎంపీ మాలోత్ కవిత వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, భూక్య ప్రవీణ్ నాయక్, రాంమూర్తి, మైనారిటీ నాయకులు బాషా, ఉప సర్పంచ్ వీరబోయిన కవిత, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-నరసింహులపేట

జిల్లాలో మత్స్యకార్మికులకు జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఆదుకునేందుకు తగిన విధంగా సహకరిస్తానని డోర్నకల్ శాసనసభ్యులు రెడ్యానాయక్ అన్నారు. జిల్లాలో జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే దృష్టికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ తీసుకవెళ్లి పూర్తి నివేదికను అందజేయడం జరిగింది. జిల్లాలో జరిగిన చేపల నష్టంతోపాటు వలలు, పడవలు ఇతర చేపలు పెట్టె పరికరాలు కొట్టుకపోవడం వలన మత్స్యకార్మికులు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని వివరించడం జరిగింది. జిల్లాలో 177 మత్స్య సహకార సంఘాలు ఉండగా 12 వేల మంది సభ్యులు ప్రత్యక్షంగా పరోక్షంగా 1 లక్ష 80వేల మత్స్యకార కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న విషయాన్ని ఎమ్మెల్యేకు వివరించడం జరిగింది. జిల్లాలో ఉన్న 1076 చెరువులలో దాదాపు 15 నుంచి 20 కోట్ల నష్టం, చేపలు కిందికి వెళ్లిపోవటం వల్ల జరిగిన విషయన్ని కూడా ఎమ్మెల్యేకు వివరించడం జరిగింది. దీనిపై సమగ్ర నివేదికను తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాసులు ముదిరాజ్ ఎమ్మెల్యేకు అందజేశారు. ఎమ్మెల్యే తనవంతు పూర్తిగా సహకారం అందజేస్తానని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి జిల్లాలో మత్స్యకారులను ఆదుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో దంతాలపల్లి మండలం సోషల్ మీడియా అధ్యక్షులు చిల్ల రామకృష్ణ , పాక ధర్మయ్య, మంద వెంకన్న, ఎంపీటీసీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలి


చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు శుక్రవారం సాయంత్రం మిషన్ భగీరథ సమస్యలపై నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణిలు సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఈసందర్భంగా పటణంలోని 36 వార్డులలో మిషన్ భగీరథ పనులకు సంబంధించిన సమస్యలపై మిషన్ భగీరథ అధికారులతో సమావేశం నిర్వహించి కౌన్సిలర్లతో కలిసి పట్టణంలో జరిగిన మిషన్ భగీరథ పనులకు సంబంధించి వార్డుల వారిగా, జోన్ల వారిగా పరిశీలించి వార్డులలో పెండింగ్ పనులు, పలు సమస్యలపై చర్చించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని పైపులైన్లు వేసిన ప్రాంతాల్లో సిసి రోడ్ కటింగ్ చేసిన చోట్ల సిసి వేసి పూర్తి చేయాలని, స్టాండ్‌పోస్టులు లేనిచోట పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని పైపులైను లీకేజీలు లేకుండా చేయాలని, ఇంటర్ కనెక్షన్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈసమావేశంలో మిషన్ భగీరథ అధికారులు, సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సోమయ్య, ఎండి ఫరీద్ మారినేని వెంకన్న, అజయ్‌సారథిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బోనాల పండుగ ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 9న తొర్రూరు కేంద్రంగా నిర్వహించు బోనాల పండుగకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద బోనాల ఏర్పాట్లను, అన్నారం రోడ్ లోని గోల్కొండ ముత్యాలమ్మ గుడి వద్ద బోనాల ఏర్పాట్లను మండల అభివృద్ధి కమిటీ చైర్మన్, ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణ దాత పోనుగోటి సోమేశ్వరరావు, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సీఐ సత్యనా రాయణ, కమిషనర్ సరస్వతీతో కలిసి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఆటంకాలు లేకుండా బోనాల పండుగను నిర్వహిం చాలన్నారు. మున్సిపల్ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, గుడి దగ్గర భక్తులకు సౌకర్యంగా ఉండేట్లుగా భారీ కేడింగ్, లైటింగ్, డిజె తదితర ఏర్పాట్లను మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తుందన్నారు. .ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు జరిగే విధంగా పోలీస్‌శాఖ బందోబస్తు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్టా స్వామి, కౌన్సిలర్ బుసాని రాము, నాయకులు దొంగరి శంకర్, కర్నే నాగరాజు, బిజ్జల అనిల్, గుండాల నరసయ్య, కుర్ర శ్రీనివాస్, తూర్పాటి రవి, ఆశయ్య, రిటైర్ సిఐ రామస్వామి, ఎర్రోళ్ల ఎల్లయ్య, వీరయ్య, శ్రీను, వార్డ్ ఆఫీసర్లు పట్టాభి,హెల్త్ అసిస్టెంట్ రాజు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవేందర్, వార్డ్ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

అర్హులైన రైతులందరికీ రైతు రుణామాఫీ చేయాలి



నవతెలంగాణ-గార్ల

అర్హులైన రైతులందరికి ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మాఫి చేయాలని ఇల్లందు నియోజకవర్గ మహిళ నాయకురాలు, ఎంపిటీసి గుండెబోయిన నాగమణి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు రైతులపై నిజంగానే ప్రేమ ఉంటే గత నాలుగు సంవత్సరాల క్రితమే రైతు రుణామాఫీ చేసేవారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం చేసిన పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వరంగల్ రైతు డిక్లరేషన్‌కు భయపడి సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రకటన చేశారన్నారు. సీఎం కేసీఆర్ గతంలో రైతులకు ఇచ్చిన ఉచిత ఎరువుల హామీ, పంట భీమా పథకం, వర్షాల కారణంగా పంటలు నష్ట పోయిన రైతులకు ఎకరానికి రూ.20 వేల నష్టపరిహారం ఇస్తామని వాగ్దానం చేసిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో మండల నాయకులు కె.రామకృష్ణ, జి.మోహన్‌రెడ్డి, కె.సత్యనారాయణ రెడ్డి, ఎం.వినోద, సీతారాములు, దేవ్‌సింగ్, నవీన్, వీర్యా తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్స్ యజమానులు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతీ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలోని ఓపెన్ ప్లాట్స్‌కు సంబంధించిన యజమానులు తమ ప్లాట్లలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి సూచించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఓపెన్ ప్లాట్స్ యజమానులు తమ ఖాళీ ప్లాట్లలో నీరు నిలువ ఉండి, చెట్లు పెరిగి దోమలు, ఈగలకు నిలయంగా మారుతాయని కావున ప్రజలకు, ఇరుగుపొరుగు వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున మీ యొక్క ప్లాట్లను చదును చేసుకోవాలన్నారు. లేనిఎడల 2019 మున్సిపల్ చట్టం ప్రకారం ఆయా ప్లాట్ల యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

నేను.. కోరితేనే వచ్చింది వంద పడకల ఆస్పత్రి

నియోజక వర్గ కేంద్రంలో వంద పడకల ఆస్పత్రి మంజూరీ
రాజయ్య వర్సెస్ కడియం పోటాపోటీగా
సోషల్ మీడియాలో పోస్టులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సోషల్‌మీడియా వేదికగా నియోజకవర్గ కేంద్రంలో రాజయ్య వర్సెస్ కడియం మరోమారు పోటాపోటీ ప్రచారం కొనసాగిస్తున్నట్లుగా కనబడుతోంది. ఉదయం సీఎం కేసీఆర్‌ను కలిసి 100 పడకల ఆస్పత్రి మంజూరు కోరగా సాయంత్రమే మంజూరు చేస్తూ జిఓ 432 ద్వారా ఇవ్వడమనేది మామూలు విషయం కాదనీ, ఆఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, స్టేషన్ ఘనుపూర్ ప్రభుత్వ హాస్పిటల్ 30 పడకల నుండి 100 పడకలకు పెంచడం ఎన్నో ఏండ్ల నా కల నెరవేరిందని, స్టేషన్‌ఘనుపూర్‌కి 100 పడకల హాస్పిటల్ మంజూరు కావడం తన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. సీఎం కేసీఆర్ కు నియోజకవర్గం మీద వ్యక్తిగతంగా తనపై ఆశీర్వాదాలు ఉంటాయనడానికి నిదర్శనమే భావనను ఎమ్మెల్యే రాజయ్య వెలిబుచ్చుతున్నారు. నియోజకవర్గ పరిధిలో సోడశపల్లి గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు మంత్రి కేటీఆర్ హజరుకాగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సభా వేదికగా రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గ కేం ద్రాల్లో 100 పడకల ఆస్పత్రి ఉంది. స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాత్రం వంద పడకల ఆస్పత్రి లేదని మంజూరీ చేయాలని విజ్ఞప్తి చేస్తేనే కేటీఆర్ చొరవతో ప్రజారోగ్య అవసరతను గుర్తించి సామాజిక ఆరోగ్య కేంద్రం అప్‌గ్రేడ్ అయిందని కడియం వర్గీయులు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఎన్నికలు సమీ పిస్తున్న తరుణంలో ఒక్కసారిగా మరోమారు చాపకింద నీరులా వర్గపోరు బయటకొస్తుందని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఏదీఏమైనా నియోజకవర్గ కేం ద్రంలో ఏనాడో రావాల్సిన 100 పడకల ఆస్పత్రి ఇప్పటికైనా రావడం పట్ల ప్రజ లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

డిసెంబర్ 1, 2023 నుండి నవంబర్ 30, 2025 వరకు రెండు సంవత్సరాల కాలానికి గాను (2023-2025) జిల్లాలోని 47 షాపులకు ధరఖాస్తులను ఆగస్టు నెల 4 నుండి స్వీకరిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పద్మప్రియ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్లకొండ రోడ్డులోని జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని సూచించారు. జనగామ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో 19, స్టేషన్‌ఘన్‌పూర్ పరిధిలో 15, పాలకుర్తి పరిధిలో 13 దుకాణాలు ఉన్నాయని, రిజర్వు చేయబడ్డ మద్యం దుకాణాలకు ఆయావర్గాలకు చెందిన ప్రజలు, జనరల్ కేటగిరికి కేటాయించిన 28 దుకాణాలకు అన్నివర్గాలకు చెందిన ప్రజలు ధరఖాస్తు చేసుకోవచ్చని పేర్కన్నారు. ధరఖాస్తు ఫారం, రూ.2 లక్షల డిడి, చిన్న సైజు ఫోటోలు 3, స్వీయ ధృవీకరణ ఆధార్ కార్డు, స్వీయ ధృవీకరణ పాన్‌కార్డు, తెలంగాణ ప్రభుత్వంచే జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రం ధరఖాస్తు వెంట జత చేయాలని, ఒక వ్యక్తి ఎన్ని షాపులకైనా ధరఖాస్తు చేసుకోవచ్చని, ఒక వ్యక్తి ఒక షాపుకు ఎన్ని ధరఖాస్తులనైనా సమర్పించవచ్చని, దరఖాస్తుదారుని వయసు (1-08-2023 నాటికి) 21 సంవత్సరాలు నిండి ఉండవలెనని తెలిపారు. వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి షాపుల వారీగా కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతిలో కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి: కలెక్టర్ శశాంక



నవతెలంగాణ- మహబూబాబాద్

రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సాహించేందుకు వివిధ పంటలలో సబ్సీడీపై అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు.శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులతో ఆయిల్‌ఫామ్, రైతుబంధు, రైతుబీమా ఎరువుల స్టాక్ పొజిషన్ వంటి అంశాలపై అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు వివిధ పంటతోటలలో సబ్సిడీ పై ఆయిల్ ఫామ్ పంటలపై, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సీడీలను అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు పంట తోటలపై ఆసక్తి కలిగేందుకు పంట మార్పిడి విధానంపై కలిగే లాభాలను తెలిపేందుకు తగు , సలహా, సూచనలు ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రోత్సహక చర్యలు చేపట్టాలన్నారు. ఇది పంటలు పండించే సమయం కావున ఫామాయిల్ పంటలపై రైతులు ఆసక్తి చూపేవిధంగా వాటి ఉపయోగాన్ని రైతులకు తెలియజేసేలా జిల్లాలో 82 క్లస్టర్‌లలో ప్రతి ఒక్క ఏఈఓ లు చురుకుగా పాల్గొని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ఏడిఎలు క్రింది స్థాయి సిబ్బందితో ఖచ్చితంగా పనిచేపించేందుకు మానిటరింగ్ చేయాలన్నారు. విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎటువంటి పెండింగ్ లేకుండా కొత్తగా పట్టాలు పొందిన రైతుల యొక్క రైతుబీమా దరఖాస్తులను క్లస్టర్ల వారీగా త్వరగా పూర్తి చేయాలన్నారు. రైతుబీమా కొరకు కావలసిన జిరాక్స్ ప్రతుల కొరకు రైతుల యొక్క వివరాల జాబితాను రైతు వేదికలో పొందుపరచి త్వరగా ఆన్‌లైన్ చేయించాలన్నారు ఏదైనా కారణంగా రైతు చనిపోతే రైతుబీమా అందించేందుకు నిర్ణీత సమయంలో అవసరమైన డాక్యుమెంట్లను పూర్తి చేసి త్వరగా ఆన్‌లైన్ చేయాలన్నారు. నెలవారిగా మండలాలలో ఎరువుల కొరత లేకుండా ప్రస్తుతం ఉన్న స్టాక్ పొజిషన్ చూసి మిగతా అవసరమైన ఎరువులను సొసైటీల ద్వారా రైతులకు అందించేందుకు నివేదికలు తయారు చేసి వాటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఛత్రు నాయక్, హార్టీ కల్చర్ అధికారి సూర్యనారాయణ, ఎడిఏలు, వివిధ మండలాల అగ్రికల్చర్ అధికారులు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



అరెస్ట్‌లతో ఉద్యమాలను ఆపలేరు
సీపీఎం, సీఐటియూ ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు

నవతెలంగాణ-జనగామ

క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని ఉద్యోగ కార్మికుల సీఐటియూ , సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చేపట్టిన చలో పాలకుర్తి కార్యక్రమాన్ని అడ్డుకోవాలని పోలీసులు ప్రజాసంఘాల, సీఐటియూ, సీపీఎం నాయకులను జనగామ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లోపెట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ, సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు బూడిద గోపి బొట్ల శ్రీనివాస్ మాటాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. కార్మికులపై ప్రభుత్వం చేస్తున్న తీవ్ర నిర్బంధాన్ని వారు ఖండించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ప్రజలకు సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు, మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్లలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్‌లలో పనిచేస్తున్న ఫస్ట్ అండ్ సెకండ్ ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న మరొక ముఖ్యమైన కార్యక్రమం మిషన్ భగీరథ దేవాదుల నీటి పారుదల ప్రోగ్రామ్స్‌ను పంప్‌హౌస్‌లో ఉండే పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, తక్షణమే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజయేందర్, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు సిహెచ్. మల్లాచారి, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ నాయకులు స్వప్న, అనిత రాజకుమారి, బి.అనిత, కె.స్వరూప దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికులు కొత్తపెల్లి రవి, గంట శ్రీనివాస్, కురుసం బాబు, మాలోతు శంకర్, పోలేపాక బాబు, ప్రవీణ్ తదితరులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. అనంతరం జనగామ సిఐ ఎల్లబోయిన శ్రీనివాస్ అరెస్ట్ అయిన వారిని సొంత పూచీకత్తుపైన విడుదల చేశారు.

రాజకీయ పార్టీలు అభిప్రాయాలు చెప్పాలి : కలెక్టర్



నవతెలంగాణ- జనగామకలెక్టరేట్

జిల్లాలో పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లు, మార్పులు, చేర్పులపై రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తెలుపాలని కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఇన్‌ఛార్జ్ అదనపు కలెక్టర్ సుహాసినిలతో కలిసి కలెక్టర్ జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ బూత్‌ల మార్పులు, చేర్పులపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే పోలింగ్ బూత్‌ల విషయంలో మార్పులు, చేర్పులు బూత్ లెవెల్ ఏజెంట్ల వివరాలు తెలుపాలని సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రావెల రవి, బుచ్చిరెడ్డి, సోమయ్య, డి.శ్రీనివాస్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టు స్టే పై హర్షం

సత్తుపల్లి కోఆర్డినేటర్ వడ్లమూడి సురేష్

నవతెలంగాణ-బయ్యారం

సూరత్ కోర్టు రాహుల్ గాంధీపై ఇచ్చిన లోకసభ సభ్యత్వ రద్దు రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సత్తుపల్లి నియోజకవర్గ కో-ఆర్డినేటర్, మాజీ మండల అధ్యక్షుడు వడ్లమూడి సురేష్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టులో రాహుల్ గాంధీకి ఊరట లభించడం ఎంతో హర్షణీయమైన విషయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సీతారామయ్య, తీగల వెంకటయ్య, సిద్దార్థ, శివ భారత్, రవి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మణిపూర్‌లో శాంతిభద్రతలు కాపాడి మహిళలకు రక్షణ కల్పిం చాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నెల్లుట్ల కాచం కృష్ణమూర్తినగర్ భూ పోరాట కేంద్రంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్‌లో మహిళల పరిస్థితి పై సదస్సు నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి.హైమావతిలు పాల్గొని మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 ఏండ్ల కాలంలో భారత్ వెలిగిపోతోందని నరేంద్ర మోడీ గొంతు చించుకొని అరుస్తున్నారని మోదీని విమర్శించిన వారు సోషల్ మీడియా ద్వారా మొన్న బూతులు, మహిళలపై జరిగిన నీచమైన దాడి పై మాత్రం ప్రధాన మంత్రి నోరు విప్పడం లేదన్నారు. మణిపూర్ ఘటనపై పార్లమెంట్‌లో గగ్గోలు పెట్టిన మోడీ మాత్రం నోరు విప్పడం లేదన్నారు ప్రతినిత్యం భేటీ బచావో బేటి పడావో అని వినసంపైన మాటలు చెప్పే మోడీకి దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై జరిగే అత్యాచారాలు, మర్డర్లు మానభంగాలు కనిపించడం లేదన్నారు. ఈసదస్సులో జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇవి అహల్య, ఎండీ. షబానా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత సహాయ కార్యదర్శి మోకు భవాని జిల్లా కమిటీ సభ్యులు పందిళ్ల కళ్యాణి, పొన్నాల ఉమా, కొండ వరలక్ష్మి, దైద రాములమ్మ, బూడిద అంజమ్మ గౌస్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యం గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నాను

సర్పంచ్ మల్లవరం దివ్యఅరవింద్‌రెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

నిత్యం తాను గ్రామ అభివృద్ధికి పడుతున్నానని రాబోయే రోజుల్లో కూడా తన ప్రాణం ఉన్నంతవరకు కృషి చేస్తానని మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మల్లవరం దివ్య అరవింద్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె గ్రామంలోని సిద్దేశ్వర శాలివాహన సంఘం కమ్యూనిటీ భవనానికి 150 గజాల భూమిని ఉచితంగా అందించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చానన్నారు. గ్రామంలో సిసిరోడ్లు, కరెంటు సమస్యలు, పనులు చేపట్టామని తెలిపారు. ఈసందర్భంగా సొసైటీ సభ్యులు సర్పంచ్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జనగామ మున్సిపల్ కౌన్సిలర్ మల్లవరం రవీందర్‌రెడ్డి, సొసైటీ సభ్యులు దామెర కృష్ణమూర్తి, చంద్రయ్య, సత్తయ్య నరసింహులు, నాగరాజు, సుమన్, నాంపల్లి నరసయ్య, లక్ష్మయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

సముద్రాలలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని సముద్రాల గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ గుండె విమలనర్సయ్య, ఎంపిటిసి పడిశాల సుగుణవెంకటేష్ లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సహకారంతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.2కోట్ల10లక్షల నిధులతో ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈమేరకు ఎమ్మెల్యే ఆదేశాలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఓరుగంటి శ్రీనివాస్, వార్డు సభ్యులు వీరగోని గణేష్, బాస్కుల మేరీ ప్రశాంత్, గుండె ఎల్లయ్య, కట్ల రాజు, రమ్యక్రిష్ణ, బాస్కుల అశోక్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మ పార్థీవదేహం మమతా మెడికల్ కళాశాలకు అప్పగింత



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రానికి చెందిన గంజి సీతమ్మ(88) గురువారం అనా రోగ్యంతో మరణించారు. సీతమ్మ పార్థీవదేహాన్ని కుమారులు గంజి ఈశ్వ ర్‌లింగం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంక టనారాయణ, కుమార్తెలు సూర్యకళ, మనెమ్మలు కలిసి అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం ఖమ్మంలోని మమత మెడికల్ కళాశాలకు అప్పగించారు. మెడికల్ కళాశాల విద్యార్థులకు రిసెర్చ్ చేసేందుకు అవకాశం కల్పించేందుకు తమ తల్లి సీతమ్మ మృతదేహాన్ని మెడి కల్ కళాశాలకు అందించడం జరిగి ందని ఇది మాకుటుంబ సభ్యులు, బంధువులకు ఎంతో గర్వంగా భావి స్తున్నామని సీతమ్మ కుమారుడు, నేత్ర నిధి రాష్ట్ర అధ్యక్షులు గంజి ఈశ్వర్ లిం గం తెలిపారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



నవతెలంగాణ-పెద్దవంగర

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జేఏసీ మండల కన్వీనర్, సీఐటీయూ మండల అధ్యక్షుడు కసరబోయిన కుమారస్వామి అన్నారు. జీపీ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, జీవో 51 రద్దు తదితర డిమాండ్లపై కార్మికులు సుమారు నెల రోజులుగా సమ్మె చేయడం తెలిసిందే. ఈసమ్మెలో భాగంగా నేడు ఛలో మంత్రి ఎర్రబెల్లి క్యాంపు కార్యాలయం పాలకుర్తి ముట్టడికి జీపీ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈనేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి జీపీ కార్మిక సం ఘాల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనం తరం సొంత పూచీకత్తుపై నాయ కులను విడుదల చేశారు. ఈసం దర్భంగా కుమారస్వామి మాట్లా డుతూ.. జీపీ కార్మిక సంఘాల నాయ కులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈఅక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని, ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయ పరమైన డిమాండ్లను తక్షణమే పరిష్క రించాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో గిరగాని రామస్వామి, చేత పరుశురాములు, కోట శ్రీకాంత్, తొగరు మధు కర్, ఎండీ పాషా, కాసాని అశోక్, పాల వెంకట సోములు, జాటోత్ సుమన్, రవి, సతీష్, ఎడవల్లి ఎల్లప్పా తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
శనివారం 5 ఆగస్టు 2023

పట్ట పగలే పర్వతగిరిలో చోరీ

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని హై స్కూల్ సమీపంలో కొంగ భాస్కర్ అనే వ్యక్తి ఇంట్లో పట్టపగలే శుక్రవారం మధ్యాహ్నం దొంగతనం జరిగింది. భాస్కర్ బస్టాండ్ దగ్గర మెడికల్ షాప్ నిర్వహిస్తూ ఉంటాడు. హై స్కూల్ సమీపంలో నివాసం ఉండడానికి ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. రోజు ఉదయం ఇంట్లో పనులు ముగించుకొని భార్యాభర్తలు ఇద్దరు మెడికల్ షాపు చూసుకునేందుకు షాపు వద్దకు వెళ్లేవారు. ఈ క్రమంలో శుక్రవారం ఇంటికి తాళం వేసి షాపుకు వెళ్లడంతో మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. బీరువాలో దాచిన సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు, 80 వేల నగదు దొంగిలించికెళ్లారని భాస్కర్ , మౌనిక విలపిస్తూ తెలిపారు.



వరద బాధితులకు 'మాంగళ్య' చీరల పంపిణీ

దాతృత్వం చాటిన చైర్మన్ కాసం నమఃశ్శివాయ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరదల వలన సమస్తము కోల్పోయిన అభాగ్యులకు తమ వంతు సహాయంగా మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు మాంగళ్య షాపింగ్ మాల్ చైర్మన్ కాసం నమశ్శివాయ అన్నారు శుక్రవారం రోజున మేడారంలోని కన్నెపల్లి ఊరటం గ్రామాలలో పర్యటించి బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి 1500 చీరలు పంపిణీ చేసినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో డాక్టర్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి మగస్ యాడ్స్ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతినగర్‌లో ఉచిత మెగావైద్య శిబిరం

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సీహెచ్.రంగయ్య



నవతెలంగాణ-మట్టెవాడ

వరదల కారణంగా అనారోగ్యం పాలు అయ్యి ఇబ్బందులు పడుతున్న ప్రగతి నగర్ వాసులకు సీపీఎం రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు శుక్రవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి సీపీఎం పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతమల్ల రంగయ్య పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించి ప్రజలకు ఔషధాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మాధవ హాస్పిటల్ శంబునిపేట డా రాజగోపాల్ లయన్స్‌క్లబ్ సహకారంతో నిరుపేదలైన్ ప్రగతినగర్ (జక్కలొద్ది)లో నివాసం ఉంటున్న ప్రజలకు ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం సంతోష దయకమని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో డా రాజగోపాల్ నిరుపేదలకు మెగా హెల్త్ క్యాంపులను ఏర్పాటుచేసి వైద్య పరీక్షలతో పాటు మందులను కూడా ఉచితంగా అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతుసాగర్ మాట్లాడుతూ తినడానికి తిండి లేని స్థితిలో గుడిసెలు వేసుకొని జీవనము సాగిస్తున్న పేద ప్రజలకు శుక్రవారం మాధవ ఆసుపత్రి మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి సుమారు 570 మందికి ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు మందులను పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంచి మనసుతో ప్రజల దగ్గరికి వచ్చి ఉచితంగా వైద్యం చేసినందుకు ప్రజల కళ్ళలో నుండి ఆనంద భాష్పాలు వెదజల్లాయి అన్నారు.

డాక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ రాబోయేరోజుల్లో నగరంలోని నిరుపేదల కోసం మరిన్ని కార్పొరేట్ స్థాయి వైద్యంతో ముందుకు వచ్చి ఉచిత మెగా క్యాంపులను ఏర్పాటు చేస్తమన్నారు ఈరోజు జక్కలొద్దిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేద వారికి వైద్య పరీక్షలతో పాటు మందులను పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు . ఇందులో భాగంగా మాధవ హాస్పిటల్ , పర్నిక దంత వైద్యశాల డాక్టర్ జంగా రాజేంద్ర ప్రసాద్రెడ్డి, లయన్స్ క్లబ్ బందని సిపిఎం నాయకులు అభినందించారు. సాగర్ మాట్లాడుతూ మాధవ ఆసుపత్రిలో తక్కువ ధరలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యబృందంతో పాటు సిబ్బంది లయన్ క్లబ్ తరుపున చలమల సత్యనారాయణ, వల్లకొండ జగన్నాదం, వలపదాసు కష్ణ, సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు గణేపాక ఓదెలు మాలోతు ప్రత్యూష మీడియా ఇంచార్జ్ గజ్జ చందు శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ కుడితాడి అనిత రాజు అన్నారు. శుక్రవారం తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా, మండలంలోని చింతలపల్లి గ్రామంలో అంగన్వాడి కార్యకర్త సుఖినేమాలతి ఆధ్వర్యంలో, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆహారముతో, న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్, ఉప సర్పంచ్ సంతాజీ. అంగన్వాడి ఆశ వర్కర్ సౌందర్య తదితరులు ఉన్నారు.

నాసిరకం చక్రాలతో విరిగిన ద్విచక్ర వాహనం

ములుగు రోడ్డులోని హోండా షోరూం లో బయటపడ్డ డొల్లతనం



నవతెలంగాణ-మట్టెవాడ

కోట్లు ఖర్చుపెట్టి ప్రకటనలు గుప్పిస్తూ ద్విచక్ర వాహనదారులను ఆకట్టుకుంటూ వినియోగదారులను ఆకర్షిస్తున్న ద్విచక్ర వాహనం తయారీలో నాసిరకం శుక్రవారం బట్టబయలైంది. కొత్త బండి కొనుక్కున్న సంతోషం కొన్ని గంటలైనా నిలబడకపోవడంతో వినియోగదారునికి ఆవేదనే మిగిలింది. ఇదేందని షోరూం నిర్వాహకులను నిలదీస్తే తాగేసి గుంతల రోడ్లో ఇష్టం వచ్చినట్లు తోలుతే ఇరగదా అని నిర్వాహకులు తెగేసి బెదిరిస్తూ చెప్పడంతో వినియోగదారుడు కంగుతిని మీడియా ముందు తన గోడును వెళ్ళబోసుకున్నాడు వివరాల్లోకి వెళితేహన్మకొండ జిల్లా కేంద్రంలో ని ములుగు ఎక్స్ రోడ్ సమీపంలో ఉన్న నాగార్జున హోండా యాజమాన్యం వద్ద ఈనెల 2న మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన చిల్లా సాలయ్య , తన భార్య సంధ్య పేరు నూతన షైన్ 125 ఎస్‌పీ అడ్వాన్స్ నూతన ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశాడు. కొన్న వెంటనే బైకును తీసుకొని తన గ్రామానికి వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం వెనుక అల్లైవిల్స్ చివర పెచ్చులు ఊడిపోయి బండి ఒక్కసారిగా కుదుపుకు గురి అవడంతో దిగి చూసుకున్న అతను ఒక్కసారిగా షాక్ గురయ్యాడు నూతన వాహనం ఇలా విరిగిపోవడం ఏంటని కంగారుపడుతూ సిబ్బందికి తెలియజేయగా వారు పట్టించుకోకపోవడంతో ఆటో కట్టించుకొని ద్విచక్ర వాహనాన్ని అందులో వేసుకొని పోచం మైదాన్ లోని హెూండా షైన్ సర్వీస్ పాయింట్ కు వెళ్లగా షోరూమ్ కి పంపించారు.

అక్కడికి వెళ్లిన వారు ఇది వారెంట్ కి రాదని మీరు తాగి నడిపి ముగ్గురేసి వెళ్లి గోతుల్లో దించి ఉంటారని ఇష్టం వచ్చినట్లు అనడంతో తమకు న్యాయం చేయాలని బాధితులు విలేకరులతో గోడును వెళ్ళబోసుకున్నాడు. నాసిరకం బండి తీసుకొని నాణ్యతతో కూడిన నూతన బండి ఇచ్చే వరకు ఇక్కడి నుండి పోయాది లేదు అని షో రూమ్ లోకి ఎవరిని పోనివ్వకుండా బయటకి రాకుండ బయట భీష్మంచుకొని కూర్చున్నాడు. అలాగే కొనకముందు ఎన్నో మాయమాటలు చెప్పి నాసిరకం బండి గురించి అడుగుతే నెపం కొన్న వినియోగదారునిపై నెట్టుతున్నారని నాతో నాణ్యత లేని ద్విచక్ర వాహనాన్ని కొనిపించి మోసం చేసిన యాజమాన్యం పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశాడు

బాధిత గీత కార్మికుడికి చెక్ పంపిణీ

నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన పోగాకు వెంకటేశ్వర్లు గౌడ్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి గాయపడ్డాడు. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ కమిటీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేషం గౌడ్, కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ దష్టికి సమాచారం అందించింది. ఈ క్రమంలో హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మంజూరు చేసిన 15 వేల రూపాయల చెక్కును కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ శుక్రవారం వరంగల్ లో అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు వృత్తి నిర్వహణలో ప్రమాదాలు నివారించడానికి త్వరలో సేఫ్టీ మోకులు అందించడం జరుగుతుందన్నారు.ప్రమాద రహిత గీత వత్తి నిర్వహనే ప్రభుత్వ లక్ష్యం అని రవికుమార్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రాగుల సిద్ధి రాములు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్, రాష్ట్రనాయకులు రాగులకిరణ్ కుమార్‌గౌడ్, మండరామారావుగౌడ్, ముంజ రాజేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు విద్యా నైపుణ్యాలను పెంపొందించాలి

వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం బిక్షపతి



నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యానైపుణ్యాలను ఉపాధ్యాయులు పెంపొందించాలని వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం బిక్షపతి అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నోడల్ అధికారి ఆడప సురేందర్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమానికి జెడ్పీటీసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం సూచించిన మేరకు ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సంపూర్తిగా నెరవేర్చేందుకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేందుకే ప్రభుత్వం కొన్ని నిబంధనలను ప్రవేశపెట్టిందని అన్నారు. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ దీటుగా అభివద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మనబడి మన బాధ్యత కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేయడం జరుగుతుందన్నారు.

ఎంఈఓ నోముల రంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ద్వారా ప్రాథమిక స్థాయి విద్యార్థులు, మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడంకోసం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తోందన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న తొలిమెట్టు 2.0 శిక్షణా తరగతులను ఎంఈఓ నోముల రంగయ్య పరిశీలించారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ జిల్లాలో ఒకటి నుంచి ఐదో తరగతికి బోధిస్తున్న ఉపాధ్యాయులు తొలిమెట్టు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే విధంగా సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు.

నోడల్ అధికారి ఆడప సురేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న ప్రతిభ, సామర్థ్యాలను వెలికితీయడానికి ఉపాధ్యాయులు విద్యార్థులతో పరస్పరం చర్చించుకుని నేర్చుకునే పద్ధతిని అలవరచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ పరిపూర్ణాచారి, నరసింగరావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలను ఆదుకోవడమే ఎంజీఎఫ్ లక్ష్యం



నవతెలంగాణ-ధర్మసాగర్

అనాథ పిల్లలను ఆదుకోవడమే ఎంజీఎఫ్ లక్ష్యం అని వాకర్స్ ఇంటర్ నేషనల్ 303 సిఆర్ తడక కుమార స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని కరుణపురం గ్రామంలో ఉన్నటువంటి లిటిల్ ఫ్లవర్ డఫ్ అండ్ డమ్ పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థులకు ఎంజిఎఫ్ (మహాత్మాగాంధీ ఫెలోషిప్) వారి ఆర్థిక సహాయంతో ఆర్టీసీ వరంగల్-1 డిపో సిబ్బంది సమక్షంలో వాకర్స్ ఇంటర్నేషనల్ 303 ఆర్‌సి తడక కుమారస్వామి సారథ్యంలో ఉచిత బస్ పాసులను ఒక సంవత్సరం పాటు రాష్ట్రమంతటా ఉచితంగా ప్రయాణించే వీలు కలిగినటువంటి ఉచిత బస్‌పాసులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ అనాథలకు, నిరుపేదలకు నిస్సహాయులు, సేవచేయుటలో ముందంజలో ఉంటామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో చేయడానికి మా సంస్థ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంజీఎఫ్ కార్యదర్శి బూర రామచందర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఉపేందర్ రెడ్డి, చక్రపాణి, పీజీ డబ్ల్యూఏ అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, వీరన్న, మహేందర్, శ్యామ్, స్కూల్ ప్రిన్సిపాల్, వి ద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీచైర్మన్‌లకు టీఎన్జీవోస్ ల సన్మానం



నవతెలంగాణ-సుబేదారి

పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షినిరాకేష్‌లు హన్మకొండ జిల్లా టీఎన్‌జీఓస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ గృహానికి రాగా వారిని ఆకులరాజేందర్ దంపతులు, సంఘం జిల్లా బాధ్యులు వారికి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోనాల మాధవి, టీఎన్‌జీఓస్ జిల్లా కార్యదర్శి బైరిసోమయ్య ,అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్, లక్ష్మీ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూతకై తరలిన సీపీఐ నేతలు



నవతెలంగాణ-హన్మకొండ

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరద బాధితులకు సహాయాన్ని అందించేందుకు సిపిఐ నాయకులు తరలి వెళ్లారు. సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో సేకరించిన దుప్పట్లు, బట్టలు, బియ్యం తదితర వస్తువులను అందజేయుటకు శుక్రవారం హనుమకొండ నుండి సిపిఐ నాయకులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం నుండి బయలుదేరిన నిత్యావసర వస్తువులతో కూడిన వాహనాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు,వరదల వల్ల ములుగు జిల్లా కొండాయి తదితర గ్రామాలతో పాటు భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి గ్రామాల్లో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.అక్కడి ప్రజలను ఆదుకునేందుకు తమ శాయశక్తులా బియ్యం,దుప్పట్లు,బట్టలు అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి,జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎలేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మునగాల బిక్షపతి, నకీర్త ఓదెలు,మాలోతు శంకర్,రాసమల్ల దీన, కుమార్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన సీఐ సార్ల రాజు

ఆత్మహత్యయత్నానికి పాల్పడిన మహిళను రక్షించిన పోలీసులు

చికిత్స నిమిత్తం ఆసుపత్రి తరలింపు



నవతెలంగాణ-కాజీపేట

విధి నిర్వహణలో భాగంగా కాజీపేట సిఐ సార్ల రాజు పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డేపల్లి చెరువు కట్ట వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గుర్తు తెలియని మహిళను చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుండగా అట్టి విషయాన్ని గమనించిన సీఐ సార్ల రాజు మానవత్వాన్ని చాటి యువతని రక్షించిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఆయన తెలిపిన పూర్తి వివరాల మేరకు గన్ మెన్ కమలాకర్, డ్రైవర్ రంజిత్ లతో కలిసి కాజీపేట ఏరియాలో పెట్రోలింగ్ చేయుచూ, సాయంత్రం అందాజా 5:30 గంటలకు వడ్డేపల్లి చెరువు వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా అట్టి చెరువు వద్ద ఒక వివాహిత చూస్తుండగానే వడ్డేపల్లి చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నం చేయగా, వెంటనే తాము గన్మెన్ కమలాకర్, డ్రైవర్ రంజిత్ లు ప్రక్కనే ఉన్న ఇద్దరు వ్యక్తులు హపావత్ దయాకర్, బానోత్ రాజేందర్ ల సహాయంతో చెరువులోకి దూకిన అట్టి వివాహితను కాపాడడం జరిగిందనీ,అనంతరం 108 కు ఫోన్ చేసి చికిత్స నిమిత్తం ఎంజీఎం వరంగల్ హాస్పటల్ కు తరలించడం జరిగిందన్నారు. అనంతరం ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన మహిళ పేరు రాచకొండ అర్చన 35, గృహిణి, భర్త రవి, హనుమకొండ కిషన్ పురకు చెందిన మహిళగా తెలిసిందని, ఆత్మహత్యయత్నం చేసుకోవడానికి గల కారణం తెలియాల్సి ఉందన్నారు. మానవత్వాన్ని చాటి మహిళను రక్షించిన సీఐ సార్ల రాజును, పోలీసులను స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

ఏఎన్ఎంల ముందస్తు అరెస్ట్‌లతో నిరసనలు







నవతెలంగాణ-ధర్మసాగర్

ఏఎన్ఎం ల అక్రమ అరెస్టులు సరికాదని కాంట్రాక్ట్ ఏఎన్ఎం ల మండల అధ్యక్షురాలు ముక్కె రరమాదేవి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు ఏఎన్ఎం లను క్రమబద్ధీకరించాలంటూ హైదరాబాదులో చేపట్టిన ధర్నాకు మద్దతుగా శుక్రవారం బయలుదేరిన కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను ధర్మసాగర్ పోలీసులు ఉదయం 5 గంటలకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఇప్పటికైనా కేసీఆర్ కాంట్రాక్ట్ ఎ ఎన్ఎంల సేవలను గుర్తించి ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు చొరవ తీసుకొని మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని కోరుకుంటున్నామన్నారు. సమ్మెకు మద్దతుగా అరెస్ట్ అయిన వారిలో ఏఎన్ఎంలు గంగారపు ప్రశాంతి, బొడ్డు సుజాత, కర్నారపు కోమలమ్మ, తీగల రజిత, మునిగాల రజిత, కూకట్ల అంజమ్మ అడ్డగట్ల రమ్యశ్రీ, డెక్క అరుణ, రెడ్డబోయిన స్వప్న , నైట్ వాచ్ మెన్ బొడ్డు చిరంజీవి తదితరులు ఉన్నారు.

కమలాపూర్ : నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లు, అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా అందులో భాగంగా శుక్రవారం కమలాపూర్ మండల పరిధిలో పనిచేస్తున్న డాక్టర్లను, ఏఎన్ఎం లను ,డాటా ఎంట్రీ ఆపరేటర్‌ను, మిగతా ఎన్హెచ్ఎం, సిబ్బందిని ముందస్తుగా అరెస్టు చేసి కమలాపూర్ పోలీస్ స్టేషన్ కు, తరలించారు. అనంతరం వారుమాట్లాడుతూ మేము చేసే పనికి, మా సమస్యలకు పరిష్కారం చూపమని ప్రభుత్వాన్ని అడిగేందుకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మమ్మల్ని ముందస్తుగా, అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామికమన్నారు. ఈ ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నా మని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో డాక్టర్ కుమారస్వామి, శివ, బోయిని సురేందర్, ఏఎన్ఎ సరస్వతి, జమున, దేవేంద్రమ్మ, లావణ్య, ఎన్‌హెచ్ఎం, వర్కర్ లావణ్య తదితరులు ఉన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. రెండవ ఏఎన్ఎంలు తమను రెగ్యులరైజ్ చేయాలని, వయస్సు సడలింపు చేయాలని, పలు డిమాండ్లతో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరగా పోలీసులు ముందస్తుగా ఏఎన్ఎంలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. మధ్యాహ్నం మూడున్నర వరకు పోలీసుల అదుపులో ఉంచుకొని సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

వీరిలో ఏఎన్ఎంలు సాంబలక్ష్మి, సునీత, స్వరూప, రజిని, నిర్మల, మమత, శ్రావణి, సిబ్బంది నిర్మల, సారంగం ఉన్నారు.

కాజీపేట : మెడికల్ హ్యాండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేయుచున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని శుక్రవారం ఉద్యోగులు అసెంబ్లీని ముట్టడించాలని ఉద్దేశంతో వెళుతున్నారని ముందస్తుగా మడికొండ పోలీసులు, స్టేషన్ పరిధిలోని ఉద్యోగులను మడికొండ సిఐ వేణు ఉత్తర్వుల మేరకు అరెస్టు చేయడం జరిగిందని ఎస్సై దివ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేలేరు : వేలేరు ప్రాథమికఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సెకండ్ ఎఎన్ఎం లను ఎస్ఐ హరిత ముందస్తు అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించని ప్రభుత్వ తీరు సరికాదని అరెస్ట్ లతో తమ ఉద్యమాన్ని అణచలేరన్నారు.

ప్రభుత్వం తక్షణమే తమ డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేసారు. అరెస్టయిన వారిలో కె కణకమ్మ, ఎస్ ఏస్తేరా, లత, పూమాదేవి, శ్యామలారాణి తదితరులు ఉన్నారు.

రైతు రుణమాఫీ అంతా బూటకం

నవతెలంగాణ-వర్ధన్నపేట

రైతులకు రుణమాఫీ చేస్తున్నామంటూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, వారి సహచర మంత్రులు చెప్పిన మాటలు అంతా బూటకమని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కొందరి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు అర్థమయ్యే విధంగా విధి విధానాలు ఎందుకు చెప్పలేదనీ విమర్శించారు. 2018 లో లక్ష రూపాయలు అప్పు తీసుకున్న రైతు ఇప్పటికీ బ్యాంకులకు ఎంత మిత్తి చెల్లించుకొంటూ వచ్చారో అది రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. ఒకసారి అప్పును రెన్యువల్ చేసుకున్న తర్వాత వీరి నిబంధనలో ఆ అప్పు ఉండదని రైతులకు తెలియజేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గానీ ముఖ్యమంత్రి కేసీఆర్ చంద్రశేఖర రావు , మంత్రులు, ఎమ్మెల్యేలు రైతులకు వివరించే విధంగా చెప్పారా అని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి రైతులు చెల్లించిన మిత్తి డబ్బులు రైతుల ఖాతాల్లో బ్యాంకులు లేదా రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందో తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాట చెప్పిన విధంగా రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతులు చాలామంది వాటిని రెన్యువల్ చేసుకుంటూ మిత్తి చెల్లించుకుంటూ వచ్చారు ఇప్పుడు రుణమాఫీ చేస్తున్నమని చెప్పడం వల్ల రైతులకు ఏ విధంగా లాభం చేకూరుతుందో ప్రభుత్వం వివరించి చెప్పాలి అలా కాకుండా విడతల వారీగా బ్యాంకులకు రుణమాఫీ డబ్బులు చెల్లిస్తామని చెప్పి వచ్చే ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ప్రజలు , రైతులు గట్టిగా సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని కుందూరు మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని 2018 ముందు రైతులు ఎంతమంది ఎంత అప్పు తీసుకున్నారు వారందరికీ రుణమాఫీ చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని ల్యాబర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాకర్ల వీరస్వామి తండ్రి కాకర్ల పరశురాములు అనారోగ్యంతో మరణించగా బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు కక్కర్ల పరశురాములు మృతదేహానికి ఎంపీపీ అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామిలు పూలమాలవేసి నివాళులర్పించారు. వేరే స్వామి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీచొప్పరి సోమలక్ష్మి సోమయ్య, ,ఎంపీటీసీ అన్నంనేని ఉమా యతిరాజారావు, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు సూరారపు నిరంజన్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుడికందుల రాజు,ఆరూరి సూర్యం, చిలుముల్ల రవి,కాకర్ల ఎల్లయ్య, ఎస్సీసెల్ గ్రామ శాఖ అధ్యక్షులు బడితపురం ఉపేందర్ ,సుధాకర్, సోమన్న గంగయ్య, సమ్మయ్యలి తదితరులు పాల్గొన్నారు.

కేఆర్ నాగరాజుకు పద్మ ఘన స్వాగతం



నవతెలంగాణ-పర్వతగిరి

మాజీ డిసిపి నాగరాజు కాంగ్రెస్ పార్టీలో చేరిక సందర్భంగా శుక్రవారం టి పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నేతత్వంలో ఢిల్లీకి వెళ్లి మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి తిరిగి హైదరాబాద్ కు తిరిగి వస్తున్న నేపథ్యం లో విమానాశ్రయం లో నాగరాజును వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ యాదవ్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు.

విద్యార్థులకు కంపాస్ బాక్స్‌ల పంపిణీ



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బగ్గరపు రామకష్ణ సహకారంతో వల్లకుంట శిల్ప ఆధ్వర్యంలో శుక్రవారం 238 మంది విద్యార్థులకు కంపాక్స్ బాక్స్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి రామ కిషన్ రాజు హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల అభివృద్ధి కొరకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మామిడాల రాజేంద్రం, ఉపాధ్యాయులు పద్మావతి, నరసింహారావు, శైలజ, వీరస్వామి, శ్రీనివాసరావు, వనిత, నరసయ్య, బాలు, శ్రీలత, జ్యోతి కుమారి, రాణి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో వ్యవసాయ భూముల్లో ఇసుక మేటలు

నవతెలంగాణ-పర్వతగిరి


ఇటీవల గత వారం రోజులు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని బూరుగుమళ్ళ గ్రామంలో ఊర చెరువు శివారులోని ఆయకట్టు భూములు ఇసుక మేటలు గా మారాయి. దీంతో సుమారుగా 20 ఎకరాల్లో వరిపంట నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు.పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

బహుజన విద్యార్థి గర్జనను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

హనుమకొండ పట్టణంలోని పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఈ నెల 8న నిర్వహించనున్న బహుజన విద్యార్థి గర్జన కార్యక్రమానికి విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని స్వేరో స్టూడెంట్ యూనియన్ నాయకులు మారపల్లి మనోజ్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బహుజన విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి, తరతరాల బానిసత్వానికి చరమగీతం పాడడానికి, హాస్టల్లో విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ శక్తులను తరిమి కొట్టడానికి బహుజన విద్యార్థి గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల విద్యార్థులు హలో బహుజన ఛలో విద్యార్థి గర్జనసభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని మనోజ్ కోరారు.

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన



నవతెలంగాణ-నడికూడ

కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన సూచనల మేరకు నడికూడ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లవుడియా హేమానాయక్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన సదస్సు ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రం ప్రదర్శన వాహనం ద్వారా మండలంలోని రాయపర్తి, పులిగిల్ల వరికోల్ గ్రామాలలో వివిధ పోలింగ్ స్టేషనులకు వెళ్లి ప్రజలతో ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఓటర్లు పాల్గొని వారి ఓటును ఏ విధంగా వేయాలో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్‌లైన్ పోస్టుల భర్తీపై అభ్యంతరాలు స్వీకరణ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్లోని సంక్షేమ జిల్లా సంక్షేమ శాఖ వరంగల్ లోని చైల్డ్ లైన్ సంబంధించిన ఔట్‌సోర్సింగ్ బేసిక్స్ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకున్నటు వంటి అభ్యర్థులు విద్యా అర్హతలను, స్థానికతను, అనుభవమును బట్టి జిల్లా సంక్షేమ కార్యాలయంలోని నోటీసుబోర్డుపైన ప్రదర్శించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద పేర్కొన్నారు. ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ట్లయితే ఆగస్టు 5 నుండి 7వరకు జిల్లా సంక్షేమ కార్యాలయంలో అభ్యర్థుల అభ్యంతరాలు స్వీకరించబడుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 8న వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో షార్ట్ లిస్టెడ్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిడంచడం జరుగుందని తెలిపారు.

సీఐ శ్రీనివాస్‌పై హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

జులై 29 న పోతన నగర్ లో బీజేపీ కార్యకర్తలు ఏషబోయిన పురుషోత్తం, అలకుంట అనిల్ లను సీఐ ముస్కే శ్రీనివాస్ చెయ్యి చేసుకొని, దుర్భాషలాడిన విషయమై శుక్రవారం రోజున హైదరాబాద్లోని మానవ హక్కుల కమిషన్ లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ క్రాంతి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట వ్యతిరేకంగా కేవలం పోలీస్ యూనిఫాం ను అడ్డుపెట్టుకొని అధికార పార్టీ నాయకుల ఆదేశాల మేరకు బిజెపి పార్టీ కార్యకర్తల పై చేసిన దాడికి సీఐ శ్రీనివాస్ శిక్ష అనుభవించక తప్పదు అని రాష్ట్ర, జాతీయ మానవ హక్కుల కమిషన్ తో, బీసీ కమిషన్ ను కూడా ఆశ్రయిస్తామని సిఐని వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, రాష్ట్ర ప్రభుత్వం బిజెపి కార్యకర్తల పై చేసిన దాడిని న్యాయబద్ధంగా ఎదుర్కొని బుద్ధి చెబుతామన్నారు.

పేదరికం పిల్లల చదువు ఆటంకం కాకూడదు



నవతెలంగాణ-కాజీపేట

విద్యార్థుల చదువుకు పేదరికం ఆటంకం కాకూడదని సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్, మాజీ సిడబ్ల్యుసి చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి అన్నారు. రాంపూర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అనితరెడ్డి ఆధ్వర్యంలో లాంగ్ నోట్‌బుక్స్, స్టేషనరీ నీ శుక్రవారం ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికము పిల్లల చదువుకు ఆటంకము కాకూడదని, తమవంతుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పేద విద్యార్థులకు సహాయం చేయడానికి తాను ఎప్పుడు ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడదాం

నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్ర, రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల ఆగస్టు 9 ,10 తేదీలలో జరగనున్న మహాపడావ్ వాల్ పోస్టర్ను శివనగర్ లోని తమ్మెర భవన్లో శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గన్నారపు రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు ప్రకారం ఆగస్టు 9,10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహపడావ్ నిర్వహించబడును అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గుంపెల్లి మునీశ్వరుడు, జిల్లా ఆఫీస్ ఉప్పుల రవి, దామర కష్ణ, గోవర్ధనచారి, తాళ్లపల్లి జాన్‌పాల్, ఎండి.యాకోబ్, జిల్లా నాయకులు విక్టోరియా, చంద్రిక, యాకయ్య, జన్ను రాజు, చిరంజీవి, ఎన్ కుమార్, యోగానంద చారి, ఎం కుమార్, పరికరాల రమేష్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి కీర్తిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన మిషన్ భగీరథ కాంట్రాక్టర్ అల్లం రాజ కొమురయ్య గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మరణించాడు. పోస్టుమార్టం నిమిత్తం రాజ కొమురయ్య మతదేహాన్ని వరంగల్ ఎంజి ఆసుపత్రికి తరలించగా, శుక్రవారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట రాష్ట్ర నాయకులు సత్యపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవం

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని పీచర అన్నిఅంగన్వాడి కేంద్రాల్లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవం ఘనంగా నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎన్ఎం శ్యామలారాణి హాజరై తల్లిపాల ప్రాముఖ్యతను వివరిం చారు. కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాల సిబ్బంది, ఆశాలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

8న బహుజన విద్యార్థి గర్జన

వరంగల్ జిల్లా మహిళా కన్వీనర్ సోమలక్ష్మి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఈనెల 8న నగరంలోని పబ్లిక్‌గార్డెన్ నేరేళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో నిర్వహించనునున్న బహుజన విద్యార్థి గర్జన సదస్సు ను విజయవంత చేయాలని బీఎస్పీ వరంగల్ జిల్లా మహిళా కన్వీనర్ సోమలక్ష్మి పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ ఎస్.ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతు న్నారని పేర్కొన్నారు. ప్రవీణ్ కుమార్ గురుకులాల సెక్రటరీగా ఉన్న తొమ్మిదేళ్లలో చేసిన విశిష్టమైన సేవల వల్ల మనరాష్ట్రంలో విద్యారంగం గర్వంగా తలెత్తుకోగలిగిందని వారి అసమాన్యమైన కృషి వల్ల నూతనంగా ఆవిష్కరణ అయిన విషయాలు విధితమేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో విద్యావ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఉద్యమ కాలంలో కేసీఆర్ ఇచ్చిన కేజీ టు పీజీ హామీ నినాదం పక్కకు లేదు దేశం అభివృద్ధి చెందాలంటే విద్యారంగానికి వార్షిక బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని కోటారి కమిషనర్ సిఫార్మ్ చేసింది కానీ తెలంగాణ స్వరాజ్యంలో 2014-2015 మొదటి వార్షిక బడ్జెట్లో 10.89శాతం నిధులు కేటాయిస్తే 2023-2024 ప్రస్తుత వార్షిక బడ్జెట్లో 6.57 శాతానికి కుదించి విద్యావ్యవస్థలపై సర్కారు తన నిర్లక్ష్య ధోరణి స్పష్టం చేసిందన్నారు. నేడు ప్రతిరోజు గురుకులాల విద్యార్థుల సమస్యలతో సతమతమవుతున్నారన్నారు.

ఎన్సీడీ కార్యక్రమంపైన సమీక్ష

నవతెలంగాణ-మట్టెవాడ

జనాభాలో సాధారణంగా అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతము, నోటి క్యాన్సర్, గర్భస్త క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ ఎక్కువగా నమోదు అవుతున్న సందర్భంగా వారిని గుర్తించి వారికి సంబంధిత వైద్యాధికారి పర్యవేక్షణలో చికిత్సలు అందించాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఎన్సిడి కార్యక్రమంపైన సమీక్ష సమావేశన్ని మాట్లాడుతూ అబాకార్డు క్రియేషన్ చేసి ప్రతి వ్యక్తికి ఉచితంగా వైద్యం అందేటట్లు చూడాలని వివరించినారు. ఎవరైనా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి ఫోన్ ద్వారా వారి అనారోగ్య లక్షణాలను తెలుసుకొని ఈ సంజీవిని ద్వారా వారికి ఇంటి వద్దనే వైద్యం అందిటట్లు చూడాలని తెలిపినారు. ప్రతి వైద్య ఆరోగ్య సేవలను ఆయుష్మాన్ భారత్ పోర్టల్ లో ప్రతిరోజు అప్డేట్ చేయాలని వివరించడం జరిగినదీ .ఈ కార్యక్రమంలో ఎన్సిడి స్టాఫ్ నర్స్ మరియు ఎన్సీడీ ఆరోగ్య కార్యకర్తలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్షించి ఎందుకు అప్డేట్ చేయకపోవడానికి కారణాలను తెలుసుకొని వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది .ప్రజలకు అందించవలసిన సేవలను నిర్లక్ష్యం చేసినట్లయితే సిబ్బంది పైన చర్యలు ఉంటాయని తెలిపినారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో /ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త, ఆరోగ్య కార్యకర్త ,ఎన్సిడి స్టాఫ్ నర్స్ ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్, నవీన్ రాజ్ కుమార్ ,జిల్లా ఎన్సీడీ కోఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డి ,డిపిఓ అర్చన ,సంజీవ్ ,ఆరోగ్య కార్యకర్తలు ఎన్సీడీ స్టాఫ్ నర్స్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాల ఆటోమేషన్ ద్వారా సేవలు వేగవంతం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు వడ్డేపల్లి లోనిపింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో (అటానమస్) డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, ఐక్యూఏసి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఆగస్టు 4,5 తేదీల్లో రెండు రోజుల జాతీయ వర్క్ షాప్ లైబ్రరీ ఆటోమేషన్ యూజింగ్ సాఫ్ట్వేర్ వర్క్ షాప్‌ని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ కోల చైర్మన్ లైబ్రరీ అడ్వైజరీ కమిటీ ఎన్ఐటి వరంగల్, విశిష్ట అతిథిగా డాక్టర్ కెవి.రాంజనేయులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ఐటి వరంగల్, రిసోర్స్ పర్సన్ గా హేమంత్‌కుమార్ బిస్వాల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఖరగ్పూర్ విచ్చేశారు. వర్క్‌షాప్‌ను ఉద్దేశించి ప్రిన్సిపల్ బి చంద్రమౌళి మాట్లా డుతూ గ్రంథాలయాలు నేటి సాంకేతిక యుగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉప యోగించి ఆటోమేషన్ చేయాలని దానికోసం ఎన్నో ప్రయోజనాలు కలిగియుండి ఉచితంగా లభించే కోహ సాఫ్ట్వేర్ వాడుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని గ్రంథాలయాలలో దీనిని ఉపయోగించి పుస్తకాలకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ ను వెంటనే తెలుసుకోవచ్చుని సూచించారు. ఆన్లైన్ బుక్స్ ఆన్లైన్ జర్నల్స్ ని ఈ సాఫ్ట్వేర్ ద్వారా యూజర్స్ త్వరగా తమకు కావలసిన ఇన్ఫర్మేషన్ ని వెతికే అవకాశం ఉందని సూచించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ కోలా మాట్లాడుతూ గ్రంథాలయంలోని రిసోర్సెస్ ను ఆన్లైన్ చేయడం ద్వారా విద్యార్థులకు అధ్యాపకులకు సమయపాలన చేకూరుతుందని తద్వారా ఎంతో సమయాన్ని ఆదా చేయవచ్చుని సూచించారు నూతనంగా వస్తున్న టెక్నాలజీని వినియోగించుకొని ఎలాంటి ఖర్చు లేకుండా డిజిటల్ లైబ్రరీ నిర్వహణ చేయవచ్చుని సూచించారు గ్రంథాలయాలు విశ్వవిద్యాలయాలకు గుండెకాయలని సర్వేపల్లి రాధాకష్ణన్ మాటలను గుర్తు చేశారు.

మంచి గ్రంథాలయం ద్వారా మంచి విజ్ఞానవంతులను తయారు చేయవచ్చునని అలాంటి ప్రయత్నం చేస్తున్న కళాశాల గ్రంథాలయ సిబ్బందిని అభినందించారు. డాక్టర్ వీరాంజనేయులు మాట్లాడుతూ నేడు అందుబాటులో ఉన్న అనేక అవకాశాలను వినియోగించుకుంటూ గ్రంథాలయాలను అప్గ్రేడ్ చేసుకుంటూ విద్యార్థులకు వారికి అవసరమైన సమాచారాన్ని సరియైన టైంలో అందించవలెనని సూచించారు కోహ సాఫ్ట్వేర్ ద్వారా గ్రంథాలయాలు పూర్తిస్థాయిలో ఆటోమేషన్ చేయడం వలన సమయపాలన ఖర్చులు ఆదా అవుతాయని సూచించారు నేటి ఆధునిక రంగంలో గ్రంథాలయాలలో వస్తున్న ఆధునిక టెక్నాలజీల గురించి వివరణాత్మకమైన ప్రసంగాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ అధికారి జగదీష్ గారిని కళాశాల ప్రిన్సిపల్ నిర్వాహకులు అభినందించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నుండి ఇంజనీరింగ్ కళాశాల నుండి ఇతర రాష్ట్రాల నుండి గ్రంథ పాలకులు హాజరయ్యారని వివరించారు ఈ కార్యక్రమంలో ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ సుహాసిని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రామకష్ణారెడ్డి , కళాశాల సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

నిర్బంధాలు, అరెస్టులతో కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరు







నవతెలంగాణ-ఐనవోలు

తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘం జేఏసీ ఐనవోలు మండల గ్రామపంచాయతీ సిబ్బంది రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా, యాదాద్రి,భువనగిరి సూర్యాపేట జిల్లా గ్రామపంచాయతీ మాత్రమే చలో పాలకుర్తి రాష్ట్ర జేఏసీ చేయవలసినదిగా కోరినందున ఆ కార్యక్రమానికి ఐనవోలు మండల గ్రామపంచాయతీ సిబ్బంది ఛలో పాలకుర్తికి బయలుదేరిన మండల అధ్యక్షుడు కొత్తూరు ఏసోబు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండేటి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట యాకయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది బయలుదేరారు వాహనాన్ని అడ్డుకొని, కొందరిని ఇంటి వద్ద మరి కొందరిని వాహనం వద్ద అరెస్టు చేసి ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి వదిలి వేసినారు.

పోలీస్ స్టేషన్లో గ్రామపంచాయతీ సిబ్బంది ని అరెస్ట్ చేసారని తెలుసుకొని ఆలిండియా ప్రోగ్రెస్ ఫోరం తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు నేదునూరి రాజమౌళి వచ్చి గ్రామపంచాయతీ సిబ్బంది ని పరామర్శించారు. అరెస్టులో వారు గ్రామ పంచాయతీ సిబ్బంది కొత్తూరు ఏషోబు, మండల అధ్యక్షుడు గ్రామ శాఖ అధ్యక్షుడు కొండేటి రవి, గబ్బెట యాకయ్య, బొక్కల సుఖేందర్, బరిగల చంద్రయ్య బరిగల మల్లేశం అల్లందాస్, రంజిత్ బరిగేల పుల్లమ్మ, బరిగెల మణెమ్మ ఉన్నారు.

ముట్టడికి ముందే కార్మికుల ముందస్తు అరెస్ట్

కమలాపూర్ : మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపడుదాం అనుకున్న, గ్రామపంచాయతీ కార్మికులను ముందుగానే తెల్లవారుజామున నాలుగు గంటలకు, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని కార్మికులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తూ ఖండించారు. కరోనా సమయంలో అందరూ ఇండ్లకే పరిమితమైతే, ప్రాణాలనుఫణంగా పెట్టి, విధులు నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారిని అరెస్టు చేయడం అమానుషమన్నారు. ప్రభుత్వం వెంటనే,వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. 11వ, పిఆర్సి నిర్ణయించిన మినిమం బేసిక్ వేతనం చెల్లించాలి. అలోపు జీవో నెంబర్ 60,ప్రకారము స్వీపర్లకు, పంపు డ్రైవర్లకు, మిగిత వారికి జీతాలు చెల్లించాలి.

ప్రమాదం జరిగి మరణించిన కుటుంబానికి 10 లక్షలు నష్టపహారం చెల్లించాలి. జీవో నెంబర్ 51ను, సవరించాలి.సిబ్బందికి పి.ఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమాగ్రాట్యుటి ఇవ్వాలి. అని డిమాండ్ చేశారు. ఇట్టి అరెస్టులో, మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారు.

జీపీ సిబ్బంది సమ్మెకు కార్యదర్శుల మద్దతు

వేలేరు : గత నెల రోజులుగా గ్రామ పంచాయతీల సిబ్బంది మండల కేంద్రం వేలేరు లోని అమరవీరుల స్థూపం వద్ద చేస్తున్న సమ్మెకు వేలేరు మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు శుక్రవారం మద్దతు తెలిపారు. ఆర్థిక సహాయం అందించారు. వారి న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చాలని నినదించారు.

నెక్కొండ : మండలం గత 30రోజులు రోజుల నుంచి గ్రామపంచాయతీ కార్మికులు నిర్విరామ సమ్మె కొనసాగేయడం జరిగింది అలాగే మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ నాయకులు పిలుపుమేరకు నెక్కొండ మండలం నుంచి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి డిమాండ్ చేస్తూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంప్ ఆఫీస్ ముట్టడికి బయలుదేరిన నెక్కొండ గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు అక్రమ అరెస్టులకు ఉద్యమము ఆపలేరని న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మెను ఉధతం చేస్తామని చెప్పడం జరిగింది.

వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం శిబిరం ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

జిల్లాలోని దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రాల మంజూరుకై వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రతినెలా వికలాంగులకు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోనే పరీక్షలు నిర్వహించడం వలన వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నారనీ కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాక్కి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మీసేవ కేంద్రాలలో దివ్యాంగులు స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సదరం క్యాంపులను జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ఆస్పత్రిలోనే కాకుండా గతంలో మాదిరిగా నియోజకవర్గ కేంద్రాలలో క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం రోజుల తరబడి ఎదురుచూస్తున్న దివ్యాంగులకు జిల్లా కేంద్రంలోని ఎంజీఎం లో ఏర్పాటు చేసే సదరం క్యాంపులలో అతితక్కువ మంది దివ్యాంగులకు స్లాట్ బుక్ జరగడం వలన గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లా అధికారులు కేవలం ఐదు నుండి 10 స్లాట్లు మాత్రమే ఇవ్వడం వల్ల వికలాంగులు నెలల తరబడి మీ సేవలో చుట్టూ తిరుగుతూ ఎంతో నష్టపోతున్నారన్నారు. ఈనెల 8 నుండి 22 వరకు ఆర్థో విభాగం, వినికిడి లోపం మానసిక వికలాంగులకు కంటి సమస్యలకు శుక్రవారం స్లాట్‌బుక్ కోసం ఇబ్బంది పడుతున్న వికలాంగులకు న్యాయం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పట్ల మొండి వ్యవహరిస్తూ గత పది నెలలుగా సర్టిఫికెట్లు మంజూరైన పింఛన్లు మంజూరు చేయకుండా స్లాట్ ల పేరుతో కాలయాపన చేస్తూ వికలాంగులకు అన్యాయం చేస్తుందని అన్నారు.

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ స్లాట్ ప్రక్రియను ఎక్కువ సంఖ్యల్లో ఇవ్వాలని అర్హులైన వికలాంగులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని స్థానికంగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రిలోనే సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్ ఇల్లంద గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ శ్రీనివాస్ సమ్మయ్య రంగయ్య సారమ్మ లక్ష్మి సమ్మక్క రాములు కుమార్ బానోతు శీను మాలోతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రోజుకోమాట పూటకో అబద్ధం కేసీఆర్ నైజం



నవతెలంగాణ-చెన్నారావుపేట

రోజుకో మాట పుటకో అబద్ధం కెసిఆర్ నైజం అని, తుపాకి రాముని మాటలతో ప్రజలను మోసం చేయడంలో కెసిఆర్ ను పెద్ది సుదర్శన్ రెడ్డి మించిపోయిండని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను మరిచి కొత్త వాగ్దానాలతో ప్రజలను మభ్య పెట్టడంలో పెద్దిదిట్టా అని అన్నారు. అల్లుడు వస్తే ప్రత్యేక గది అంటూ సినిమా చూపించిన కేసీఆర్ తర్వాత మాట మార్చి సొంత జాగా ఉంటే ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు అని చెప్పి, ఆ తర్వాత 3 లక్షల అని బుకాయించి మాయమాటలతో ప్రజలు మోసం చేస్తున్నాడని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రతి నియోజకవర్గాలలో అమలు చేసినప్పటికీ చెన్నారావుపేట మండల కేంద్రంలో ఒక్క ఇల్లు అందించకుండా రేపు వస్తాయి, మాపు వస్తాయని కాలం వెల్ల బుచ్చుతున్నది ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో అనేక ఇబ్బందులు పడుతూఉద్యమం చేసిన వారిలో బాగుపడింది ఎవరో సుదర్శన్ రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రస్తా ఎమ్మెల్యే ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డి, గత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, నియోజకవర్గాన్ని ఏమీ అభివద్ధి చేసారో. నేను ఎమ్మెల్యేగా ఏంచేశానో, గుర్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. నాకంటే నియోజకవర్గాన్ని ఎక్కువ అభివద్ధి చేసినట్లు నిరూపిస్తే రాజకీయాలను తప్పుకుంటారని సవాల్ విసిరారు. అభివద్ధి పదంతో ముందుకు తీసుకెళ్లిన నాయకులను గుర్తించాలని, అక్రమంగా సంపాదించే డబ్బే ధ్యేయంగా భావించే నాయకులను గుర్తించి సరైన బుద్ధి చెప్పాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహ రాములు, రాష్ట్ర నాయకులు ఘటిక అజయ్‌కుమార్, మండల కన్వీనర్ దావరుప్పుల శేఖర్, జిల్లా సీనియర్ నాయకుడు బిజెపి మల్లయ్య, మహిళా మూర్చ నాయకురాలు చిలువేరు రజిని భారతి, అమ్రు నాయక్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

తొలిమెట్టుతోనే ఉపాధ్యాయులకు మెరుగైన బోధనా పద్ధతులు





నవతెలంగాణ-పర్వతగిరి

తొలిమెట్టు తోనే ఉపాధ్యాయులకు మెరుగైన బోధనా పద్ధతులు, నైపుణ్యతను పెంపొందించు కోవచ్చుని వరంగల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సారయ్య అన్నారు. పర్వతగిరి మండలం లోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు పర్వతగిరి ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతున్న తొలిమెట్టు శిక్షణ తరగతులను శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యతలను పెంపొందించుకోవడానికి విద్యార్థులకు సులభతరమైన రీతిలో భోదన చేయడానికి ఈ శిక్షణ తరగతులు ఎంతగానో తోడ్పడుతాయన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి పర్వతగిరి స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎండి.జలీల్, రిసోర్స్ పర్సన్స్ శ్రీధర్, సుభాషిణి ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఎమ్మార్సి సిబ్బంది నాగినేని శిల్ప, గారే జయరాజ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు ఫౌండేషనల్ లిటిరస్ న్యూమరాసి తొలిమెట్టు పైన గణిత సబ్జెక్టుకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షునిగా మండల నోడల్ ఆఫీసర్ కోర్స్ డైరెక్టర్ ఉంద్రాతి సుమన్ తేజ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బంగారు భవిష్యత్తు బాటలు వేసే అత్యంత విలువైన కార్యక్రమంగా తొలిమెట్టు కార్యక్రమం ఉండబోతుందని తెలియజేశారు.ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు ఇస్తూ విద్యార్థులు అందరూ ధరళంగా చదవడం రాయడం చతుర్విధ ప్రక్రియలు అనగా కూడికలు తీసివేతలు గుణకారాలు బాగాహార పద్ధతులు వేగంగా చేసే విధంగా కషి చేయాలి. బోధన సోపనాలు కత్యాలు పాటిస్తూ విద్యా బోధన చేసి విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.తల్లిదండ్రులు పిల్లల బంగా రు భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలలోనే తీర్చబడుతుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా తోడ్పడాలి.ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని పిల్లలకు గుణాత్మక విద్యను అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నెక్కొండ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రంగారావు, రామకృష్ణ, ఈరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రభుత్వ భూమిని వెలికి తీసి అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నవీన్ల స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లింగగిరి గ్రామ శివారు సర్వేనెంబర్ 289 /1/1 లోగల ప్రభుత్వ భూమిని సర్వే చేసి వెలికి తీసి అద్దులు పెట్టాలని నర్సంపేట రెవెన్యూ డివిజనల్ అధికారికి లిఖితపూర్వకమైన నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకసార్లు చెన్నారావుపేట తహసిల్దార్ దరఖాస్తులు చేయగా పట్టించుకోలేదని, అధికారులు తూ తూ మంత్రంగా వ్యవహరిస్తూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అట్టి ప్రభుత్వ భూమిని వెలికి తీసి హద్దులుపాతి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక సర్వేలతో కాకుండా జిల్లా జాయింట్ సర్వే చేయిస్తామని హామీలు ఇచ్చిన తహశీల్దార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపల్లి బాబు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, గుడిసెవాసుల కమిటీ నాయకులు సుభద్ర, కౌసల్య, కవిత ,ఉమారాణి, బర్ల రాజు, నంద, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వరద బాధితులకు విరాళాలు సేకరణ



నవతెలంగాణ-నర్సంపేట

వరద బాధితుల సహాయం కోసం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. శుక్రవారం పట్టణంలో సీపీఐ(ఎం) నా యకులు విరాళాల సేకరణ కార్యక్రమంలోపాల్గొన్నారు. సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలకు ఇండ్లతో సహా వర్షాల వరదలకు మరణించిన కుటుంబాలకు, వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ప్రకతి వైపరీత్యాలు సంభవించి విలయ తాండవం సష్టించిన వర్షాల కారణంగా రాష్ట్రం లోని పలు జిల్లాలలో ముఖ్యంగా వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు వారం రోజుల నుండి కురువడం వల్ల అనేక ప్రాంతాలలో నీటి వరద చేరి ప్రవహించిందన్నారు. పలు కాలనీలలో నీట మునిగి పేద, నిరుపేద,మధ్యతరగతి ప్రజలు వేలమంది వరద తాకిడికి గురై సర్వస్వాన్ని కోల్పోయి నిరాశ్రయులైన కట్టుబట్టలతో రోడ్డున పడిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. మానవతా దక్పథంతో తమవంతు సహాయ సహకారాలను అందించాలని ఉద్దేశంతో విపత్తు కింద నిరాశ్రయులైన కుటుంబాలకు చేయూతనిచ్చి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం పార్టీ నర్సంపేట పట్టణ కమిటీ నాయకులు రెండు బృం దాలుగా ప్రజల దగ్గర వెళ్లి నిధి సేకరణ చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, కలకోటి అనిల్, గణిపాక విలియం కేరి, ఎండి.ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, తాళ్లపెల్లి ప్రవళిక, యాకలక్ష్మి,వెంకన్న, వీరన్న, శ్రీకాంత్, గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో ప్రత్యేక సదుపాయాలు



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ ప్రీ మెట్రిక్ వసతి గహాలలో ప్రత్యేక సదుపాయాలు కల్పించబడుతున్నాయని ఏఎస్‌డబ్ల్యుఓ వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రం లోని ఎస్సీ బాలురవసతిగృహంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు,బెడ్ షీట్లు,స్కూల్ బ్యాగులు,షూ, స్టడీ మెటీరియల్ తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రీ మెట్రిక్ వసతిగృహాల్లో ప్రత్యేక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి విద్య అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.అనంతరం ఎంపిడిఓ చక్రాల సంతోష్‌కుమార్ పాల్గొని విద్యార్థుల ను ఉద్ధశించి మాట్లాడారు. విద్య, వసతి గృహ సౌకర్యం గురించి తెలియ చేసారు.అలాగే స్థానిక ఎంపిటిసి మహేంద్ర పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం కోసం ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పించి ఎంతో కృషి చేస్తుందని విధ్యార్థులు కష్టపడి చదివి ఉ న్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం వసతి గహ సంక్షేమ అధికారి కంజర్ల రవికుమార్ మాట్లాడారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సీ సిబ్బంది జి.జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార మార్గాలకు కృషి

తహశీల్దార్ జి.సదానందం



నవతెలంగాణ-ధర్మసాగర్

మండల సమస్యల పరిష్కార మార్గాలకు నా వంతు కృషి చేస్తానని నూతన తాసిల్దార్ జి సదానందం అన్నారు. శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో తహశీల్దార్‌గా విధులు నిర్వహించి, బదిలీపై మండలానికి రావడం జరిగిందన్నారు. నూతనంగా మండల తహశీల్దార్‌గా పదవీబాధ్యతలను స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో పెండింగ్లో ఉన్న ప్రజల సమస్యలను సత్వర పరిష్కార మార్గాలకు నావంతు కృషి చేస్తానన్నారు. అనంతరం మండలంలోని నాయకులు వీఆర్‌ఏలు స్థానిక సిబ్బంది ప్రజా ప్రతినిధులు నాయకులు వారిని శాలువాలతో పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఆర్ఐలు కిరణ్‌కుమార్, రాజు, వీఆర్‌ఏలు రాజ్ కుమార్, శ్రీనివాస్, సాయి, వెంకట్‌స్వామి, నాయకులు బేర మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

నడికుడలో గుండాల నాగరాజు ...



నడికూడ :మండల తహశీల్దార్ మహేందర్ బదిలీ పై వెళ్లగా నూతన తహసిల్దార్ గా గుండాల నాగ రాజు ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. వారి ఆదేశాల మేరకు శుక్రవారం నూతన తహసిల్దార్ గా గుండాల నాగరాజుబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్‌ను పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వేలేరులో కోమీ ...



వేలేరు : మండల నూతన తహసీల్దారుగా హజ్మీరా కోమీ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం నుండి వేలేరు మండలానికి బదిలీపై వచ్చారు. వచ్చే సాధారణ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో బాగంగా ఆమె బదిలీ పై వచ్చినట్లు సమాచారం.

వర్ధన్నపేటలో పీఎస్ ఫణికుమార్ ....



వర్ధన్నపేట : నూతన తహసిల్దారుగా పిఎస్ ఫణి కుమార్ శుక్రవారం విధుల్లో చేరారు. ఖిలావరంగల్ మండల తాసిల్దార్ గా పని చేసిన ఫణి కుమార్ బదిలీపై వర్ధన్నపేటకు వచ్చారు . వర్ధన్నపేట తాసిల్దార్ గా పని చేసిన రవిచంద్ర రెడ్డి దుగ్గొండి మండల తాసిల్దారుగా బదిలీపై వెళ్లారు. నూతన తాసిల్దార్ ఫణి కుమార్ కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ వినయేందర్‌రెడ్డి, గిరిధవార్ కృష్ణస్వామి, ఎంపీఎస్ఓ రాజు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో బి.రాజేష్ ...



నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్రంలో తహశీల్దార్ల బదిలీలు నిర్వహించగా నల్లబెల్లి నూతన తాసిల్దారుగా బి రాజేష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ దూలం మంజుల ఖమ్మం జిల్లాకి బదిలీ కావడంతో ఈ స్థానంలో బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ను వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

జీపీ సిబ్బంది అక్రమ అరెస్టులు అన్యాయం

నవతెలంగాణ-చిట్యాల

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతి యుతంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్న సిబ్బందిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి జఫర్గడ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని, అన్యాయమని చిట్యాల మండల జీపీ సిబ్బంది అధ్యక్షులు మేదరి రాజేందర్ అన్నారు. 30 రోజులు గడిచినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవట్లేదని, జిల్లా వ్యాప్తంగా జీపి సిబ్బంది ధర్నా చేస్తున్న క్రమంలో ఎక్కడికక్కడ వారిని శుక్రవారం తరలించారు. ప్రభుత్వం జీపి సిబ్బంది పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతామని తెలిపారు. మండల జీపి సిబ్బంది అంకం సదానందం, దేవేందర్, సుమారు పదిమంది జీపి సిబ్బంది పాల్గొన్నారు.

గోవిందరావుపేట : పంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని గ్రామపంచాయతీ కార్మిక జేఏసీ మండల కార్యదర్శి సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్‌లో సతీష్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇల్లు ముట్టడిలో భాగంగా చలో పాలకుర్తి వెళ్లే సమయంలో ముంద స్తుగా గ్రామపంచాయతీ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశార న్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అంతకంతకు ఉవ్వెత్తున ఉద్యమం లేస్తుందని అరెస్ట్ అయిన వారిలో సూరారపు రాజు జన్ను సమ్మక్క సంపత్ మోరభాగ్య పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

జిపి కార్మికుల 30వ రోజు సమ్మె

నవతెలంగాణ -మహాముత్తారం

తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీ పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల కేంద్రంలో జీపీ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 30 వ రోజు కొనసాగింది. కొంతమంది జిపి కార్మికులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు ఇంటిని ముట్టడించేందుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సురక్షిత ప్రాంతానికి తరలించాలి : సర్పంచ్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రతి సంవత్సరం వరదల బారిన వడి నష్టపోతుందా మా ప్రాజెక్టు నగర్ గ్రామాన్ని తరలించి సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు అనుమ తించాలని ప్రాజెక్టు నగర్ సర్పంచ్ సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సర్పంచ్ సమ్మయ్య మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతి సంవత్సరం వరదలు రావడం ముంపుకు గురి కావడం కరెంటు మోటార్లు కొట్టుకొని పోవడం స్టాటర్లు కొట్టుకొని పోవడం కరెంటు స్తంభాలు విరిగిపోవడం వరుస సంఘటనలతో గ్రామ ప్రజలు విసిగెత్తిపోయారని అన్నారు. జులై 26న కురిసిన వర్షానికి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మతి చెందారని అన్నారు. గ్రామానికి సురక్షిత ప్రదేశాన్ని చూపించి గృహాలు నిర్మించి ఇవ్వాలన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ కార్యాలయంలో కూడా వ్యవసాయపరంగా మోటార్లు కొట్టుకుపోయినందున కొత్త మోటర్లు పైపులైన్లు స్టార్టర్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే వరదల నాటికి ప్రాజెక్టు నగర్ గ్రామం సురక్షితమైన ప్రదేశంలో వరద తాకిడికి గురికాకుండా ఉండేవిధంగా ఉండాలని కోరారు. కలెక్టర్ స్పందించి పదేపదే వరదల తాకిడికి గురికా కుండా తమను కాపాడాలని కోరారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏకగ్రీవ తీర్మానం కూడా చేసినట్లు తెలిపారు. రేపు మండల సభలో కూడా తీర్మానం చేస్తామని అన్నారు. సురక్షిత ప్రాంతంలో గుడిసెలు వేసుకునేందుకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని అన్నారు. ఉన్న భూములను మాత్రమే సాగు చేసుకుంటామని, ఇండ్ల స్థలాలకు మాత్రం భూములు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా విద్యాశాఖ అధికారి పాణికి సత్కారం

నవతెలంగాణ- ములుగు

ఎస్టీయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపి), 2020- 21 జూలై 29, 2023 నాటికి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా న్యూ ఢిల్లీ లో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి హాజరైన ఈ కార్యక్రమంనకు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని కి ప్రత్యేక ఆహ్వానం పొందటం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్టీయు ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమంనకు జిల్లా విద్యాశాఖ అధికారి కి ఆహ్వానం దక్కడం గర్వకారణమని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సోలం కష్ణయ్య, వివిధ మండలాల బాధ్యులు దాసరి రామ్మూర్తి, లావుధ్య శ్రీనివాస్, జన్ను శ్యాంసన్, నాగరాజు, పాడ్య రవి, బండారి జగదీష్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తౌటం రమేష్ ఏటూరునాగారం మండల విద్యాధికారి అనంతుల సురేందర్ పాల్గొన్నారు.

ఏఎన్ఎంల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-చిట్యాల

ఏఎన్ఎంలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్ర మానికి వెళుతున్న ఏఎన్ఎంలు సుమలత పద్మ ముందస్తుఅరెస్టు చేశారని శు క్రవారం వారు తెలిపారు, గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్ లో పని చేస్తున్న తమను ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడి వెలుతుండగా అరెస్ట్ చేయడం బాధాకరం అన్నారు. గతంలో 2018లో నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు 30 మార్కులు వెయిటే జ్ ఇచ్చి ఇప్పుడు 20 మార్కులకు కుదించారన్నారు. ఇప్పుడు 40 మార్కులు వెయిటేజీ ఇవ్వాల్సి ఉండగా సగానికి సగం గుదించటమేంటని ప్రశ్నించారు. తమ సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న మండలంలోని ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించటం అన్యాయమన్నారు. సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేసేంతవరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని, అధికారులు పోలీసులు బెదిరించిన భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేసిన దేవ్ సింగ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ప్రాజెక్ట్ నగర్ గ్రామంలో ఇటీవల వర్షాల ఉధతికి నష్టపోయిన ప్రజలకు శుక్రవారం సామాజికవేత్త భూక్య దేవ్ సింగ్ దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి సంబంధించిన ముగ్గురు వ్యక్తులు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి విపత్తులు భవిష్యత్‌లో రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంట పొలాల్లో ఇసుకమేటలు వేశాయని అన్నారు. వరదలకు సర్వం కోల్పోయిన వారికి, కూలిపోయిన ఇండ్లకు లక్ష రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు 50 వేల రూపాయలు, పునరావాస కేంద్రాలకు తరలించిన కుటుంబాలకు తక్షణమే రూ.20000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని అన్నారు. నిరుపేద ప్రజలకు దోమతెరలు అందించడం, వరదల ఉధతి వలన చనిపోయిన ప్రతి బాధితకుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కోరారు. పొన్నెం సుదర్శన్, అలం బాధావత్ రాజ్ కుమార్,రామకష్ణ, సురేందర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

నవతెలంగాణ మహదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలం ముకనూర్ సేల్స్ ఉమెన్ లక్ష్మికంత మృతిచెందారు. బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం జీసిసి యూనియన్ ప్రెసిడెంట్ బి దీపలాల్, వైస్ ప్రెసిడెంట్ బుర్కా యాకయ్య , తెల్లం రాంబాబు పరామర్శించి యూనియన్ తరుపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. సిబ్బంది రూ.10000 ఆర్థిక సాయం చేశారు మహాదేవపూర్ మేనేజర్ బి. హరిలాల్ మరియు సాహుద్యోగులు పాల్గొన్నారు.

రెండు లక్షలు ఇచ్చుకో... ఓసి-త్రీలో ఉద్యోగం పట్టుకో !

ఉద్యోగం చేస్తున్న వారు,
భూ నిర్వాసితులు కాని వారికే ఉద్యోగం
శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్
అసోసియేషన్ నిర్వాహకం !

నవతెలంగాణ-గణపురం



సింగరేణి ఓసి త్రీ రామప్ప కాలనీలో స్వీ పింగ్ పోస్ట్ కావాలంటే రెండు లక్షల రూపాయలు ఇచ్చుకో ఉద్యోగం పట్టుకో అనే విధంగా శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్ అసోసియేషన్ వారు ప్రజలను మభ్యపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు ఓసి త్రీ లో ఉద్యోగం చేస్తున్నప్పటికీ మరో ఉద్యోగం ఇచ్చేందుకు ఆ సొసైటీ ముందుకు వచ్చింది. వాస్తవానికి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వవలసి ఉండగా భూ నిర్వాసితులు కాని వారికి ఉద్యోగాల్లో పెట్టుకుంటున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం మండలంలోని బసవరాజుపల్లి సింగరేణి ఓసి త్రీ లో బసవరాజు పల్లి, పరుశురాంపల్లి, గుర్రంపేట, నగరంపల్లి గ్రామాలకు చెందిన వారు భూములు కోల్పోయారు. ఇందులో కొందరు సెక్యూరిటీ గార్డ్, తదితర ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ల్యాండ్ లూజర్లు 27మంది కలిసి శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్ అసోసియేషన్ ను 2022లో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ అసోసియేషన్ పేరు మీద ఒక కోటి రూపాయల సివిల్ టెండర్ వచ్చింది. ఈ అసోసియేషన్ వారు 16 మంది భూ నిర్వాసితులను రామప్ప కాలనీలో రెండు సంవత్సరాల పాటు స్వీపింగ్ మురికి కాలువలు క్లీన్ చేయడం రోడ్లు ఊడ్చడం లాంటిది చేయవలసి ఉంటుంది. ఒక్కొక్కరికి నెలకు 12 వేల రూపాయల జీతం ఉంటుంది. వీరు 8 గంటలు డ్యూటీ చేయాల్సి ఉంది. అయితే శ్రీ బాలాజీ అసోసియేషన్ లో పనిచేసే కొందరు ఉద్యోగం పర్మినెంట్ అవుతుందని మాయ మాటలు చెప్పి భూ నిర్వాసితులు కానీ వారి వద్ద లక్ష నుండి రెండు లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అంతేకాక సింగరేణిలో ఉద్యోగం చేస్తున్న వారిని కూడా ఈ ఉద్యోగంలో పెట్టుకున్నట్లు సమాచారం ఒక్కరు రెండు ఉద్యోగాలు ఎలా చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భూ నిర్వాసితులను మాత్రమే ఈ ఉద్యోగాల్లోకి తీసుకోవాలని భూ నిర్వాసితులు కోరుతున్నారు.

శ్రీధర్ బాబు ప్రోద్బలంతోనే ఎంపీపీ పై అవిశ్వాసం !

గొర్రె కసాయి వాన్ని నమ్మినట్లు
ఎంపీపీ అటువైపు వెళ్లడం దురదృష్టకరం
బహుజన వాదానికి కట్టుబడి ఉన్నాం
అందులో భాగంగానే
అనేకమందికి పదవులు
ఎంపిపి ఆరోపణలపై
బీఆర్ఎస్ నాయకుల ప్రత్యారోపణ

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ ఎంపీపీ బన్సోడ రాణిబాయిపై మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రోద్బలంతోనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినట్లు బీఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం ప్రకటనలో స్పష్టం చేశారు. మొదట కాంగ్రెస్ నాయకులు అవిశ్వాస తీర్మానంపై ఇచ్చిన నోటీసులో సంతకాలు చేసిన విషయాన్ని ఎంపీపీ మరిచి బీఆర్ఎస్ అధిష్టానం పై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ఎంపీపీ పై అవిశ్వసం పెట్టిన తరువాత ఎంపీపీ పార్టీ నాయకుల వద్దకు వెళ్లాలా లేదా పార్టీ నాయకులే తమ వద్దకు రావాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దల వద్దకు వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుల వద్దకు తిరగడం వారి నిజాయితీ ఏంటో అర్థం అయిందన్నారు. మహాదేవపూర్ మండలానికి సంబంధించి అతి తక్కువ జనాభా ఉన్న కటిక కులం నుండి కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని అన్కరి భవానికి, ప్రస్తుత మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా మేరకులానికి చెందిన పెండ్యాల మమతకు ఇచ్చిన విషయాన్ని మరిచిపోరాదని అన్నారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ప్రస్తుత ఎంపీపీ రాణిబాయ్‌కి వార్డు మెంబర్ స్థాయికి మించి పదవులు రాలేదని మదన్న నాయక త్వంలో బీఆర్ఎస్ లోకి వచ్చిన స్వల్పకాలంలోనే ఆమెకు కీలకమైన ఎంపీపీ పదవిని కట్టబెట్టిన విషయాన్ని విస్మరించడం తగదన్నారు. రాణి బాయ్ సామాజిక వర్గానికి బలమైన ఓటు బ్యాంకు లేనప్పటికీ ఎంపీపీ స్థానాన్ని కట్టడం కట్టబెట్టడం వెనుక బీసీ సామాజిక వర్గాన్ని గుర్తించడమేనని అన్నారు. అవిశ్వాసం తర్వాత రాణి బాయ్ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి తన నిజ స్వరూపాన్ని చాటుకున్నారని ఆరోపించారు. గొర్రె కసాయివాన్ని నమ్మిన విధంగా బహుజనులకు ఎలాంటి ఉపకారం చేయని దుద్దెళ్ల కుటుంబం వైపు అడుగులు వేస్తున్నదని ఆరోపించారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ ద్వారా నామినేషన్ వేయించి ఆ తర్వాత ఎనుముల సతీష్ కు వెన్ను పోటు పొడిచి అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి భాను ప్రకాష్ వద్ద డబ్బులు తీసుకొని తమ పార్టీ ఎంపీటీసీలను అమ్ముకున్న చరిత్ర శ్రీధర్ బాబుదని ఆరోపించారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ఎంపీటీసీ ల తో అవిశ్వాస తీర్మానంపై సంతకం చేపించి క్యాంపు పంపించి డబ్బులకి మళ్ళీ ఎంపీటీసీ లను అమ్ముకు న్నాడని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు పన్నినా రాబోయే ఎన్నికల్లో బహుజనుల అండతో, మంథని ప్రజల ఆశీర్వాదంతో పుట్ట మధన్న భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయనవెంట మహాదేవపూర్ వైస్ ఎంపీపీ బండం పుష్పలత, మహాదేవపూర్ 3 ఎంపీటీసీ చల్ల రమణ, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత, బెగుళూర్ ఎంపీటీసీ చల్ల పద్మ అంబట్ పల్లి ఎంపీటీసీ బీసుల జయశ్రీ ఉన్నారు.

ఈ సందర్భంగా మహాదేవపూర్ వైస్ ఎంపీపీ బండం పుష్పలత, మహాదేవపూర్ 3 ఎంపీటీసీ చల్ల రమణ, మాట్లాడుతూ రెడ్డి గాండ్ల కులం అగ్రవర్ణాలు ఆరోపించిన ఎంపీపీకి మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ , శ్రీధర్ బాబు సమాధానం చెప్పాలని అన్నారు నిత్య వ్యవసాయ పనులు చేసుకుంటూ పంట చేను లో ఉండే తమ కులం అగ్రవర్ణ జాబితాలో ఎలా చేరిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

వరద బాధితులకు అండగా ఉందాం : ఏఎస్పీ సంకీర్త్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

వరద బాదితులకు మానవత దక్పదంతో చేయూతనివ్వాలని ఏఎస్పీ సంకీర్త్ దాతలను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో కొండాయి, మల్యాల వరద ముంపు బాదితులకు సెట్ జోన్ నర్సింగ్ కాలేజ్, మైత్రి స్కూల్ చైర్మన్ పంజాల శంకరయ్య ఆధ్వర్యంలో 300ల కుటుంబాలకు నిత్యావస సరుకులు, దుస్తులను ఏఎస్పీ హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ వరద బాధితులకు అందరం కలిసి అండగా నిలబడుదామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షమిమా, వైస్ ప్రిన్సిపాల్ కవిత, ఫిబా, సుజాత, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య ఆధ్వర్యంలో

ములుగు జిల్లా ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షులు సిద్దంశెట్టి శ్రీనివాసరావు పిలుపుమేరకు అయ్యప్ప స్వామి చారిటబుల్ ట్రస్ట చైర్మెన్ సింగిరికొండ మాదవ్ శంకర్, ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో మల్యాల, దొడ్ల, కొండాయి ముంపు బాధితులకు రూ. 4లక్షల విలువ చేసే నిత్యావసర సరుకులు, బాదిత కుటుంబానికి రూ.వెయ్యిలు అందజేశారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు సిద్దంట్లు టి వైకుంఠం, ములుగు ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బాలసాని గౌరి శంకర్, మంగపేట మండల అధ్యక్షులు ఆనంతుల కష్ణమూర్తి, నాయకులు పొబ్బుజు సత్యనారాయణ చారి పాల్గొన్నారు.

ఫాదర్ఆఫ్ కోలంబో, మెడికేర్ ఆస్పత్రి

మండల కేంద్రంలోని పునరావాస కేంద్రాల్లో నివాసం ఉంటున్న 300ల మంది కొండాయి, మల్యాల, దొడ్ల ముంపు ప్రజలకు ఫాదర్ఆఫ్ కోలంబో, మెడికేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఏఎస్పీ హాజరై బాధితులకు నిత్యావసర కిట్లు, మెడికల్, ఇతర వస్తువులను పంపిణీ చేశారు. మెడికేర్ ఆస్పత్రి డైరెక్టర్ ఫాదర్ చిన్నపరెడ్డి, వైద్యులు మహేందర్‌రెడ్డి, రామ్‌గోపాల్‌వర్మ, సురేష్, ఆస్పత్రి సిబ్బంది రవీందర్, గండి వెంకటేశ్వర్లు, తాటిపల్లి శంకర్, పీఎస్ఎఫ్ మార్కెటింగ్ సభ్యులు విజయేందర్‌రెడ్డి, వినయ్‌కుమార్, సందీప్, ఏఓ దామోదరస్వామి, జేఆర్‌పీలు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో

వరద బాదితులకు దుప్పట్లు, వంట పాత్రలను వరంగల్, ములుగు శాఖల వారి ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టుమెట్రిక్ పునరావాస కేంద్రంలో ఏటీడీఏ దేశిరాం, బ్రహ్మకుమారి వసంత, ఎస్సై గుర్రం కష్ణప్రసాద్ అందజేశారు. ఎన్ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కౌశెట్టి సుబ్బారావు దంపతులు వంద దుప్పట్లు అందజేశారు. బ్రహ్మకుమారి కొమురమ్మ, అనిల్, శ్రీమాన్‌రెడ్డి, రవీందర్, తిరుపతయ్య, శ్రీలత, సమ్మయ్య, వార్డెన్లు మనోజ్, చక్రవర్తి, ఉప సర్పంచ్ మహేష్ పాల్గొన్నారు.

ఎలిశెట్టిపల్లిలో...

ఎలిశెట్టిపల్లి, అల్లంవారిఘణపురం, గుర్రాలబావి, బోజెరువు వరద బాధితులకు నర్సంపేట శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం ధర్మకర్తల ట్రస్టు ఆలయ కమిటీ చైర్మన్ మాదవ శంకర్ సహాయంతో నిత్యావసర సరుకులను శు క్రవారం చెల్పాకలో అందజేశారు. సర్పంచ్ చింత సుమతి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయూబ్, వావిలాల ఎల్లయ్య, గుడ్ల దేవేందర్, డొంగిరి మదుబాబు, కర్నె సత్యం, సోదారి రామయ్య మామిడి రాంబాబు, నాగవత్ కిరణ్, సోదారి హరీష్, సోలం సురేష్, అయ్యప్పసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ -తాద్వాయి

ఇటీవల విస్తీరంగా కురిసిన వర్షాలకు జంపన్నవాగు ఉగ్రరూపానికి తీవ్రంగా నష్టపోయిన ఎలుబాక, పడిగాపురం గ్రామాల ప్రజలకు శుక్రవారం గోవింద రావుపేట మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1996- 97 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు నిత్యావసర సరుకుల వస్తువులు పంపిణీ చేశారు. దాతలు ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం చేయాలన్నారు. ప్రభుత్వం కూడా వాసం కల్పించుకుంటూ ఇల్లు కూలిన వ్యక్తులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఎత్తైన ప్రదేశాలలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. గోవిందరావుపేట జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల 1996- 97 విద్యార్థులు ఆకుల సమ్మయ్య, కుసుమ గోపి, ప్రశాంత్, ఏడుకొండలు, నిమ్మగడ్డ సతీష్, బొప్ప సమ్మయ్య, కుమార్, శ్రీధర్, పోశెట్టి, రవి, అజ్మత్ షరీఫ్, సుజాత, సంధ్య, సంపూర్ణ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరలపై అవగాహన పెంపొందించుకోవాలి : ఎస్సై

నవతెలంగాణ-గణపురం

విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. శుక్రవారం మండలం కేంద్రంలోని మోడల్ పాఠశాలలో సైబర్ నేరలపై అవగాహన సదస్సు నిర్వహించారు. డయల్ 100 పై ఎస్సై అవగాహన కల్పించారు. షీ టీం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

గుణాత్మక విద్యను అందించాలి :డీఈఓ

నవతెలంగాణ-వాజేడు

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలనే లక్ష్యం తో ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ అందిస్తుందని జిల్లా విద్యా అధికారి ఫణిని అన్నారు. వాజేడు మండలం లో ఉపాధ్యాయుల మండల స్థాయి శిక్షణ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఈ శిక్షణ ని సద్వినియోగం చేసుకొని పూర్తిగా సంసిద్ధులై పాఠశాలకు వెళ్లాలని కోరారు. విద్యార్థులకు చదవడం రాయడం చతుర్విధ ప్రక్రియ చేయడం కోసం ఉచితంగా వర్కుబుక్స్ ఉపాధ్యా యులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్స్ జయందర్ సుమన్, ఉపాధ్యాయులు స్వర్ణలత, సునీత, విజయశ్రీ, జానకి రావు, బాలాజీ, నాగేశ్వరావు, వీరన్న పాల్గొన్నారు.

నెటితో ముగియను రైతు బీమా దరఖాస్తు గడువు

నవతెలంగాణ -మహాముత్తారం

2023 సంవత్సరానికి సంబంధించిన రైతు బీమా దరఖాస్తు గడువు ఆగస్టు 5 న, ముగిస్తుందని మహా ముత్తారం ఏవో సతీష్ అన్నారు. కొత్తగా పట్టాదార్ పాస్ బుక్ పొంది ఒక గుంట వ్యవసాయ భూమి కలిగిన రైతులు కూడా రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గతంలో ఈ పథకానికి దరఖాస్తు చేసుకొని రైతులు కూడా రైతు బీమా దరఖాస్తును సమర్పించవచ్చని అన్నారు. అర్హులైన పట్టాదారు 18 నుండి 59 సంవత్సరాల వయసుగల రైతులు దరఖాస్తు చెసుకోవడానికి ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్, బ్యాంక్ పాస్ బుక్, నామిని ఆధార్లతో రైతులు నేరుగా వచ్చి రైతు వేదికలో ఏఈఓ ల వద్ద ఆగస్టు 5 సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చెసుకోవాలని అన్నారు.

స్వచ్ఛమైన రాజకీయం చేయడమే నా నైజం

మహాదేవపూర్-నవతెలంగాణ

స్వచ్ఛమైన రాజకీయం చేయడమే నా నైజం అని అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య అన్నారు. అన్నారం గోదావరి పరిసరాల్లో కొనసాగే ప్రభుత్వ ఇసుక క్వారీలో లారీలలో నింపిన ఇసుకను సవరింపు చేసి తాటిపత్రిని కడుతూ కూలి పని చేస్తున్న దశ్యం శుక్రవారం పాత్రికేయల కెమెరాకు చిక్కింది. కూలి పని చేస్తున్నావ్ ఏంటని పాత్రికేయులు పలకరించగా ఎంపీటీసీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ న్యాయబద్ధంగా సేవలం దించడమే నా నైజం అని అన్నారు. ఎంపీపీ పై అవిశ్వాసం పెట్టిన విషయం తెలిసిందేనన్ని అవిశ్వాసం పెట్టిన అధికార పార్టీకి చెందిన నాయకులు తనకు అరకోటి రూపాయల ఆఫర్ ఇచ్చారని వెల్లడించారు. అందులోనే దళిత బంధు కూడా ఇస్తామని మద్దతు ఇవ్వాలని కోరినట్టు చెప్పారు. తాను ఆ డబ్బులకు లొంగలేదని అన్నారు. ప్రజలు నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తనను ఎంపీటీసీని చేశారని అన్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు న్యాయపరంగా నిబద్ధతతో ప్రజలకు సేవలు అందిస్తారని తెలిపారు.

రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో మెదలాలి : ఎస్సై

నవతెలంగాణ గణపురం

మండలంలో ఉన్న రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో మెదడాలని ఎస్సై మచ్చ సామామూర్తి తెలిపారు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనవద్దని భూతగాదాలు ఇతర క్రిమినల్ కేసులలో ఎలాంటి గొడవలలో ఇన్వాల్వ్ కావద్దని హెచ్చరించారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలలో పాల్గొన్నట్లయితే వారి మీద కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు.రుగుతుందని హెచ్చరించారు ప్రతి ఒక్కరి మీద పోలీసు వారి నిఘా ఉంటుందని ప్రతి 15 రోజులకు ఒకసారి పోలీస్ స్టేషన్ కి విధిగా హాజరు కావాలని తెలిపారు.

జిల్లా ఎస్పీని కలిసిన సఖి కేంద్ర నిర్వాహకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాసూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పుల్ల కరుణాకర్ ను సఖి కేంద్ర నిర్వాహకులు శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ సఖి కేంద్ర నిర్వహణ తీరుపై ఆయనకు వివరాలు అడిగి తెలుసుకున్నారు.సఖి కేంద్ర పరిధిలో జరిగే 5 రకాల సేవలపై నిర్వాహకులు ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో సఖి కేంద్ర నిర్వాహకురాలు క్యాతం గాయత్రి,కౌన్సిలర్ పోత మాధవి తదితరులు ఉన్నారు.

జిల్లా పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్టు ఆఫీసర్, ఆపరేషన్స్‌గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్‌కుమార్ నియామకం

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల ఎంటీం సెక్షన్, ఆపరేషన్స్ ఇన్స్పెక్టర్ గా సంతోష్ కుమార్ ను నియమించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. 2009 ఆర్ఎస్ఐ బ్యాచ్ కి చెందిన సంతోష్ కుమార్ మొదటగా దేశంలోనే గొప్ప చరిత్ర కలిగిన ఎలైట్ ఫోర్సెస్ (ఉన్నత బాలగాలు) అయిన ఆక్టోపస్ విభాగం నందు 6 సంవత్సరాలు ససేవలు అందించగా అట్టి సేవలు గర్తించిన ప్రభుత్వం కఠిన సేవ పతకంతో సత్కారించింది.ఆ తరువాత 3 సంవత్సరాలు ఆసిఫాబాద్ జిల్లాలో,2019 నుండి భూపాలపల్లి జిల్లాలో విధులు నిర్వహించగా ప్రస్తుతం ములుగు జిల్లా కు బదిలీపై వచ్చారు. నూతన జిల్లా అయినప్పటికీ తగువిధంగా అభివద్ధి చేస్తున్న జిల్లా ఎస్పీ కి సహకరిస్తూ వారి ఆజ్ఞలను పాటించి మరింతగా అభివద్ధి చెందించేలా కషి చేస్తానని తనకు ఈ అవకాశం ఇచ్చినందుకు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం కు కతజ్ఞతలు తెలిపారు.

మొరంచ బాధితులకు రెడ్డి సేవా సంఘం బాసట

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



మంథని రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో శు క్రవారం జయశంకర్ జిల్లా మోరంచపల్లి వరద బాధితులకు జిల్లా అధ్యక్షులు చందుపట్ల తిరుపతిరెడ్డి నాయ కత్వంలో విరాళం అందజేశారు. వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన భూపాలపల్లి మండలం మొరంచ పల్లె గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులను ఆదుకోవడంలో భాగంగా మంథని రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో 52 కుటుంబాలకు కుటుంబానికి మూడు వేల చొప్పున లక్ష 56 వేల రూపా యలను ఇంటింటికి తిరిగి అందజేశారు. మంథని రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు మందల సత్యనారాయణ రెడ్డి ,బెల్లంకొండ రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, రాజిరెడ్డి లంబు ప్రభాకర్ రెడ్డి, మారం సత్యనారాయణ రెడ్డి చందుపట్ల సత్యనారాయణ రెడ్డి గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని రెడ్డి కులస్తులకు ఇంటింటికి తిరుగుతూ మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఎంతో పెద్ద మనసుతో పెద్దపెల్లి జిల్లాలోని మంథని రెడ్డి సేవా సంఘం జయశంకర్ జిల్లా మొరంచపల్లి బాధితులకు అండగా నిలిచిన సందర్భంగా వారిని భూపాలపల్లి రెడ్డి సేవా సంఘం నాయకులు బిల్లా రాజిరెడ్డి కుమార్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి బైరెడ్డి లక్ష్మారెడ్డి, మాడ హరీష్ రెడ్డి గోలి దామోదర్ రెడ్డి మొరంచపల్లి గ్రామస్తులు బండ లింగారెడ్డి నూకల నరసింహారెడ్డి తిరుపతి రెడ్డి అభినందించారు.

జిల్లా అధికారులను కలిసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి జయశంకర్ జిల్లా కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పుల్ల కరుణాకర్ ను శుక్రవారం జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించి శాలువాతో సన్మానించారు ఆదేవిధంగా జిల్లా అదనపు ఎస్పీ రమేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేష్ జిల్లా సబ్ రిజిస్టర్ మహమ్మద్ తస్లిమా బేగం తదితరులను మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎంఎస్పి సీనియర్ నాయకులూ హన్మకొండ జిల్లా ఇంచార్జి అంబాల చంద్రమౌళి ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు గట్ల రాజన్న, బొల్లి బాబు, బట్టు విజయ్, గాజుల బిక్షపతి, దోర్నాల రాజేందర్ తదితరులున్నారు.

నూతన ఎస్సైకి బీఎస్పీ సన్మానం

నవ తెలంగాణ - కాటారం

కాటారం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై అభినవ్ ను శు క్రవారం బీఎస్పీ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు రామిల్ల రాకేష్ ఆధ్వర్యంలో బీఎస్పీ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ కందుగుల రాజన్న ,కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ,ప్రధాన కార్యదర్శి ఎం డి మౌలానా, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ఇస్సం మహేందర్ ,సెక్టార్ అధ్యక్షుడు బీరెల్లి మహేష్ పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన నాయకులు

నవతెలంగాణ-గణపురం

గణపురం పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్సై మచ్చ. సాంబమూర్తిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెపాక రాజేందర్ , వైస్ ఎంపీపీ విడిది నేని అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి బువన్ సుందర్, మండల ఎస్సీ సెల్ అక్షులు ఆరుముళ్ళ ఎల్లస్వామి, మండల అధికార ప్రతినిధి మామిళ్ళ మల్లికార్జున్ గౌడ్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ములుగూరి రాజు (ఉపసర్పంచ్) దుర్గయ్య కలిశారు వీరితోపాటు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ధర్మసమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు, కండె రవి, కోగిల జితేందర్, కుర్రి స్వామి, కండెసదయ్య, పోనగంటి సతీష్ ఇంజపెల్లివిక్రమ్, కలిశారు. అదేవిధంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్ నాయకులు పోషాల రాంబాబు,సకినల హరి శంకర్,పస్తం రమేష్, గుర్రం కుమార్ తదితరులు పాల్గొన్నారు

పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం

1989బి1990 పదవ తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం మొరంచపల్లి వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించారు. మోరంచ వరద తాకిడికి సర్వస్వం కోల్పోయి న ఐదు కుటుంబాలకు కి 2000 చొప్పున ఆర్థిక సహాయం అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డూరి శ్రీధర్ రావు, నరహరి కరుణాకర్ రెడ్డి, రమేష్, గంగాధర్, పురుషోత్తం రావు, శ్రీనివాస్, శివశంకర్, విజయభాస్కర్ రెడ్డి, విశ్వేశ్వర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

ముర్రుపాలే రోగ నిరోధక శక్తి పెంచుతుంది

నవతెలంగాణ-గణపురం

పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగిస్తేనే జీవితకాలం రోగ నిరోధక శక్తి పెంచుతుందని అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు భాగంగా 4.5. అంగన్వాడి కేంద్రాలలో పోషక ఆహారం పంపిణీ చేశారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు తాగిస్తే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరు నెలలపాటు బిడ్డకు తల్లి పాలే శ్రేష్టమన్నారు. బిడ్డకు పాలు ఇవ్వకపోతే కలిగే నష్టాలను వివరించారు. అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి. వెంకటరమణ .కమిటీ సభ్యులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు

తల్లిపాలే బిడ్డకు మొదటి వ్యాక్సిన్

నవతెలంగాణ -మహాముత్తారం

తల్లిపాలే బిడ్డకు మొదటి వ్యాక్సిన్ అని పెగడపల్లి అంగన్వాడీ టీచర్లు రజిత, విజయ అన్నారు. శుక్రవారం మహ ముత్తారం సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు మండలంలోని పెగడపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంపూర్ణ ఆరోగ్య వంతులైన శిశువులు దేశానికి సంపద అని, అలాంటి శిశువుకు జన్మనివ్వాలంటే గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. గర్భిణులు సమతుల పోషకాహారం తీసుకోవాలని అన్నారు. స్థానిక సర్పంచ్ కొర్ర వినోద, పిల్లలు, తల్లులు, బాలింతలు, మహిళలు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ - ములుగు

గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సర్కిల్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలలో బాగంగా శుక్రవారం ములుగు సెక్టార్ లోని ఎస్టీ కాలనీ,గడిగడ్డ, గొల్లవాడ, బ్యాంక్ కాలనీ, వీవర్స్ కాలనీ, ప్రేమ్ నగర్,మాధవరావుపల్లీ, మదనపల్లి,పొట్లాపూర్, ఎస్సీ కాలనీ, అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు లక్ష్మీకాంతమ్మ సుగుణ, సుభద్ర, మమత, విజయలక్ష్మి భారతి, లత, భారతమ్మ విజయ, జ్యోతి, శ్రీలత, వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్‌కు సహాయం

నవతెలంగాణ-చిట్యాల

గత వారం రోజుల క్రితం వరద నీటిలో మునిగిపోయిన వెంకటేశ్వర్ల పల్లి మినీ అంగన్వాడీ టీచర్‌కు శుక్రవారం తోటి అంగన్వాడి టీచర్లు బియ్యం నిత్యావసర సరుకులు అందించారు. మండలంలోని ముచినిపర్తి గ్రామ శివారు వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ లావణ్య చెందిన తన ఇల్లు, అంగన్వాడీ సెంటర్, వరదలో మునిగి ఆహారపు వస్తువులు పూర్తిగా ధ్వంస మయ్యాయి. స్పందించిన చిట్యాల సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ అందరూ కలిసి లావణ్య టీచర్ కుటుంబానికి ఆర్మీ వస్తువులు నిత్యవసర సరుకులు అందజేశారు సూపర్వైజర్ జయప్రద తో కలిసి అంగన్వాడీ టీచర్స్ సంధ్యారాణి రమణమ్మ త్రివేణి పుష్ప భాగ్యలక్ష్మి లు టీచర్స్ పాల్గొన్నారు.

ముర్రి పాలు పుట్టిన బిడ్డలకు ఎంతో బలం

అంగన్వాడి సూపర్వైజర్ అరుణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ముర్రి పుట్టిన బిడ్డకు ఎంతో బలమని పుట్టిన బిడ్డకు గంటలోపు పట్టించా లని భూపాలపల్లి అంగన్వాడి సూపర్వైజర్ వనపర్తి అరుణ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్ లో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ముర్రి పాలు మూడు రోజులు పట్టిస్తే వారిలో రోగనిరోధక శక్తి పెరుగుతుంద న్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని. ఇలా చేయడం వల్ల తల్లికి బిడ్డకు ఇద్దరికి లాభాలు ఉన్నాయన్నారు. బిడ్డలకు డయేరియా, నిమోనియా ఉబకాయం వంటి వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుందన్నారు. తల్లికి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ , కాన్పు ఎడం, తల్లి బిడ్డల అనుబంధం ఏర్పడుతుందని వివరించారు. ఈ ర్యాలీలో హనుమాన్ నగర్ 1, 2 అంగన్వాడి కేంద్రాల టీచర్లు బండారి పుష్పలత, ఆర్. పద్మ, కౌన్సిలర్ ముంజాల రవీందర్, ఆశ వర్కర్ రజిత, తల్లులు, గర్భిణీలు, పిల్లలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అపన్న హస్తం



నవతెలంగాణ-లింగాలఘనపురం

బాధిత కుటుంబానికి అపన్న హస్తంగా నిలిచిన యువ నాయకుడు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఎల్ఓసి లక్ష రూపాయల చెక్కును శుక్రవారం అందజేశారు. మండలం కుందారం గ్రామానికి చెందిన బైరు చంద్రమౌళి కిడ్నీ సమస్యతో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు రూ.లక్ష చెక్కును అంద జేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకున్న జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ వెంకన్న



నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట తహశీల్దార్ ఎం. వెంకన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన పి.శ్రీనివాస్ బదిలీపై నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంకు బదిలీ కాగా సూర్యాపేట జిల్లాలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎం.వెంకన్న నర్మెట్ట మండలానికి తహసీల్దార్‌గా వచ్చారు. ఈసందర్భంగా తహసీల్దార్ వెంకన్న మాట్లాడుతూ రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ కిషోర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సాయిబాబా, వీఆర్ఏలు కర్ణాకర్, మంచినీళ్ల రవీందర్, అబ్బయ్య, అనిల్, రాజు, అనిత, శ్రీదేవిలు శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలకు అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామ శివారు పీకే తండా గ్రామపంచాయతీ పరిధిలో మరణించిన బీఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు జాటోత్ విమల, జాటోతు పుల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసి వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ పల్లె దేవమ్మ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్‌గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నకిరకంటి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బానోత్ భీమ్లా నాయక్ అనారోగ్య సమస్యతో మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాలనుసారం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్‌గౌడ్, వెంకటాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు మొగుళ్ళ లింగన్నగౌడ, తోలుపునూరి వెంకన్న, రాయిపెల్లి సదానందంగౌడ్, హుస్సేన్,. సుధాగాని సోంబాబు, రమేష్, చిన్న సురేష్, శోభన్, వెంకన్న, వినయ్, బల్ల ప్రభాకర్, బి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ-బయ్యారం

రైతులకు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పంట పొలాల్లో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సూచన మేరకు రైతు బంధు సమితి మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు కలిసి కేసీఆర్ కు పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో మండల రైతుబంధు సమితి అధ్యక్షులు రేఖఉప్పలయ్యయాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి గౌడ్, మండల ఉపాధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి పొడుగు సుగుణ, మండల ప్రచార కార్యదర్శి పర్షిక రాజు, బయ్యారం ఎంపీటీసీ తిరుమల శైలజరెడ్డి, బయ్యారం సర్పంచ్ ధనసరి కోటమ్మ, కొండ్రెడ్డి సోమిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెరుకుపల్లి రవి, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ బండమీది వీరన్న, సూరం రవీందర్‌రెడ్డి, నాయకులు వెంకన్న, తునికిపాటి నాగేందర్, తొట్టి కృష్ణ, రామారావు, శివాజీ, రఘుపతి, సుధాకర్, సోమయ్య, వెంకన్న, వీరబాబు, అనిల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎం ల అక్రమ అరెస్ట్‌లు సరైంది కాదు

నవతెలంగాణ-గార్ల

గత 16 సంవత్సరాల నుండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారిని రెగ్యులర్ చేయాలని సెకండ్ ఏఎన్ఎంలు జి.పార్వతీ, ఎం.సునీత లు ప్రభుత్వాన్ని కోరారు. సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని శుక్రవారం హైదరాబాదు లోని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని వెళ్తున్న సెకండ్ ఏ ఎన్ యం లను ఎస్సై బానోత్ వెంకన్న అధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీసు స్టేషను లో నిర్బంధించారు. అరెస్ట్ అయిన సెకండ్ ఏఎన్ఎంలను సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ పోలీసుస్టేషనుకు వెళ్లి సంఘిబావం తెలిపారు. అరెస్టయిన వారిలో జె.సడాలి, ఎం.నిర్మలా, కవితా తదితరులు ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ - చిన్నగూడూరు/మరిపెడ

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా రైతుబంధు సమితి సభ్యులు జరుపుల కాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాల్యతండ గ్రామ పంచాయతీ యందు రైతు రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ల కు కతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే రైతు సంక్షేమం కోసం పథకాలు అమలు అవుతున్నాయన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారంలో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ పార్టీ అధ్యక్షుడు బానోత్ వీరన్న, వెంకన్న, వార్డ్ సభ్యులు బాబురావు, మలు, భీమా గొల్య, వెంకన్న, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడు జర్పుల సురేష్, గ్రామ యువకులు జర్పులాల్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా మహేందర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-పెద్దవంగర

మండల నూతన తహశీల్దార్‌గా వీరగంటి మహేందర్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రమేష్ బాబు రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట తహశీల్దార్ గా బదిలీ కావడంతో, ఆయన స్థానంలో హన్మకొండ జిల్లా నడికూడ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న మహేందర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన తహశీల్దార్‌కు ఘనంగా స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ, పారదర్శకంగా పనిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ భూక్యా లష్కర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీష, సిబ్బంది సాయి, వీరాస్వామి, స్వరూప పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎం అనే పదంలోని వివక్షత ఉంది

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రెండో ఏఎన్ఎం అనే పదంలోనే ఈ ప్రభుత్వానికి వివక్షత ఉందని ఉమ్మడి మండల పరిధిలోని ఏఎన్ఎం లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ హక్కుల సాధన కోసం అసెంబ్లీ ముట్టడిలో భాగంగా శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తాము పని ఒత్తిడిని సైతం ఎదుర్కొంటూ, ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా సేవలు అందిస్తున్న తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. అరెస్టులతో తమ హక్కులను హరించలేరని ప్రస్తుత కాలంలో శ్రమదోపిడికి గురవుతున్న వారిలో తాము ఉన్నామని గుర్తించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంలు డి. సునీత, వనజ, కె.లత, రేఖ, భవాని, ఎలీషా, సిహెచ్.కవిత, ప్రేమలత, హైమావతి, స్వప్న ఝాన్సీ, తదితరులున్నారు.

అక్రమ అరెస్ట్‌లతో ఉద్యమాన్ని ఆపలేరు









నవతెలంగాణ-నరసింహులపేట(కొరివి)

అక్రమ అరెస్టుల తో ఆందోళనకు గురి చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకుంటున్న గ్రామపంచాయతీ కార్మికులు ఇందులో భాగంగా కురవి మండల సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ మేము చేసేది న్యాయబద్ధమైన సమ్మె అని మేము చట్ట విరుద్ధంగా చేసే డిమాండ్లు కాదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ అక్రమ అరెస్టు చేసిన మా గ్రామపంచాయతీ కార్మికులు మంజూర అలీ శ్, రామచంద్రయ్య, లచ్చయ్య సొందు కృష్ణ, జె.శ్రీనులను విడిచి పెట్టాల్సిందిగా కోరుతూ ఈఅసెంబ్లీ సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికుల గురించి మంత్రులు మాట్లాడవలసిందిగా కోరుతూ అరెస్టు చేసిన కార్మికులను తక్షణమే విడిచిపెట్టకపోతే సమ్మెను ఉధృతం చేసి ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇందులో భాగంగా సిఐటియు మండల కన్వీనర్ సోషల్ మీడియా మండల ఇన్‌ఛార్జ్ రమేష్ మల్లయ్య, ఉపేంద్ర చారి, సుగుణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గార్ల: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారించాలని గత నాలుగు వారాలుగా సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా వారిని అక్రమంగా అరెస్టులు చేయడం హేయమైన చర్య అని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, జీపి కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అప్పిరెడ్డిలు అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పాలకుర్తి లో ఉన్న పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటి ముందు శాంతి యుత ఆందోళన వెళ్లేందుకు సిద్ధమైన జీపి కార్మికులను ఎస్సై బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్థానిక స్టేషన్‌లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ స్థానిక నెహ్రూ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో లో సిఐటియు నాయకులు ఎం.గిరిప్రసాద్, పి.దాస్, సుధాకర్, అశోక్, శ్రీను, ప్రభాకర్, బాలకృష్ణ, జీపి కార్మికులు, అరెస్టయిన వారిలో బి.అప్పిరెడ్డి, దస్తగిరిశ్రీను, రాజేష్, సర్వయ్య తదితరులు ఉన్నారు.

లింగాలగణపురం: శాంతియుతంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసనలు వ్యక్తం చేస్తున్న కార్మికులను అక్రమ అరెస్ట్ చేసి ఉద్యమాన్ని ఆపలేరని ఆ సంఘం మండల అధ్యక్షుడు యాకుబ్ ఆవేదన వ్యక్తంచేశారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు గత 30 రోజుల నుండి వివిధ డిమాండ్ల మీద సమ్మె చేయుచున్నారు. వీరి యొక్క డిమాండ్లను ప్రభుత్వం వారు పరిష్కరించనందున శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గ పాలకుర్తి క్యాంప్ ఆఫీస్ ముట్టడికి జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులందరూ ముట్టడి చేయడానికి బయలుదేరారు. జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరిని ముందస్తు అరెస్టులు చేయడం జరుగుతున్నది. ఇట్టి అరెస్టులకు గ్రామపంచాయతీ కార్మికులు బెదిరేది లేదని హెచ్చరించారు. లింగాల గణపురం మండల అధ్యక్షుడు తిప్పారపు యాకోబు, ప్రధాన కార్యదర్శి ధర్పల్లి పాండురంగం, కార్యదర్శి భైరపాక నరసింహులు, రాగల మహేందల్, కడిగం జానయ్య, ఆమ్లాల భాస్కర్, మంద సత్యనారాయణ, బోస్ సత్యనారాయణ తదితరులను అరెస్టు చేయడం జరిగింది.

బచ్చన్నపేట: గ్రామపంచాయతీ ఉద్యోగులు చేస్తున్న నిరసనలలో భాగంగా రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు పాలకుర్తి కార్యక్రమంలో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో నిరసనలు తెలిపారు. గ్రామపంచాయతీ ఉద్యోగులను ఉదయం ఐదు గంటలకి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల కోసమే చేపడుతున్న నిరసనల్లో భాగంగా పాలకుర్తికి పిలుపునిచ్చిన రాష్ట్ర సంఘ నాయకుల పిలుపుమేరకే తరలించి వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకుడు శ్రీనివాస్, కారో బార్లు ప్రభాకర్, రాజు, నాగయ్య , బాబుగౌడ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, నరసయ్య, లలిత, అంజి, లచ్చమ్మ,అశోక్, దయాకర్, కృష్ణయ్య, దేవయ్య, కర్ణాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు: రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై దశల వారీగా ప్రచార, ఆందోళనలు నిర్వహించి శుక్రవారం హైదరాబాద్ కు తరలి వెళ్తున్న ఐఎఫ్‌టీయు కార్మికులను పాలకుర్తిలో పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికమని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం తొర్రూరులోనీ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో చింతా నవీన్, బానోతు బాలు, మంగళపెల్లి ప్రసాద్, అర్వపల్లి వెంకన్న, నరసింహ, సేగ్గం యాకయ్య, వెంకన్న, సంపత్, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు





నవతెలంగాణ-నరసింహులపేట

నరసింహుల పేట మండల కేంద్రంలోనీ రామన్నగూడెం గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించి తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయాలని సర్పంచ్ నరసయ్య అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిపాలు అమృతం తల్లి పాలు బిడ్డకు అమృతం. బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో వ్యాధి నిరోధకశక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. బిడ్డ రోగాల బారిన పడకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయన్నారు.. పుట్టిన బిడ్డకు తల్లి పాలుపడితే బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుంది. పసి పిల్లలకు అమృతం వంటి తల్లిపాలు, వాటి విశిష్టతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయ, అంగన్‌వాడీ టీచర్ ఉపేంద్ర, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు. తదితరులు పాల్గొన్నారు.

గార్ల: నవజాత శిశువులకు తల్లి పాలు అమూల్యమైనవని, పిల్లలకు తల్లి పాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలు రకాల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని తల్లి పాలే బిడ్డ కు శ్రేయస్కరమని సూపర్ వైజర్ గోపమ్మ అన్నారు. మండలంలోని పుల్లూరు సెక్టార్ పరిధిలో సూర్య తండా అంగన్ వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు విక్టోరియా,ఝాన్సీ, బాలింతలు, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు.

నర్మెట్ట: తల్లి పాలు పుట్టిన బిడ్డకు ఎంతో ప్రాముఖ్యం , బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలని ఐసిడియస్ సూపర్ వైజర్ రమాదేవి అన్నారు. శుక్రవారం నర్మెట్ట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఐసిడియస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐసిడియస్ సూపర్ వైజర్ రమాదేవి మాట్లాడుతు ముర్రు పాలు పిల్లలకు వ్యాధి నిరోధక శక్తిని స్తాయన్నారు. తల్లిపాలలో అన్ని పోషకాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిశోర్, డా. సునంద, ఎండి సులతన, అంగన్‌వాడీ, టీచర్లు విజ యలక్ష్మి ,శోభ, స్వరూపరాణి, సృజన, ఆశలు పాల్గొన్నారు.


బోధన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-పెద్దవంగర

ఉపాధ్యాయులు మారుతున్న పరిస్థితులు, అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అకాడమిక్ సబ్జెక్టులకు జోడిస్తూ, బోధన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని విద్యాశాఖ జిల్లా పరిశీలకులు మహంకాళి బుచ్చయ్య, నోడల్ ప్రధానోపాధ్యాయుడు అల్లందాసు భిక్షపతిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో 'తొలిమెట్టు కార్యక్రమం' పై ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తరగతులకనుగుణంగా సబ్జెక్టులపై ప్రతి విద్యార్థి కనీస సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. బోధన అభ్యసన ప్రక్రియలను సులభతరం చేసేందుకు వర్క్‌బుక్‌లు సమకూర్చగా, శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా విద్యార్థుల ఉన్నతికి పాటుపడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్పీలు కవిరాజు, మురళి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు సంతోష్, నిరంజన్, రంగన్న రమాదేవి పాల్గొన్నారు

ఎంపీ కవిత పరామర్శ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోనీ అయోధ్యపురం గ్రామానికి చెందిన పూజారి శంకర్ తల్లి కోమురమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు, మాలోత్ కవిత శుక్రవారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంపీ వెంట సర్పంచ్ తులసీరామ్, ఐలయ్య, జాను, అనపురపు యాకయ్య, మొలుగాని భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ వెంకటరెడ్డికి నాయకుల నివాళి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ పింగిలి వెంకట్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం పలు పార్టీల నాయకులు కుటుంబసభ్యులను పరామర్శించి నివాళులర్పించారు అంతిమయాత్రలో పాల్గొన్నారు. గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త చల్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ బీరం సంజీవరెడ్డి, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునావత్ రాధా , మైనార్టీ రాష్ట్ర నాయకులు యాకుబ్ పాషా గూడూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సునావత్ రమేష్, మాజీ మండల అధ్యక్షులు కత్తి స్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, పోనుగోడు సర్పంచ్ నల్ల మాస వెంకన్న కటార్ సింగ్, రహీం భాష ముత్యం శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు సురే ందర్, బిజెపి మండల అధ్యక్షులు వాంకుడోత్ మోతీలాల్‌లు పరమర్శించారు.

సుప్రీం కోర్టు స్టే పట్ల కొమ్మూరి హర్షం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాహూల్ గాంధీపై నమోదైన కేసు విషయంలో సుప్రీం కోర్టు స్టే ఇవ్వడం పట్ల టిపిసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాహూల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడో యాత్ర వల్ల ప్రజల్లో వచ్చిన స్పందనను చూసి ఓర్వలేక బిజెపి నాయకులు ఆయనపై కుట్రపన్ని పార్లమెంటుకు రావద్దనే దురాలోచనలో న్యాయమే గెలిచిందని పేర్కొన్నారు. మణిపూర్‌లో సభ్య సమాజం తలదించుకనే సంఘటనలు జరుగుతుంటే మోదీ, అమిత్‌షాలు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బిజెపికి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అభిప్రాయపడ్డారు.

అంగడి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-జఫర్‌గడ్

అంగడి అభివద్ధికి గ్రామపంచాయతీ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జనగాం జిల్లా ఉపాధ్యక్షులు .మేకల మల్లేష్, ఎక్కల రాజాబీరయ్యలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో వారంలో ప్రతి శుక్రవారం జరిగే అంగడిని సందర్శించి వారు మాట్లాడారు.. రాష్ట్ర వ్యాప్తంగా అంగడిల అభివృద్ధికై నిధులు కేటాయించాలని, సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా నాయకులు బెల్లి అజయ్, సంఘం మండల అధ్యక్షులు కత్తుల రాజు, ఉపాధ్యక్షులు గజ్జి రాజు, జంగిలి శేఖర్, మంచాల ఐలయ్య, కత్తుల కోటి, మంచాల అశోక్, జల్లెల్ల కుమార్, కత్తుల చిన్న రాజు, తీగల రాజు, నక్క మల్లేష్, మరికొంతమంది పాల్గొన్నారు.

మాకులస్తులను చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వాలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

మాకులస్తులను చిన్నచూపు చూస్తూ ప్రభుత్వ పథకాలు మాకు అందకుండా పోతున్నాయని నక్క పిట్టల సంఘ ఉపాధ్యక్షులు కాలియా చిట్టిబాబు అన్నారు. శుక్రవారం మండలంలో ఆయన మాట్లాడుతూ అడవీనే నమ్ముకుని బతుకుతున్న మాకు దళిత బంధు తరహాలో రూ.పది లక్షలు ఆర్థికసాయంయం అందించి మా కులస్తులను అభివృద్ధి పరచాలని ఆయన జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో గుడిసెలు వేసుకున్న వారి వద్దకు వెళ్లి జీవన స్థితిగతులను తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి అన్ని కులాలను వర్గాలను చేయూతనిస్తున్న క్రమంలో మా కులానికి కూడా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. వీరి వెంట రాష్ట్ర జిల్లా సంఘ నాయకులు పాల్గొన్నారు.

మసి పూసి మారేడు కాయలు చేయడం

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

మసి పూసి మారేడు కాయలు చేయడం ముఖ్యమంత్రికి వెన్నతో పెట్టిన విద్య కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పంచ వెంకట్ రెడ్డి అన్న శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.. మాజీ టీపీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు కిసాన్ స్టేట్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి లతో కలిసి మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో మాట్లాడుతూ రైతు రుణమాఫీ విషయంలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మసిబూసిమారేడు కాయ చేయడం ఆయనకు అలవాటయిందని ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఆర్టీసీని గవర్నమెంట్ లో విలీనం చేస్తామని చెప్పడం, ఆ తర్వాత రైతు రుణమాఫీ అని చెప్పడం మొదటగా ఆర్టీసీ విషయంలో ఆర్టీసీ విలీనం చేయనని మీడియా ముందు కుండబద్దలు కొట్టిన మన కేసీఆర్ ఇవాళ కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దాన్ని విలీనం చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు స్థానిక రాజు, కోడూరి మహాత్మాచారి, జిల్లా ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చెరుకూరు శ్రీనివాస్, జిల్లా ఓబీసీ సెక్రెటరీ నర్మెట్ట ఆంజనేయులుగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్‌రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి జంగిలి స్వామి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రాజేష్ ఖన్నా, మండల కార్యదర్శి దాచారం కిష్టయ్య, బచ్చన్నపేట టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఆలువాల రమేష్, సీనియర్ నాయకులు మూల రాజిరెడ్డి, దేవి ఎల్లారెడ్డి ఎనుగుల రాంరెడ్డి, నక్కవానిగూడెం, గ్రామ శాఖ అధ్యక్షుడు బోధ బట్ల అయిలయ్య, మల్లా సిద్ధులు ఇమ్మడి భూపాల్ రెడ్డి, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పేద ప్రజలకు అన్ని రకాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలుస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన రాజిరెడ్డి అనారోగ్యానికి గురి కాగా చికిత్స కోసం డబ్బు అవసరం పడ్డ విషయాన్ని తెలుసుకున్న కిరణ్‌కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధితునికి రూ.60 వేలను మంజూరు చేయించారు. శుక్రవారం బాధితునికి అతిని ఇంటి వద్దనే చెక్కును అందించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ వాంకుడోతు అనిత, బిఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రభాకర్, ఎంపిటిసి తీగల సిద్దు గౌడ్, వేముల లక్ష్మన్‌గౌడ్, ఆకుతోట మురళీకృష్ణ, గుండు శ్రవణ్, వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం



నవతెలంగాణ-నర్సింహులపేట

పరిసరాలను పరిశుభ్రతగా ఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని స్థానిక సర్పంచ్ వేముల రజితరామ్ రెడ్డి, ఐకెపి సిసి బీముడు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ వేముల రజితరామ్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఫ్రైడే డ్రైడేపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటిలో చెత్త బుట్టలు, ఇంకుడు గుంతలు, మరు గుదొడ్ల ను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. మలేరియా, డెంగీ రాకుండా నివారణ ఒక్కటే ముఖ్యమన్నారు. పరిసరాల్లో నీరు నిల్వ లేకు ండా జాగ్రత్త పడాలని సూచించారు. ప్రజలందరూ శుక్రవారం డ్రైడే పాట ించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ సోమ్ లాల్, అంగన్వాడి టీచర్లు లలిత, శ్రావణి, సరోజన, సుహాసిని, వివో ఏ సుశీల, మహిళా సంఘ సభ్యులు సునీత, మంజుల, తదితరులు ఉన్నారు.

ఆగస్టు 10లోపు గృహలక్ష్మి లబ్ధికోసం దరఖాస్తు చేసుకోవాలి

◆ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ◆ జిల్లాకు 4150 గృహలక్ష్మి ఇండ్ల కేటాయింపు



నవతెలంగాణ-భూపాలపల్లి

ఆగస్టు 10 లోపు గహలక్ష్మి కింద లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గహలక్ష్మి పథకంఅమలుకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, భూపాల్ పల్లి జిల్లా లో ఉన్న భూపాల పల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి 2650 ఇండ్లు, మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన మండలాలకు 1500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. జిల్లాలో గృహలక్ష్మి పథకం కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా తయారు చేస్తున్నామని, గహలక్ష్మి పథకం లబ్ధి కోసం అవసరమైన వారు తమ దరఖాస్తులను ఆగస్టు 10లోపు మండల కార్యాలయాల్లో, మున్సిపాలిటీ కార్యాలయంలో లేదా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక గృహలక్ష్మి కౌంటర్లలో సమర్పించాలని తెలిపారు. ఆగస్టు 10 వరకు వచ్చిన దరఖాస్తుల జాబితా రూపొందించి జిల్లాల్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి విచారణ చేపడతామని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆహార భద్రతకార్డు ఉన్నవారికి, సొంతఇండ్లు లేని వారికి, ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 59 కింద లబ్ది పొందని వారిని అర్హులుగా ఎంపిక చేయడం జరుగుతుందని, ఆగస్టు 20వ తారీకు వరకు క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, ఆగస్టు 25 నాటికి జిల్లాకు కేటాయించిన గహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గృహలక్ష్మి కింద లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, గహలక్ష్మి ఇండ్ల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే సమీప ప్రభుత్వ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని, ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో మున్సిపాలిటీ కార్యాలయంలో, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ఆగస్టు 10లోపు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం

నవతెలంగాణ-ములుగు (కన్నాయిగూడెం)

మండల కేంద్రంలో శుక్రవారం రైతు వేదిక ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ కన్నాయిగూడెం మండల కమిటీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా, రైతుబంధు సమితి, అధ్యక్షులు పల్లా బుచ్చయ్య హాజరై మాట్లాడుతూ రైతుబాంధవులు రైతులకు కేసీఆర్ రూ. 1లక్షలలోపు రుణమాఫీ చేస్తునందుకు గాను ఆనందం వ్యక్తం చేస్తు, భారతదేశంలో ఏ రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఏ ముఖ్యమంత్రి చేయని రైతురుణమాఫీనీ సీఎంకేసీఆర్, చేశారన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో రైతు పక్షపాతి కెసిఆర్‌కు రైతులు రుణ విముక్తులై సంతోషంగా ఉండాలని వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపడానికి 1,లక్ష రూపాయల లోపు రైతు రుణ మాఫీని చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని యావత్ తెలంగాణ రాష్ట్ర రైతులందరూ సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటార న్నారు. ఈ కార్యక్రమంలో నరెడ్లఅశోక్, పూజారి సత్యనారా యణ, చిట్టెం శ్రీనివాస్, కొంచర్ల ముత్తయ్య, కావిరి చిన్ని కృ ష్ణ, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ పోడెంశోభన్, గుర్రెవుల ఎంపీటీసీ, ఆలం నర్సక్క, రాంబాబు, రాజన్నపేట సర్పంచ్ అలెం ప్రభాకర్, మంచాల లక్ష్మినారాయణ, మావూరి వెంకట య్య, చిలుముల రాంబాబు, కావిరి రాంబాబు, ఆకుల నా రాయణ,వనపర్తి రామయ్య, టౌన్ అధ్యక్షులు వాసంపెల్లి రాంబాబు, ముప్పనపెల్లి లక్ష్మయ్య, సింగారం,గడ్డం నరేంద ర్, దేవర సుధాకర్, తిప్పనపల్లి నవీన్, కుంచనపల్లి రాజబాబు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించి ఇవ్వాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ గహాలు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటకష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నేతాజీ నగర్ గ్రామంలో వరదల వల్ల నష్టపోయిన 50 కుటుంబాలకు దాతల సహకారంతో నిత్యవసర వస్తువులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వరదల వలన ప్రాణాలు కోల్పోతుంటే చర్యలు చేపట్టకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. అలాగే భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ వారు ముందుగా హెచ్చరించిన కూడా ముందస్తు చర్యలు చేపట్టకుండా ఇంత నష్టానికి పరోక్షముగా కారకులయ్యారు అని అన్నారు. ములుగు నియోజకవర్గంలో నేను స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా వరద బాధితులకు కనీస అవసరాలను తీరుస్తూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్న అని, కానీ మీరు మాత్రం కనీసంగా వరదల గురించి మాట్లాడకుండా ఉండడం విడ్డూరంగా ఉందని, వరదల్లో చిక్కుకుని మతి చెందిన కుటుంబాలకు వెంటనే 5లక్షల రూపాయలు, ఇండ్లు కోల్పోయి సర్వస్వం కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి, వంట సామాగ్రి కొరకు లక్ష రూపాయల సహాయం, నీట మునిగిన ఇండ్లకు లక్ష రూపాయల సహాయం అందించాలని, అలాగే వరదల వల్ల పొలాల్లో ఇసుక మేటలు పెట్టి పంటలు దెబ్బతిన్నాయని, ఎకరానికి 30,000/- రూపాయల తక్షణ సహాయం అందించాలని సీఎం కెసిఆర్ గారిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ చైర్మన్ పొన్నాల ఎల్లారెడ్డి మండల ఇంచార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, బద్దం లింగారెడ్డి, దేపాక కష్ణ, పంగ శ్రీను, కొర్ర శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోనిశనివారం 33 కేవి లైను మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8:00 ఉదయం గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిది లోని విద్యుత్ వినియోగదారులుకు అంతరాయం జరుగును. కావున విద్యుత్ వినియోగదారులటించలనే మహాదేవపూర్ విద్యుత్తు ఏ ఈ ఒక ప్రకటన పేర్కొన్నారు.

పేదోడి బతుకుపై పెద్దోడి దౌర్జన్యం

మిర్చికొట్టు నిర్వాహకుడిపై కాలనీవాసుల కక్ష

కిరణ్ అనుచరుల దౌర్జన్యం ... రోడ్డుపై న్యూసెన్స్

కేసు నమోదు చేసిన కేయూ ఎస్సై సురేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమాజంలో పేదోడిబతుకుపై పెద్దోడి దౌర్జన్యం పెరిగిపోతుంది. కేయూ పోలీసు స్టేషన్ పరిధి ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు మంత్రపురి కాలనీ రోడ్డు పక్కన మిర్చిబండి పెట్టుకొని బతుకుబండిని నడిపిస్తున్న పేదోడిపై కాలనీవాసులు కన్నెర్ర జేసారు. రోడ్డుపై బండిఎట్ల నడుపుకుంటావంటూ చాలెంజ్‌లపై చాలెంజ్‌లు విసురుతూ కిరణ్ తన అనుచరులతో రోడ్డుకు అడ్డంగా రెండుకార్లను పెట్టి దౌర్జన్యం చేయడం స్థానికులను విస్మయానికి గురిచేసింది. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. పోలీసులకు మేం ఏం చెబితే అది జరుగుతదంటూ మిర్చి బండి నడుపుకునే స్ట్రీట్ వెండర్‌పై అవాకులు చవాకులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేసారు. 100డయల్ చేసి వేధింపులకు గురి చేశారు. 100 డయల్ కాల్‌కు స్పందించి కేయూ ఎస్సై సురేష్ పోలీసుసిబ్బందిని ఘటన స్థలానికి పంపించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మిర్చి బండితో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని రోజులో మూడు గంటలు అమ్ముకొని బతికే నిర్వాహకుడిపై కాలనీవారు కక్ష సాధింపు చర్యకు పాల్పడుతున్నట్లు స్థానికులు పోలీసులకు వివరించారు. దీంతో పోలీసులు ఈ విషయాన్ని ఎస్సై సురేష్‌కు వివరించారు. మిర్చి బండి నిర్వాహకుడిపై కాలనీవాసులు దౌర్జన్యం చేయడమే కాకుండా కాలనీకి వెళ్లే రహదారికి అడ్డంగా కిరణ్ తన అనుచరులతో కార్లను పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగించడమే కాకుండా హన్మకొండ-కరీంనగర్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం చేస్తూ 10 మంది కాలనీవాసులు ఆందోళనకు దిగారు. పోలీసులు చూస్తుండగానే తంతు జరుగుతుండడా కానిస్టేబుళ్ల విషయాన్ని కేయూ ఎస్సై సురేష్‌కు వివరించారు. వెంటనే కేయూ ఎస్సై సురేష్ ఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేయవద్దని నివారించిన వినకపోవడంతో 8 మందిపై న్యూసెన్స్ కేసు నమోదు చేశారు. అనంతరం రోడ్డుకు అడ్డంగా వేసిన కంచెను స్వయంగా ఎస్సై సురేష్, ఇద్దరు కానిస్టేబుళ్లు తొలగించారు.

అక్రమ అరెస్టులు సరికావు



నవతెలంగాణ-హసన్‌పర్తి

పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు న్యాయమైన సమస్యల ను పరిష్కరించమంటే అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వానికి న్యాయం కాదని రాష్ట్ర జేఏసీ కోశాధికారి చాతల్ల సదానందం అ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పం దించి వెంటనే మల్టీ పర్పస్ వర్కర్ విధానం తొలగించి, కారో బార్, బిల్ కలెక్టర్లను సహాయ పంచాయతి కార్యదర్శిగా నియ మించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంచాయతీ ఉ ద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సిబ్బంది అం దరికి ప్రభుత్వ గ్రాంటు ద్వారా ప్రతినెల వేతనాలు చెల్లించాల న్నారు. గ్రామపంచాయతీలలో పచిచేసే వారు దళితులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అట్టడుగు వర్గాలవారు నిరుపేదలు చాలా సంవత్సరాల నుండి పనిచేస్తున్నారన్నారు. అందరిని పర్మినెంట్ చేయాలన్నారు.

ఈ సందర్భంగా అరెస్టు చేసిన వారిలో చాతల్ల సదానందం, రాష్ట్ర జేఏసీ కోశాధికారి జిల్లా ఇంఛార్జి తగరం శివ, మండల అధ్యక్షులు బండి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కుక్కముడి నరేశ్, కుమార్, రేణుక, సునీత, రమేష్, రవీందర్, కొమురయ్య, గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు న్నారు.

రేణుకా ఎల్లమ్మ దేవాలయాల్లో చోరీ

ఒకే రోజులో రెండు ఆలయాలకు కన్నం ... అన్వేషణలో పోలీసులు

నవతెలంగాణ-హసన్‌పర్తి





వరంగల్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఒకే పోలీసు స్టేషన్ పరిధి రెం డు దేవాలయాలలో చోరీ జరిగిన ఘటన పలు అనుమానాలకు దారి తీసింది. సో షల్ మీడియాలో వైరల్ అవుతున్నట్లు ఒక వర్గం మరోవర్గంపై కక్ష్య పూరితంగా వ్యవ హరిస్తున్నట్లుగానే హసన్‌పర్తి, దేవన్నపేట గ్రామాలలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయా లలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పా ల్పడిన ఘటనపై హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అన్వేషణ ప్రారంభించారు. దే వాలయాల్లో చోరీ జరిగిన తీరును సీరి యస్‌గా తీసుకున్నారు. ఈ క్రమంలో హసన్‌పర్తి రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో కరీంనగర్-హన్మకొండ ప్రధాన రహదారి పై ఉండడం అలాగే దేవన్నపేట రేణుకా ఎల్లమ్మ దేవాలయం ఊరికి సమీపంలో ఉండడం చూస్తే కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఈ దేవాలయాలలో చోరీకి పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. హసన్‌పర్తి దేవాలయంలో అమ్మవారి వెండి, ఆభరణాలు సుమారు రూ.40వేలకు పైగా అలాగే దేవన్నపేట దేవాలయంలో సుమారు రూ.30వేలకు పైగా ఉన్న హుండీలను పగులగొట్టి చోరి చేసినట్లు ఆలయ పూజారులు చెబుతున్నారు.

ఈ ఘటనపై సీరియస్‌గా తీసుకున్న పోలీసులు క్లూస్ టీం ఆధారంగా దర్యాప్తును వేగవంతం చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

హసన్‌పర్తి తహశీల్దారుగా చల్ల ప్రసాద్



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి తహశీల్దారుగా చల్ల ప్రసాద్ శుక్రవారం నూతనంగా బాద్యతలు చేపట్టారు. ప్రస్తుతం హసన్‌పర్తి తహశీల్దారుగా పనిచేసిన బండి నాగేశ్వర్‌రావు ఖిలా వరంగల్ తహశీల్దారు కార్యాలయానికి బదిలిపై వెల్లగా ఆయన స్థానంలో చల్ల ప్రసాద్ బాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దారు మహ్మద్ రహీం, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రణయ్, కుమారస్వామి, సీనియర్ అసిస్టెంట్ రేగొండ రాణి తహశీల్దారుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు చుంచు శ్రీనివాస్, ద్యివరాణి, శ్రావణ్, సంపత్, వెంకన్న, ఆరోగ్యం, దేవిక, నరేష్, రమేష్, సురేష్, రాజు, తదితరులున్నారు.